# క్రాంతి

### లోపలి పేజీల్లో...


ప్రత్యేక తెలంగాణ.......................................7

కె.జి కన్నాభిరాన్‌కు జోహార్లు!..........14

2జి స్పెక్ట్రమ్ కుంభకోణం.................16

ప్రజలపై ప్రభుత్వం తలపెట్టిన............20

పార్టీ ప్రస్తుత విధానానికి.......మధ్య పేజీ

మైక్రో ఫైనాన్స్ వలలో చిక్కి..............37

మధ్య విధానంపై.................................40

ఇరాక్ నుంచి అమెరికా...................43

ప్రతిఘటన - పోరాటాలు..................44



సి.పి.ఐ. (మావోయిస్టు) ఎ.పి., ఎన్.టి., ఎ.ఒ.బి. కమిటీల అధికార పత్రిక

సంపుటి: 34 సంచిక: 6 నవంబర్ - డిసెంబర్ 2010 వెల: పది రూపాయలు


### భారత విప్లవ నేతలు, మన ప్రియతమ కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళిల స్ఫూర్తితో ఆవిర్భవించిన

# ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ)

## దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సిఎంసి సందేశం

### విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో భారత దోపిడి పాలకవర్గాలు గ్రీన్‌హంట్ పేరుతో

### ప్రజలపై సాగిస్తున్న యుద్ధాన్ని ప్రజాయుద్ధం ద్వారా ఓడిద్దాం!

### మావోయిస్టు ప్రజాయుద్ధ లోతును, విస్తృతిని పెంపొందిస్తూ మన ప్రజలు, పిఎల్‌జిఏ అజేయమని చాటిచెబుదాం!

### మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్ – 9వ కాంగ్రెస్ కర్తవ్యాల్ని పరిపూర్తి చేద్దాం!

**ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!**

2000 డిసెంబర్ 2. భారత పీడిత ప్రజలు తమదైన కార్మిక–కర్షక ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని (పిఎల్‌జిఏ) ఏర్పాటు చేసుకున్న రోజు. తాము దశాబ్దాల తరబడి ఎదురుచూసిన ఆశాకిరణం భారత విప్లవోద్యమంలో ఎర్రతేజమై మెరిసిన రోజు. ప్రపంచ సోషలిస్టు విప్లవంలో అంతర్భాగంగా సాగే భారత నూతన ప్రజాస్వామిక విప్లవ విజయం కోసం, అంతర్జాతీయ కార్మికవర్గ సైన్యానికి చెందిన ఒక డిటాచ్‌మెంట్ (విభాగం)గా ఆవిర్భవించిన పిఎల్‌జిఏ, ఆ రోజున ప్రపంచ పీడిత ప్రజానీకానికి, అందులో భాగంగా భారతదేశంలోని సకల పీడిత వర్గాలకు, జాతులకు, తెగలకు ప్రగాఢమైన హామీనిచ్చింది. భారత విప్లవ మహోపాధ్యాయులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హాయ్ చటర్జీల కలల్ని సాకారం చేస్తూ, భారతదేశంలో సాయుధ పోరాటాన్ని ఎజెండాలోకి తిరిగి తీసుకొని రావడంలో ప్రముఖ పాత్ర వహించిన మన ప్రియతమ అమరవీరులు కామ్రేడ్స్ అమూల్యసేన్, చంద్రశేఖర్ దాస్, సరోజ్‌దత్తా, సుశీతల్‌రాయ్ చౌదరి, బాబూలాల్ విశ్వకర్మ, జోహార్, జగదీష్ మాస్టర్, పంచాది కృష్ణమూర్తి, నిర్మల, వెంపటాపు సత్యం, ఆదిభట్ల కైలాసం, బాబూ భుజాసింగ్, దయా సింగ్, అప్పూ, వర్గీస్‌ల ఆశయాల సాధన కోసం, నక్సల్బరీ సాయుధ పోరాటం తాత్కాలిక వెనకంజ తర్వాత తిరిగి ఉద్యమాన్ని ఉన్నతస్థాయికి అభివృద్ధి చేయడంలో మహత్తరమైన పాత్ర పోషించిన కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళి, పులి అంజయ్య, ప్రకాష్ మాస్టర్, కృష్ణసింగ్, శ్రీకాంత్, భక్తిదా, డేవిడ్, సూర్యం, మహేంద్రసింగ్, స్నేహలత, పద్మ, చిట్టెక్క, ప్రేమలత, బెల్లి లలిత, తదితర వందలాది నాయకులు, ఏపిలో తమ సాహసిక చర్యలతో శత్రు గుండెల్లో కలవరం పుట్టించి వీరోచితంగా అమరులైన స్పెషల్ యాక్షన్ టీం కామ్రేడ్స్ జహీర్, కృష్ణ, శంకర్, ప్రవీణ్, ఇతర కామ్రేడ్స్ స్ఫూర్తితో ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ) రెక్కతొడిగింది.

2010 డిసెంబర్ 2 నాటికి పిఎల్‌జిఏ ఏర్పడి దశాబ్దకాలం అవుతుంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా మన గెరిల్లాజోన్లు, ఎర్ర పోరాట ప్రాంతాలన్నింటా ఒక నెల రోజుల పాటు పిఎల్‌జిఏ దశాబ్ది ఉత్సవాలను అత్యంత ఆనందోత్సాహాలతో జరపాల్సిందిగా సెంట్రల్ మిలటరీ

కమీషన్ పిలుపు నిస్తోంది. ఈ కాలంలో పిఎల్‌జిఏ సాధించిన తీపి, చేదు యుద్ధ అనుభవాలను సకల పిఎల్‌జిఏ పోరాటయోధులకు శిక్షణ గరిపేందుకు ఈ అవకాశాన్ని అద్భుతంగా ఉపయోగించుకోవాల్సిందిగా అన్ని కమీషన్లను, కమాండ్లను కోరుతోంది.

గత దశాబ్దకాలంగా నిప్పులు చెరుగుతున్న నిర్బంధకాండలో మన ప్రజాయుద్ధ సేనానులు కామ్రేడ్స్ కరంసింగ్, అజయ్‌దా, అనురాధా గాంధీ, వడ్కాపూర్ చంద్రమౌళి, సందె రాజమౌళి, పటేల్ సుధాకర్ రెడ్డి, సాకేత్ రాజన్, మైముద్దీన్ (రవి), సోమన్న, అనుపురం కొమురయ్య, రామకృష్ణ, పద్మక్క, లలితక్క, సుఖ్‌దేవ్, కృష్ణ, మాధవ్, దధీచిరాయ్, దేవన్న (జయ్‌పాల్), కౌముది, సుగుణ, ఎర్ర సత్యం, అసిందాస్ (కంచన్), యాదన్న, మంగ్తూ, భీం, రమేష్, శ్రీధర్, గౌతమ్, వికాస్, సుదర్శన్, రవి, ప్రాణ్, శ్రవణ్, రాఘవులు, సుకాంతో, రణదేవ్, కొమ్మ, సాగర్, మస్తాన్‌రావు, రాంచందర్, నవీన్ (బాలక్రిష్ణ), నిరంజన్, మధు, తిరుపతి, మోహన్, వినయ్, వికాస్, అమృత్, అర్జున్, సత్యం, అరుణ్, సంజీవ్, కృష్ణయాదవ్, చోటాన్‌గోండ్, పరిమణ్, జగదీష్ మహతో, బాబూలాల్, సర్దార్ యాదవ్, జగదీశ్వర్ తురీ, సుందర్ యాదవ్, సుధీర్, అభిషేక్, మనోహర్, నవీన్, సురేంద్ర, రఘు, కుందన్, సూర్య, యోధ్, సుర్జూ, భోలా ఉరావ్, వ్యాస్ తదితర జిల్లా, సబ్ జోనల్, ఏరియా స్థాయి నాయకులు, కమాండర్లు, పోరాటయోధులు, ఆకాశంలో సగాన్ని స్వంతం చేసుకునేందుకు ప్రజాయుద్ధంలో భాగస్వాములైన వీరనారులు ఏపిలో విద్య, కరుణ, రత్నమాల, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, స్వరూప, అరుణ, రమణ, సరిత, విజయ, శశి, షకీల, గిరిజ, జ్యోతి, చిన్నమ్మి, నాగమణి, కర్నాటకలో పార్వతి, హజిమా, కావేరి, బిజెలో మంజు, అంజు, అమిత, మమత, కవిత, డికెలో స్వరూప, కల్పన, కరుణ, సోమారి, శ్యామల, మీనా, నర్మద, కమల (తూర్పు బస్తర్), కమల (సెంట్రల్ కంపెనీ), రాంబత్తి, సోనీ, రీనా, మైనాబాయి, సుజాత, మహారాష్ట్రలో సునంద, జెన్యా, అరుణ, ఒడిషాలో రింకీ మొదలైనవారు, స్పెషల్ యాక్షన్ టీం కామ్రేడ్స్ రమణ, సాగర్, హరి, రత్న వంటి వీర గెరిల్లాలు తమ గుండె నెత్తురుల్ని తర్పణ చేస్తూ ప్రజాయుద్ధాన్ని అభివృద్ధి చేశారు.

ప్రత్యేకించి, ఈ సంవత్సరం జులై 1న మన పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మన ప్రియతమ నాయకుడు కామ్రేడ్ చెరుకూరి రాజకుమార్ (ఉదయ్, గంగాధర్, మధు, ఆజాద్)ను శత్రు గూఢచర్య జాగిలాలు వెంటాడి పొట్టనబెట్టుకున్నాయి. కామ్రేడ్ ఆజాద్ గత నాలుగు దశాబ్దాలుగా ప్రజాయుద్ధాన్ని, ప్రజాసైన్యాన్ని అభివృద్ధి చేయటం కోసం బహుముఖ సేవలు అందిస్తూ అహర్నిశలూ కృషి చేశాడు. మార్చి 12న ఇవే గ్రేహౌండ్స్ కుక్కలు మన కేంద్ర మిలటరీ ఇంటలిజెన్స్ డైరెక్టర్ కామ్రేడ్ శాఖమూరి అప్పారావు (రవి, జయలాల్)ను బంధించి, తీవ్ర చిత్రహింసలు గావించి, ఒక్క రహస్యాన్నీ రాబట్టలేక, ప్రధాన రహదారి పక్కనే చంపిపడేసి నల్లమల అడవుల్లో ఎన్‌కౌంటర్ కట్టుకథ అల్లాయి. అలాగే సెంట్రల్ రీజియన్ కంపెనీ–2 పొలిటికల్ కమీస్సార్ కామ్రేడ్ సూర్యం, జార్ఖండ్‌లో కామ్రేడ్ డేవిడ్, పశ్చిమ బెంగాల్‌లో అభిషేక్ ముఖర్జీ (బివేక్), లాల్‌మోహన్ టుడు, దండకారణ్యంలో కొంగెర ఆంబుష్‌లో బండు, శంకర్, రమేష్‌లు, ఉత్తర తెలంగాణాలో దయ, పున్నం, సురేష్, కర్నాటకలో కామ్రేడ్ ఆనంద్, ఒడిషాలో కామ్రేడ్ రింకీ, భారత పాలకవర్గాలను భయకంపితం చేసి, ఆరు దశాబ్దాల సోకాల్డ్ 'స్వతంత్ర' భారతదేశాన్ని ప్రశ్నించిన సాహసిక ముకరం (తాడిమెట్ల) ఆంబుష్‌లో కామ్రేడ్స్ రుక్మతి, వాగాలతో సహా 8మంది, వీరోచితంగా సాగిన షిల్డా (పశ్చిమబెంగాల్) రెయిడ్‌లో ఐదుగురు, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ సరిహద్దు ప్రాంతాల్లో పాశవిక గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా సాగుతున్న హోరాహోరీ పోరులో హతిలోర్, బందుగావ్, రంజా ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో కామ్రేడ్స్, దండకారణ్యంలో కొరుంజేడ్, గుమియాపాల్, టొటేర్, పొల్లెవాయ, వెచ్చాపాల్, కోత్రాపాల్, అల్వార్, రంగయిగూడా, తాకిలోడ్, ఓంగ్‌నార్, కుట్రెం గ్రామాల్లో పదుల సంఖ్యలో ప్రజలు, ప్రజా మిలీషియా, సంఘ–పార్టీ –జనతన సర్కార్ల స్థానిక నాయకత్వం, ఎఒబిలో నారాయణపట్నా సాయుధ రైతాంగ తిరుగుబాటులోనూ, ఇతర ప్రాంతాల్లోనూ కామ్రేడ్స్ సింగన్న, ఆంధ్రు తదితర కామ్రేడ్స్ గత సంవత్సర కాలంలో అమరులయ్యారు. పిఎల్‌జిఏ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మన ప్రియతమ అమరవీరులకు సిఎంసి తలవంచి వినమ్రంగా అరుణాంజలి ఘటిస్తోంది. వారి ఆశయ సాధన కోసం ప్రజాయుద్ధాన్ని మరింత తీవ్రతరం చేద్దామని ప్రతిజ్ఞ చేద్దాం.

ఇదే కాలంలో మన ఐక్యపార్టీని, ఐక్య పిఎల్‌జిఏను స్థాపించటంలో కీలకపాత్ర వహించిన మన ప్రియతమ నేతలు కామ్రేడ్స్ బరుణ్‌దా, విజయ్‌దా, జనార్ధన్‌దా, ఇంకా కామ్రేడ్స్ బలరాజ్, షీలాదీ, విజయ్ (మహారాష్ట్ర), చింతన్‌దా, అశితోష్ వంటి అనేక మంది పార్టీ, పిఎల్‌జిఏ కేంద్ర, రాష్ట్రస్థాయి నాయకత్వాన్ని, వివిధ స్థాయిల పార్టీ, పిఎల్‌జిఏ, ఆర్‌పిసి, ప్రజా సంఘ నాయకులను, కమాండర్లను, సభ్యులను, సాధారణ ప్రజలను అరెస్టు చేసిన శత్రువు వారిని జీవితాంతం చీకటికొట్లల్లో

**పి.ఎల్.జి.ఎ పదవ వార్షికోత్సవం సందర్భంగా**

**డిసెంబర్ 6న విశాఖ ఏజెన్సీ చింతపల్లి మండలంలో బలపం, కోరుకొండ కాఫీ ఎస్టేట్‌లో ఎ.పి.ఎఫ్.డి.సి.కి చెందిన 110 హెక్టార్ల కాఫీ తోటలను పి.ఎల్.జి.ఎ ఆదివాసీ రైతాంగానికి పంపిణీ చేసింది.**



అటవీ ప్రాంతంలో కాఫీ తోటల స్వాధీనం కోసం ఏర్పాటు చేసిన బహిరంగ సభ

బంధించి, అక్కడే వారి గొంతు నులిమి వేయాలని ప్రయత్నిస్తున్నాడు. శత్రు విషకౌగిలిలో బందీలైన ఈ కామ్రేడ్స్ క్రూరమైన నిర్బంధంలోనే జైళ్లను విప్లవ కేంద్రాలుగా మలుస్తూ జైళ్లలోకి విప్లవాన్ని విస్తరింపజేస్తూ, జైళ్లు విప్లవాన్ని ఆపలేవని చాటిచెబుతున్నారు. శత్రు శిబిరంలో సైతం దృఢంగా నిలిచి కొట్లాడుతున్న జైలులోని కేడర్లకు, నాయకత్వానికి సిఎంసి ప్రత్యేకించి విప్లవాభినందనలు తెలియజేస్తోంది. వారు జైలు నుంచి విడుదలయ్యి విప్లవోద్యమంలోకి తిరిగి వచ్చి చేరేలా తన శాయశక్తులా పిఎల్‌జిఎ ప్రయత్నిస్తుందనీ, ఆ విధంగా వారు రావాలని సిఎంసి ప్రగాఢంగా ఆకాంక్షిస్తోంది.

మన పిఎల్‌జిఎ ఆవిర్భవించే నాటికి అది చిన్న ఆర్గనైజింగ్ దళాలుగా, ప్రత్యేకమైన చిన్న సైనిక దళాలుగా మాత్రమే ఉండి అత్యంత బలహీనమైన స్థితిలో వుండింది. ఈ బలహీనమైన ప్రజాసేన ఒక దశాబ్ద కాలంలోనే భారతదేశవ్యాపితంగానూ ఇంతగా ప్రాచుర్యం పొందుతుందని అది ఏర్పడే నాటికి ఎవరూ ఊహించలేదు. ఇది ఒక సైన్యమా అని పెదవి విరిచినవారు కూడా లేకపోలేదు. కాని, ఈ దశాబ్ద కాలంలో మన పిఎల్‌జిఎ అనేక ప్లాటూన్లుగా విస్తరించటమే గాక, కంపెనీలుగా అభివృద్ధి చెందుతూ, బెటాలియన్లకు జన్మనిస్తోంది. విముక్తి ప్రాంతాలను స్థాపించే లక్ష్యంతో గెరిల్లాయుద్ధాన్ని మొబైల్ యుద్ధంగా, పిఎల్‌జిఎను పిఎల్‌ఏగా అభివృద్ధి చేయాలనే మన పార్టీ ఐక్యతా కాంగ్రెస్–9వ కాంగ్రెస్ చేపట్టిన మహత్తర ప్రధాన, కేంద్ర, తక్షణ కర్తవ్యాలను పరిపూర్తి చేయటం కోసం అది సాహసోపేతంగా గుండె నెత్తుర్లు తర్పణ చేస్తూ క్రమంగా ఒక్కొక్క అడుగూ ముందుకు పురోగమిస్తూ నేడు భారత పాలకవర్గాలకు, వారి యజమానులైన సామ్రాజ్యవాదులకు ఒక పెనుసవాలుగా తయారైంది. ఈ దశాబ్ద కాలంలో వేలాది మంది ఈ భారతభూమి పుత్రికలు, పుత్రులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పిస్తూ ప్రజాయుద్ధాన్ని నూతన ఎత్తులకు ఎదిగించారు. ఈ దశాబ్ద కాలంలో పిఎల్‌జిఎ సాగించిన వందలాది ఎత్తుగడల ఎదురుదాడి చర్యలలో శత్రు వర్గాలు ఎంతగానో కంపించిపోయాయి. పిఎల్‌జిఎ అండతో అనేక వ్యూహాత్మక జోన్లలో రాజ్యాధికార సమస్య ఎజెండా మీదకు వచ్చి ప్రజలు ప్రజాయుద్ధంలోకి సమీకృతం కావటంతో క్రమక్రమంగా పీడిత ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతూ వచ్చింది. విప్లవ ప్రజా రాజ్యాధికార సంస్థలు ఉనికిలోకి వచ్చాయి.

2001లో ఏఓబిలో కలిమెల–మోటు, ఉప్పలాడ, చింతకర్రపాలెం, మారేడుమిల్లి, సాలూరు కోర్టులో సిఐ గాంధీ యాక్షన్, ఏపిలో యల్లమంద, శ్రీశైలం–సుండిపెంట, ఎన్‌సిసి శిబిరంపై దాడి, రేమిడిచర్ల, బిజెలో గఢవా, జగ్‌పురా, బాలాగంజ్, ఎన్‌టిలో ఏటూరు నాగారం, డికెలో గోర్కా; 2002లో ఏపిలో అనకాపల్లి–చోడవరం, డికెలో ఏటగట్ట, సోమన్‌పల్లి ఆంబుష్‌లు; 2003లో బిజెలో బారా, లాదిపుర్–సాహుగంజ్, చంద్రపురా, సీతామఢీ, ఢాబా, జాప్లా, ఏఓబిలో కూనేరు, డికెలో గీదం, తాకిలోడు, కుమ్మరిగూడ, మోదుగుపల్లి, అలిపిరిలో ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబుపై పెనుదాడి; బీహార్‌లో టేకారీ, ప్రత్‌శీలా (గయ), దేవ్‌కులిధం (శివ్‌హర్), సింరానీ (పశ్చిమ చంపారన్), యుపిలో ఖోరాదీ (మిర్జాపూర్), ఝార్ఖండ్‌లో మటారీ, దుధుమానియా, కటారస్, బనియాదీ, బగోదర్, నవాదీ, తీస్రీ, గొర్హార్, తుండి, టాప్చాంచీ, డెంబోటాండ్, చుర్చూ, పలామూ, సత్బార్వా, సరండా (డిసెంబర్ 2002), పల్మా, అస్సాంలో కామ్‌రూప్ అటవీ కార్యాలయంపై దాడి; 2004లో చారిత్రాత్మక నమూనాలుగా నిలిచిన కోరాపుట్ రెయిడ్ మరియు సరండా ఆంబుష్, వుత్తరప్రదేశ్‌లో హినైత్‌ఘాటీ (చందోలి), పశ్చిమబెంగాల్‌లో బెల్‌పహాడ్, లాల్‌గఢ్, బర్ద్వాన్ బస్ దాడి, ఝార్ఖండ్‌లో బడా జామ్దా రెయిడ్, డికెలో వింజరం, ఆపరేషన్ తలాష్, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లో భరత్‌పూర్; 2005లో బిజెలో గిరిడి, జహనాబాద్, రనియా, ఛబలాపుర్, బట్టీటోలా, ఖీంబాంద్, బనియాడీహ్ బూబీట్రాప్; వుత్తర ఛత్తీస్‌గఢ్‌లో ఇంద్రపూర్ కోరీ, ఏపిలో వెంకటమ్మహళ్లి, డికెలో దంతేవాడ హెలిపాడ్‌పై దాడి, డికెలో మైన్‌ప్రూఫ్ వాహనంపై మొట్టమొదటగా జరిగిన పదేడ ఆంబుష్, కర్రెమర్క వింజరం, వుత్తర ఛత్తీస్‌గఢ్ భట్‌గావ్, గోందియాలో నవాటోలా, మాలేగావ్, ఏఓబిలో గొట్లభద్ర, గంపకొండ, కూనేరు, 3–యులో మధుబన్, కర్నాటకలో మెగబైల్; 2006లో డికెలో కొత్తచెరువు, ఎన్ఎండిసి, ముర్కినార్, సల్వాజుడుం శిబిరాలు గంగలూరు, బాసగూడెం (రెండుసార్లు), మనికుంట, వింజరం, డోండ్రా సల్వాజుడుం బేస్‌క్యాంపుపై దాడి, ఎర్రబోరులపై దాడులు, దర్భగూడెం, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లో ఆరా, పశ్చిమ బెంగాల్ మేదినీపూర్ జిల్లాలో ఆంబుష్, గోందియాలో కోలార్‌ఘాట్, ఝార్ఖండ్‌లో బొకారో, రఫీగంజ్ రెయిడ్లు, కిరిబురి, బొకారో ఆంబుష్‌లు, ఏఓబిలో ఆర్.ఉదయగిరి, ఏపిలో ఆత్మకూరు రెయిడ్లు, 2007లో డికెలో రాణిబోదిలీ, దంతేవాడ జైల్‌బ్రేక్, జారాఘాటీ, పూంద్రి బూబీట్రాప్, కుదురు, ఉర్పల్‌మెట్ట, తాడిమెట్ల, తోంగూడ, బండ, గొల్లపల్లి–బట్టిగూడా, ఆసిర్‌గూడా, మిచ్‌మోడ్, పశ్చిమబెంగాల్‌లో బఘుడియా, ఝార్ఖండ్‌లో ఖాస్‌మహల్, బీహార్‌లో రాజ్‌పూర్–బఘైలా, 3–యులో నార్‌గంజో, అవతార్‌నగర్, ఏఓబిలో ఎంవి–79, పశ్చిమబెంగాల్‌లో రైలులో పోలీసులపై దాడి, ఏపిలో మాజీ ముఖ్యమంత్రి జనార్ధన్ రెడ్డిపై దాడి; 2008లో ఈస్ట్రన్, సెంట్రల్ రీజయన్ల సంయుక్త కమాండ్ కింద ఒడిషాలో అత్యంత సాహసోపేతంగా సాగిన 'ఆపరేషన్ రోప్‌వే' నయాగఢ్, బీహార్‌లో ఋషికుండ్ దాడి, ఝూఝా రెయిడ్, డికెలో బేరెవేడ, బట్టుం, తడ్మెల్, అడేరుఖరి, ముర్లిగూడ, చెరిబేడా, బంజర్‌ఘాటీ, మోదుగ్‌పాల్, పిడియా

### పి.ఎల్.జి.ఎ పదవ వార్షికోత్సవం సందర్భంగా

**ఎ.ఓ.బి స్పెషల్ జోన్ విశాఖ ఏజెన్సీలో 'మన్యం పితూరీ సేన' ఏర్పడింది. అల్లూరి నడిపిన బ్రిటిష్ వ్యతిరేక పోరాటం (1922-24) స్ఫూర్తితో ఏర్పాటైన సేన దండకారణ్యంలోని భూంకాల్ సేన లాంటిదే. నారాయణపట్నలో 'ఘెనువా బాహిని సేన' కూడా స్థానిక పేరుతో ఉన్న ప్రజా మిలీషియా గానే ప్రజలు గుర్తిస్తున్నారు.**

వద్ద హెలికాప్టర్‌పై దాడి, కోరేపల్లి, మర్దాపాల్, ఝార్ఖండ్‌లో దుల్వాడీహ్ ఏరియా ఆంబుష్, వాన్‌సో టూ పర్సన్ ఆంబుష్, టాటి ఝరియా, పుండిధిరి, ఐసిఐసిఐ బ్యాంకు వాహనంపై దాడి, పేలుడు పదార్థపు వాహనంపై దాడి, రాహే, పశ్చిమబెంగాల్ బర్ద్వాన్‌లో ఆంబుష్, ఝరుడి, ఝూర్‌గ్రామ్, ఏఓబిలో చారిత్రాత్మక బలిమెల దాడి, తెల్లరాయి, గునికిరాయి ఆంబుష్‌లు, బీహార్‌లో రానిగంజ్ బజార్, గోఫీ-బరియాపూర్, కర్మాహీ, ఒడిషాలో లక్ష్మణానందపై దాడి, ఉత్తర ఛత్తీస్‌గఢ్‌లో సమ్‌రీపట్; 2009లో డికెలో గడ్చిరోలిలో జరిగిన మర్కనార్, ముగనేర్, టప్వెటోలా, మల్లంపొడూర్ (లహిరి) ఆంబుష్‌లు, మాందగిరి, కోకవాడ, మదనవేడ, గీదం, బీజాపూర్ ఘాటీ, మినప, బీహార్‌లో బధనియా, ఖుంటీ, గోయిల్‌కేరా, నవాడీహ్, మహులియాటాండ్, ఝార్ఖండ్‌లో లఖీసరాయి, బిరామ్‌డీహ్, పశ్చిమబెంగాల్‌లో బువాండీ, ఏఓబిలో నాల్కో పొలూరులలో పిఎల్‌జిఏ ప్రధాన, ద్వితీయ బలగాలు, వందలాది ఘటనల్లో పునాది (ప్రజా మిలీషియా) బలగాలు నిర్వహించిన చిన్న, మధ్య, పెద్దస్థాయి దాడులలో శత్రువును గణనీయంగానే దెబ్బతీశాయి. దాదాపు 2 వేలమంది పోలీసులను నిర్మూలించి, అంతే సంఖ్యలో గాయపరిచాయి. 'ఆయుధాలకు శత్రువే మన ప్రధాన వనరు' అనే నినాదాన్ని ఆచరణలో అన్వయిస్తూ 2,500 తుపాకులు, దాదాపు లక్ష తూటాలనూ ఈ గెరిల్లా దాడుల్లో హస్తగతం చేసుకున్నాయి.

గత సంవత్సరం కాలంలో మన ప్రజా విముక్తి గెరిల్లా బలగాలు అత్యంత వీరోచితంగా సాగించిన అనేక ఎత్తుగడల ఎదురుదాడి చర్యలు, క్యాంపెయన్లలో సాధించిన అనేక విజయాల ఫలితంగా శత్రువు ఎంతో ప్రచారం చేసి సాగించిన గ్రీన్‌హంట్ ఆపరేషన్‌లో వాడి కిరాయి బలగాల దూకుడుతనానికి అడ్డుకట్ట పడింది. మన నాయకత్వాన్ని వెంటాడి దెబ్బతీయటంలో శత్రువు కొన్ని విజయాలు సాధించినప్పటికీ, గెరిల్లాజోన్లలో వాడి పథకాలు అంతగా విజయవంతం కాలేదు. ఇందుకు దండకారణ్యంలో చారిత్రాత్మకమైన ముకరం (తాడిమెట్ల) ఆపరేషన్, కొంగెర, సింగవరం, పెదకోడేపాల్, బుస్కీగావ్, రెండు చోట్ల ఎక్స్‌ప్లోజివ్ వాహనాల స్వాధీనం (గడ్‌చిరోలి, తూర్పు బస్తర్); బీహార్-జార్ఖండ్‌లో ప్రభుత్వ టోల్ ప్లాజాపై రెయిడ్, టాండ్వా బజార్, లాతేహార్, విష్ణుపూర్, శీతల్ కొరాచి (కజరా); పశ్చిమబెంగాల్‌లో షిల్దా, రామ్‌గఢ్-పింగ్‌బొనీ, ఆంధ్రా-ఒడిషా సరిహద్దుల మంత్రియాంబ ఆంబుష్‌ల వంటి ఘటనలు తోడ్పడ్డాయి. ఈ సంవత్సర కాలంలో మన పిఎల్‌జిఏ సాగించిన మొత్తం చర్యల్లో 257 మంది స్పెషల్ పోలీసు, కమాండో, పారామిలటరీ, ఎస్‌పిఓ బలగాలు కుక్కచావు చావగా, 102 మంది గాయపడ్డారు. 193 ఆయుధాలు, 5000 మందుగుండు, ఇతర సామాగ్రిని శత్రువు నుంచి పిఎల్‌జిఏ స్వాధీనం చేసుకుంది. ఇందులో ఆధునిక ఆయుధాలే అధికం. విప్లవోద్యమాన్ని అణచివేసేందుకు శత్రువు ఆధునాతన ఆయుధాలతో దాడికి వస్తుండడంతో, మన పిఎల్‌జిఏ శత్రువు వద్ద స్వాధీనం చేసుకునే ఆధునిక ఆయుధాల సంఖ్య కూడా పెరుగుతోంది. ఈ దాడులలో మొత్తం 17 మంది వీర కమాండర్లు, పోరాటయోధులు శత్రువుతో సాహసంగా పోరాడుతూ అమరులైనారు. ఈ కాలంలో విప్లవ ప్రతీఘాతకులైన ప్రజా శత్రువులు, పీడకులు, ఇన్ఫార్మర్లు, కోవర్టులు దాదాపు 200 మంది వరకూ ఏరివేయబడ్డారు. బూటకపు ఎన్‌కౌంటర్లకు, గ్రీన్‌హంట్ పేరుతో 'ప్రజలపై యుద్ధానికి' ప్రభుత్వ దోపిడి విధానాలకు వ్యతిరేకంగానూ ప్రభుత్వ, దళారీ నిరంకుశ పెట్టుబడిదారుల కార్పొరేట్ ఆస్తులను పెద్దయెత్తున ధ్వంసం గావించటం, ఉద్యమ ప్రాంతాలలో పెద్దయెత్తున బంద్‌లు పాటించటం వలన వందలాది కోట్ల రూపాయలు శత్రు వర్గాలు నష్టపోయాయి.

ప్రత్యేకించి, శత్రు అంచనాలను తలకిందులు చేస్తూ, వాడి వ్యూహాత్మక దాడి ఎత్తుగడలను సవాలు చేసే విధంగా అత్యంత సాహసోపేతంగా ముకరం (తాడిమెట్ల) ఆంబుష్ మన మావోయిస్టు ప్రజాయుద్ధానికి అనేక రకాలుగా ఒక అత్యున్నత స్థాయి నమూనాగా నిలిచి, 'అనేక ముకరంలను సృష్టిద్దాం' అనేది నేటి దేశవ్యాప్త నినాదంగా మారిపోయింది. డికెలోని దక్షిణ బస్తర్ డివిజన్‌లో గెరిల్లా బెటాలియన్ కేంద్రంగా ఏప్రిల్ 6న జరిగిన ఈ భారీ ఆంబుష్‌లో (76 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లు చావగా, 7 గురు గాయపడ్డారు) శత్రువుకు సంబంధించిన ఒక కంపెనీ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. శత్రువు విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో తలపెట్టిన పాశవిక గ్రీన్‌హంట్ హంతక దాడికి జవాబుగా మన పిఎల్‌జిఏ ముకరంలో జరిపిన ఈ సాహసిక దాడి దేశంలోని పిఎల్‌జిఏ బలగాలకు గొప్ప విప్లవ స్ఫూర్తి నందించింది. శత్రువు హంతక దాడిని పిఎల్‌జిఏ ఎదుర్కోగలుగుతుందనే విశ్వాసాన్ని విప్లవ ప్రజల్లో కలిగించగలిగింది. పొలిటికల్‌గా మోటివేట్ అయిన మన బలగాలు అత్యంత సాహసంగా, దూకుడుగా శత్రువుపై దూసుకెళ్లి శత్రువు బలగాలను నిర్మూలించాయి. ముకరం దాడి మన యుద్ధ చర్యల అభివృద్ధిలో ముందడుగు, దీన్ని మొబైల్ యుద్ధ చర్యగా చెప్పుకోవచ్చు. ముకరం దాడిని ఒక నూతన అనుభవంగా పిఎల్‌జిఏ బలగాలన్నింటి వద్దకు తీసుకెళ్లి, ఈ అనుభవం ఆధారంగా ఈ తరహా దాడులు చేసే విధంగా ప్రోత్సహించాలి. ఈ దాడి స్ఫూర్తితోనే కొంగెరలో కూడా ప్లాటూన్ స్థాయి బలగాలను పిఎల్‌జిఏ నిర్మూలించింది.

ఈ సంవత్సరం ఆరంభం నుండి గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా మనం 10-12 పెద్ద సైనిక చర్యలు చేశాం. ఇవి విజయవంతమయి ఉద్యమ ప్రాంతాల్లో, పోరాట ప్రజానీకపు ఉత్సాహాన్నీ, ప్రజాయుద్ధ విజయంపట్ల వారి విశ్వాసాన్ని గొప్పగా ఇనుమడింప చేశాయి. ఆదివాసీ ప్రాంతాల్లో సి.బి.బి., ఎం.ఎన్.సి.లతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుదుర్చుకున్న ఎం.ఒ.యు.లను రద్దు చేయాలనీ, ఆదివాసులు నిర్వాసితులు కాకుండా చూడాలనే ప్రజల రాజకీయ డిమాండ్ల సాధనకు మన మిలిటరీ చర్యలు సాధికారతను చేకూర్చాయి. గ్రీన్‌హంట్‌ను ఆపివేయాలనే డిమాండ్ దేశవ్యాప్తంగా మరింత బలంగా ముందుకు రావడానికి ఈ మిలిటరీ చర్యలు ఎంతో తోడ్పడ్డాయి.

గత యేడాది ప్రారంభం నుండి లాల్‌గఢ్, నారాయణపట్నా వంటి ప్రజా ప్రభంజనాలు పెద్దయెత్తున కొనసాగుతున్నాయి. శత్రువు గ్రీన్‌హంట్ ఆపరేషన్‌లో భాగంగా దఫదఫాలుగా పారామిలటరీ, ప్రత్యేక కమాండో బలగాలను మోహరించి పెద్దయెత్తున ప్రజలను చంపటం, అరెస్టులు గావించటం, ప్రజా ఆస్తులను ధ్వంసం చేయటం, మహిళలపై అత్యాచారాలు గావించటం వంటి అనేక ఘోరకృత్యాలకు పాల్పడినప్పటికీ ప్రజలు, సంఘటితంగా పోరాడుతూ వున్నారు. మన పార్టీ నేతృత్వంలో మన పిఎల్‌జిఏ బలగాలు, విప్లవ జనతన సర్కార్లు, ప్రజామిలీషియా, ప్రజాసంఘాలు, ప్రజలు వున్నతస్థాయి వర్గచైతన్యాన్ని ప్రదర్శిస్తూ, ప్రాణాలకు తెగించి శత్రువుతో బాహాబాహీ తలపడిన ఫలితంగానే ఈ పోరాటాలు నేటికీ విజయపథంలో పురోగమిస్తున్నాయి. ఈ జీవన్మరణ పోరులోనే లాల్‌గఢ్‌లోని పిసిపిఏ (పోలీసు అత్యాచారాల వ్యతిరేక ప్రజా కమిటీ) నాయకుడు కామ్రేడ్ లాల్‌మోహన్ టుడు, సుచిత్ర ముర్ము, నారాయణపట్నాలో కామ్రేడ్స్ సింగన్న, ఆంధ్రులు నేలకొరిగి చరిత్రలో చిరస్మరణీయులయ్యారు. ఫలితంగా దేశవ్యాప్తంగా సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య దోపిడి పీడనలకు వ్యతిరేకంగా అనేక ప్రజా ప్రభంజనాలు చెలరేగటానికి విశాలమైన భూమిక తయారైంది.

## ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!

2008 రెండవ అర్ధభాగంలో అమెరికాలో తీవ్రమైన సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభం ప్రపంచం అంతటికి విస్తరించి ప్రస్తుతం యూరప్ దేశాలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది. ఈ స్థితిలో ప్రస్తుత సంక్షోభం మరింత లోతుల్లో విస్తరించి మొత్తం సామ్రాజ్యవాదం 1930ల్లో ఎదుర్కొన్న గొప్ప ఆర్థిక మాంద్యంలాగే ఘోరమైన విపత్తును ఎదుర్కొంటున్నది. ఈ సంక్షోభ భారం సామ్రాజ్యవాద దేశాల్లోని కార్మికవర్గంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంటే, సామ్రాజ్యవాదులు వెనుకబడిన దేశాలను దోచుకొని సంక్షోభం నుండి బయటపడాలని చూస్తున్నారు. మరోవైపు 20 దేశాల సామ్రాజ్యవాదుల గ్రూపు సమావేశాలు వేసి సంక్షోభం నుండి బయటపడే మార్గం వెతుక్కోవడం కోసం వందల బిలియన్ డాలర్ల ఉద్దీపన పథకాలు చేపడుతున్నది. ఒక రంగాన్ని సంక్షోభం నుండి కోలుకొనేలా చేయ ప్రయత్నిస్తే మరో రంగంలో అదే సమయంలో ద్రవ్య సంక్షోభం విస్తరిస్తున్నది. ఈ సంక్షోభ ప్రభావం సామాన్య నిరుపేద ప్రజలపై మొదలు మధ్య తరగతి వర్గాలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నది. పెట్టుబడిదారీ దేశాల్లో కార్మికవర్గం ఉద్యోగాలు కోల్పోతున్నది. ఉపాధి కోల్పోయిన కార్మికవర్గం, యావత్తు ప్రజలు దారిద్ర్యంలోకి నెట్టివేయబడుతున్నారు. ఈ దేశాల్లోని ప్రజలు సామ్రాజ్యవాద ప్రభుత్వాలపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలు చేపడుతున్నారు. సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థలో తలెత్తిన ఈ సంక్షోభం సామ్రాజ్యవాదుల మధ్య పోటీని తీవ్రతరం చేస్తున్నది. దీని ఫలితంగా 90వ దశకం నుండి ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ లాంటి దేశాల్లో సంయుక్త దాడి చేయగలిగిన సామ్రాజ్యవాద దేశాలు ఈ రోజు సమైక్యంగా దాడి కొనసాగించలేకపోతున్నాయి. అందుకు ఈ దేశాల్లో ముఖ్యంగా ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా నేతృత్వంలోని నాటో సైన్యాలకు వ్యతిరేకంగా ఆఫ్ఘన్ గెరిల్లాలు జరుపుతున్న గెరిల్లా పోరాటం కూడ ముఖ్యమైన కారణంగా వుంది. రష్యా క్రమంగా తన పతనావస్థ నుండి కోలుకొంటూ తన ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించుకోవడం వలన, చైనా ఆర్థికాభివృద్ధి వలన, రష్యా, చైనాలు, తూర్పు యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా, ఆసియా దేశాల మధ్య షాంఘై కోఆపరేషన్, బ్రిక్ వంటి కూటములు ఏర్పడడంతో కొత్తగా వాటితో ప్రపంచవ్యాప్తంగా అమెరికా, యూరప్, జపాన్ సామ్రాజ్యవాద దేశాలకు పోటీ ఎదురవుతున్నది.

భారతదేశంలో కూడ సామ్రాజ్యవాద ఆర్థిక సంక్షోభం తీవ్ర ప్రభావం చూపుతున్నది. యు.పి.ఏ ప్రభుత్వం రెండవసారి అధికారానికి వచ్చిన వెంటనే ప్రజల ఆందోళనలను లెక్కలోకి తీసుకోకుండా ప్రభుత్వం రెండవ దశ సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తున్నది. పెట్టుబడుల ఉపసంహరణ, రూపాయిని పూర్తిగా కన్వర్టబులిటీగా మార్చడం, జీవిత బీమా లాంటి సంస్థల్లో సామ్రాజ్యవాద పెట్టుబడి శాతాన్ని 70 శాతం పైగా పెంచడంతో పాటు, రిటైల్, విద్యారంగాల్లో పెట్టుబడులు పెద్దయెత్తున పెరుగుతున్నాయి. అణు ఒప్పందం కుదుర్చుకొని భారతదేశాన్ని అగ్ని పర్వతం పైన నిలబెడుతున్నది. భారతదేశంలోకి చొచ్చుక వస్తున్న విదేశీ సంస్థాగత పెట్టుబడులు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్.ఐ.ఐ, ఎఫ్.డి.ఐ.) వలన దేశ ఆర్థిక వ్యవస్థలో అన్ని రంగాల్లో సామ్రాజ్యవాదం తన ఆధిపత్యాన్ని చాటుకొంటున్నది. ఈ విధానాల్లో భాగంగా సెజ్‌ల ఏర్పాటుకు, ప్రజల సహజ వనరులైన ఖనిజాలను తరలించుకు పోవడానికి సామ్రాజ్యవాద సంస్థలకు, ఎం.ఎన్.సిలకు అనుమతివ్వడం వలన దేశంలో లక్షలాది మంది ప్రజలు నిర్వాసితులవుతున్నారు. పర్యావరణానికి తీవ్ర ముప్పు ఏర్పడుతున్నది. పారిశ్రామిక, మాన్యుఫాక్చర్, సర్వీసు రంగాల్లో పెట్టుబడి చొచ్చుకు వస్తున్నది. సూపర్ లాభాల కోసం కూపస్థ పైన తిరుగాడే ఎఫ్.ఐ.ఐ. లాంటి పెట్టుబడులు స్టాక్ ఎక్ఛ్సేంజ్‌లలో చిన్న మదుపుదార్లను నిలువునా ముంచుతున్నాయి. ఎగుమతి రంగంలో తీవ్ర ప్రభావం పడి, లక్షలాది కార్మికులు నిరుద్యోగులుగా మారుతున్నారు. దేశంలో ధరలు మున్నెన్నడూ లేని రీతిలో తారాస్థాయికి పెరిగి పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక జీవనం అత్యంత కఠినంగా మారింది.

ప్రభుత్వాలు ఆదివాసులు పోరాడి సాధించుకున్న 5,6 షెడ్యూల్ చట్టాలను కూడా ఏ మాత్రం దృష్టిలోకి తీసుకోకుండా ఆదివాసులను భూముల నుండి బేదఖలు చేస్తున్నారు. దీంతో ఆదివాసులతో పాటు యావత్తు ప్రజానీకం సామ్రాజ్యవాదులు, వారి తొత్తులైన దళారీ నిరంకుశ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా తిరుగుబాట్లు ప్రారంభించారు. కళింగనగర్, సింగూరు, నందిగ్రామ్ మొదలుకొని లాల్‌గఢ్ వంటి పోరాటాలు, కోరాపుట్ జిల్లాలో నారాయణపట్నం భూపోరాటంతో పాటు, మాలీ, దేవ్‌మాలీ, నియమగిరిలలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా, విశాఖలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా, డి.కెలో లోహండిగూడ విస్థాపన సమస్యపై,

ఉత్తర తెలంగాణాలో సింగరేణి ఓపెన్‌కాస్ట్ గనులకు, పోలవరం ప్రాజెక్టుకు వ్యతిరేకంగా, శ్రీకాకుళంలోని సోంపేటలో థర్మల్ విద్యుత్ ప్లాంట్ స్థాపనకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు జరుగుతున్నాయి. దేశంలో మరిన్ని తిరుగుబాట్లకు రంగం సిద్ధం అవుతోంది. ప్రత్యేక తెలంగాణ, గూర్ఖాలాండ్ లాంటి మిలిటెంట్ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాలు పాలక వర్గాలను కుదిపివేస్తున్నాయి. కాశ్మీర్, మణిపూర్ తదితర జాతి విముక్తి పోరాటాల మంటలు ఆరటం లేదు. ప్రభుత్వం రూపొందించిన నూతన ఖనిజ చట్టం, నూతన విద్యా చట్టాల వలన సామ్రాజ్యవాదానికి, దేశ ప్రజానీకానికి నడుమనున్న వైరుధ్యం మరింత తీవ్రతరం కానున్నది. ఈ సంక్షోభ ప్రభావం వలన ప్రభుత్వ వ్యతిరేక పోరాటాల్లో దేశంలో అనేక కొత్త శక్తులు ముందుకు వస్తున్నాయి. కార్మికవర్గం, రైతాంగం, పునాది వర్గాలతో పాటు పెటీబూర్జువా శక్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, లాయర్లు, ఉద్యోగస్తులు ఉద్యమాలలో మిలిటెంట్‌గా ముందుకు కదులుతున్నారు.

దేశంలో నేడు విప్లవానికి అత్యంత అనుకూలమైన పరిస్థితులు పెరుగుతున్నాయి. ప్రభుత్వం, దాని పార్లమెంటు వ్యవస్థ ప్రజల్లో ఎన్నడూ లేని స్థాయిలో బహిర్గతమైంది. ప్రజలు పార్లమెంటరీ బూటకత్వాన్ని అర్థం చేసుకొని మిలిటెంట్ ప్రజాందోళనలకు సిద్ధం కావడంతో పాటు భూమి– అధికారం– ప్రజాస్వామ్యం– ప్రజాసైన్య నిర్మాణం– స్వావలంబన నినాదాలతో ఆందోళనా పథంలో పురోగమిస్తున్నారు. "ప్రభుత్వాలు పాత పద్ధతిలో పరిపాలన సాగించలేనప్పుడు, ప్రజలు పాత చట్టాల పరిధిలోనే తమ సమస్యలు పరిష్కరింపబడతాయని భావించని సమయంలో విప్లవానికి పరిస్థితులు పరిపక్వమైనట్టుగా భావించాలి" అని కామ్రేడ్ లెనిన్ మహాశయుడు బోధించాడు. నేడు దేశ వ్యాప్తంగా ప్రజలు ప్రభుత్వ చట్టాలను ధిక్కరించి పోరాటాలు చేపడుతున్నారు. ఆ పోరాటాలకు దీర్ఘకాల ప్రజాయుద్ధ రాజకీయాలు జత అవుతున్నాయి. ఒకవైపు దోపిడీ పాలక వర్గాలు ప్రజల నుండి దూరమవుతూ వుంటే, మావోయిస్టు పార్టీ ప్రజలకు నిజమైన నాయకత్వంగా ముందుకు వస్తున్నది. దేశ రాజకీయ రంగంలో మావోయిస్టు పార్టీ ప్రత్యామ్నాయంగా ప్రజల విశ్వాసాన్ని పొందుతున్నది. ఈ నేపథ్యంలో మావోయిస్టు ఉద్యమాన్ని రూపుమాపడానికి గ్రీన్‌హంట్ ఆపరేషన్ పేరిట భారీ సైనిక దాడికి దోపిడి పాలకవర్గాలు పూనుకున్నాయి. దేశంలో రాజకీయ రంగంలో తలెత్తిన నూతన అంశంగా మనం దీన్ని గుర్తించాలి. దీని ఆధారంగా మనం విప్లవాన్ని పురోగమింపజేయడానికి మరింత విశ్వాసంతో దృఢ నిశ్చయంతో పురోగమించాలి.

## కేంద్ర మిలటరీ కమీషన్ పిలుపు :

కార్మిక – కర్షకులారా, ఆదివాసీ ప్రజలారా, శ్రమజీవులారా, మహిళలారా, విద్యార్థి – యువజనులారా, మేధావులారా! దేశంలోని ముఖ్యంగా ఆదివాసీ ప్రాంతాలలోని అమూల్యమైన ఖనిజ సంపదలను, భూములను సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు, భారత దళారీ నిరంకుశ బూర్జువా, భూస్వామ్య వర్గాలకు కట్టబెట్టే కుట్రలో భాగంగా, అందుకు అడ్డువస్తున్న శక్తులను తొలగించుకోవటం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న గ్రీన్‌హంట్ ఆపరేషన్ 'ప్రజలపై యుద్ధం' తప్ప మరొకటి కాదు. ఈ అన్యాయమైన యుద్ధాన్ని ఓడించండి! పోరాడుతున్న ఆదివాసీ విప్లవ ప్రజానీకానికి మద్దతునీయండి! ఆదివాసీలంతా టెర్రరిస్టులనే ముద్ర వేసి లేగదూడలపై ఎగబడ్డ తోడేళ్ల గుంపులాగా, ఆదివాసీలను వందలాదిగా ఊచకోత కోయడాన్ని, వారి మాన, ప్రాణాలనూ, సర్వాన్నీ హరించివేస్తున్న కిరాయి పోలీసుల పాశవిక దాడుల్ని అడ్డుకునేందుకు క్రియాశీలంగా కదలండి! విప్లవోద్యమంపై విషం కక్కుతున్న బూర్జువా ప్రచార సాధనాల దుష్ప్రచారాన్ని నమ్మకండి! మావోయిస్టు గెరిల్లాలంటే నేలతల్లి ముద్దుబిడ్డలే. ప్రజల ప్రయోజనాలే తమ ప్రయోజనాలుగా భావించి, దోపిడి వర్గాల కబంధ హస్తాల నుండి ఈ నేలతల్లి చెర విడిపించేందుకు కిరాయి పోలీసుల మూకలపై సాయుధంగా కదిలిన ప్రజా విముక్తి శక్తులు. కనుక, మీరు విప్లవోద్యమ పక్షం వహించండి! ఈ శత్రుదాడిని ఓడించకపోతే, విప్లవోద్యమాన్ని, మావోయిస్టు పార్టీని, ప్రజా విముక్తి గెరిల్లా సైన్యాన్ని, ప్రత్యామ్నాయ ప్రజా రాజ్యాధికార నిర్మాణాలను, ప్రజా సంఘాలను తుడిచిపెట్టే శత్రు కుట్రలను ఓడించకపోతే విప్లవోద్యమం సాధించిన విలువైన ఫలాలన్నీ నాశనమైతాయి. కాబట్టి శత్రువును ఒంటరిచేసి దెబ్బతీయటంలో మీ వంతు పాత్రను నెరవేర్చండి! పెద్దయెత్తున పిఎల్‌జిఏలో చేరి ప్రజాసైన్యపు బలగాన్ని అనేక రెట్లు పెంచి దాన్ని బలోపేతం చేయండి! భూమి– అధికారం– ప్రజాస్వామ్యం– ప్రజాసైన్యనిర్మాణం– స్వావలంబన నినాదాలతో నేడు దేశంలో అనేక ప్రాంతాలలో ఉవ్వెత్తున సాగుతున్న ప్రజా ఉద్యమాలను చూసి మేల్కొనండి! వారితో చేతులు కలపండి! పిఎల్‌జిఏ చేపట్టే సాయుధ ప్రతిఘటనా పోరాటాలలో భుజం–భుజం కలపండి! దోపిడివర్గాలను సమూలంగా నాశనం చేయకుండా మౌలికమార్పు ఏదీ రాదు. వారు విదిలించే ఎంగిలిమెతుకుల్లాంటి సంస్కరణల వల్ల ప్రజల జీవితాలు మరింతగా నాశనమైపోతాయే తప్ప అవి ప్రజలకు ఒరగబెట్టేదేమీ లేదు. ప్రజా ఐక్యతను దెబ్బతీసే కుట్రలో భాగమే సంస్కరణలని చాటిచెబుతూ, వాటిని తిప్పికొట్టి, ప్రత్యామ్నాయ నూతన ప్రజాస్వామిక వ్యవస్థ కోసం ముందడుగేద్దాం! రండి! పోరాడ సాహసిస్తే అంతిమ విజయం ప్రజలదే!

- ☆ విముక్తి ప్రాంతాలను నిర్మించే లక్ష్యంతో గెరిల్లా యుద్ధాన్ని, మొబైల్ యుద్ధంగా, పిఎల్‌జిఏను పిఎల్‌ఏగా అభివృద్ధి చేద్దాం!
- ☆ మావోయిస్టు విప్లవోద్యమ నిర్మూలనకు సైన్యాన్ని దించాలనే భారత దోపిడివర్గాల కుట్రను తిప్పికొడదాం!
- ☆ సైన్యమే దాడికి దిగితే మహత్తర ప్రజాయుద్ధం ద్వారా దానికి బుద్ధిచెబుదాం!
- ☆ మావోయిస్టు పోరాటశైలిని పూర్తిగా వికసింపజేద్దాం!
- ☆ ప్రజాయుద్ధం అజేయమైందని చాటిచెబుదాం!
- ☆ సాహసోపేతంగా అలుపెరుగక పోరాడుతూ అనేక

# ప్రత్యేక తెలంగాణ సాధనకు విశాల ఐక్య సంఘటనను నిర్మించండి!

# మిలిటెంట్ ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయండి!!

డిసెంబర్ 9 2009 తర్వాత తెలంగాణ ఉద్యమ పరిణామాలలో భాగంగా శాసనసభ్యుల రాజీనామాలతో 2010 జూలై 27న ఉప ఎన్నికలు జరిగాయి. రాజీనామాలు చేసిన టి.ఆర్.ఎస్ ఎం.ఎల్.ఎ లను ప్రజలు మళ్ళీ పెద్ద మెజారిటీతో ఎన్నుకొని తెలంగాణ ఆకాంక్షను ఎత్తిపట్టారు. వాస్తవానికి తెలంగాణ సాధనకోసం రాజీనామాలతో రాజ్యాంగ సంక్షోభం సృష్టిస్తామన్న రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాలకు అనుగుణంగా ఉద్యమాన్ని ఎన్నికల చుట్టూ తిప్పడానికి ప్రయత్నించారు. అన్ని పార్టీలు ఈ ఉపఎన్నికలను ఉపయోగించుకొని ఎంతో కొంత లాభం పొందాలని చూశాయి. కానీ, ప్రజలు మాత్రం తెలంగాణ జపంచేస్తూ తెలంగాణకు వెన్నుపోటు పొడవాలనుకునే వారికి, తెలంగాణకు ద్రోహం చేసిన వారికి తగిన గుణపాఠం చెప్పారు. ఆ రకంగా ఇది తెలంగాణ ప్రజల ఆకాంక్షల పునరుద్ఘాటనే తప్ప తెరాస విజయమో, భాజపా విజయమోకాదు.

తెలంగాణ ఉద్యమాన్ని పలుమార్లు అణచివేయటంతోపాటు రాష్ట్రం ఏర్పాటు చేస్తామని చెప్పిన వాగ్దానం నుంచి వెనక్కుపోవటం లాంటి ద్రోహపూరిత చర్యలతో కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి తెలంగాణకు మోసం తలపెడుతూనే వుంది. న్యాయవాదులకు ప్రభుత్వం లిఖితపూర్వక హామీనివ్వడం పట్ల కాంగ్రెస్ శాసనసభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తీరా శ్రీకృష్ణ కమిటీ నివేదిక గడువు దగ్గరపడ్డాక విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు తెలంగాణ కాంగ్రెస్ ఎం.ఎల్.ఏలు నిరాహారదీక్షకు కూర్చున్నారు. నేడు రాష్ట్రంలో, కేంద్రంలో దాని ఆధ్వర్యంలోని యు.పి.ఎ అధికారంలో వుంది. మేమెంతో చేస్తున్నామని ఇచ్చేది మేమే, తెచ్చేదీ మేమే అని చెప్పుకొనే కాంగ్రెస్‌వాదులు పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టించడానికి సిద్ధంగా లేరు. తెలంగాణ ఉద్యమం తీవ్రమైనప్పుడల్లా దాన్ని నీరుగార్చడానికి, దానికి వ్యతిరేకంగా సమైక్యవాదాన్ని రెచ్చగొట్టడానికే పనిచేశారు. తెలంగాణలో ఇతర ప్రాంతాల ప్రజలు నివసిస్తున్న ప్రాంతాల్లో పోలీసు రక్షణ ఏర్పాటు చేయాలని, తెలంగాణ వాదులు దాడులకు దిగే అవకాశం వుందని ప్రజల్లో అనుమానాలు, భయాందోళనలు రేకెత్తిస్తున్నారు.

ఇక అధికారంలో వున్నప్పుడు అసెంబ్లీలో తెలంగాణ మాటనే నిషేధించిన టి.డి.పి ఇప్పుడు తెలంగాణ జపం చేస్తున్నది. ఒకపక్క తెలంగాణ కోసం బాబ్లీని అడ్డుకోవడానికి ఆందోళన చేస్తున్నట్లే కన్పిస్తూ, మరోపక్క తెలంగాణను ఎడారిగా మార్చే పోలవరానికి అనుమతుల కోసం కోస్తాలో ర్యాలీలు చేయిస్తున్నది. తెలంగాణ ఉద్యమానికి ప్రతీసారి మోకాలడ్డు వేస్తూ ప్రధాన అడ్డంకిగా మారింది. బి.జె.పి అవకాశం వచ్చినప్పుడు ఇవ్వకుండా మాట తప్పి ఇప్పుడు తెలంగాణకు అనుకూలమంటుంది తప్ప పెద్దగా ఉద్యమాలు చేయటంలో నిజాయితీ చూపటం లేదు.

ప్రజల చేతుల్లోకి వెళ్ళిన ఉద్యమాన్ని తన చేతిలోకి తీసుకొని ముందుకు వెళ్ళకుండా ఆపాలని కాంగ్రెస్, టి.డి.పి, తె.రా.స ప్రయత్నిస్తున్నప్పటికీ తెలంగాణ సాధన పట్ల దృఢనిశ్చయంతో వున్న ప్రజలు ప్రభుత్వోద్యోగాలు, ప్రమోషన్లు తదితర అన్నింటిలోనూ

---

నయాగఢ్‌లను, ముకరంలను సృష్టిద్దాం!

- ☆ శత్రు స్పెషల్ కమాండో బలగాలను, రహస్య హంతక దళాలను తుడిచిపెడదాం!
- ☆ శత్రువును పెద్దయెత్తున నిర్మూలన గావిస్తూ, ఆయుధాలను స్వాధీనం చేసుకుందాం!
- ☆ కార్పెట్ సెక్యూరిటీలో శత్రు బలహీనతలను కనిపెట్టి బలంగా దెబ్బతీసేందుకు చొరవ చేద్దాం!
- ☆ విప్లవోద్యమాన్ని రూపుమాపాలనే లక్ష్యంతో సాగుతున్న గ్రీన్‌హంట్ ఆపరేషన్‌ను ఓడిద్దాం!
- ☆ బలమైన ప్రజా కౌంటర్ ఇంటలిజెన్స్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంటూ విప్లవ నాయకత్వాన్ని, పిఎల్‌జిఏను, ప్రజా రాజ్యాధికార నిర్మాణాల్ని, విప్లవోద్యమాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం!
- ☆ గ్రీన్‌హంట్‌ను ఓడించటం కోసం ప్రజలు–పిఎల్‌జిఏ; పార్టీ–పిఎల్‌జిఏ–విప్లవ ప్రజా ప్రభుత్వం; కమాండర్లు–ప్రజా సైనికులు; మొత్తం పిఎల్‌జిఏలోని మూడు బలగాలను సమైక్యం చేద్దాం!
- ☆ పిఎల్‌జిఏలో ఉక్కు క్రమశిక్షణను అభివృద్ధి చేస్తూ దానిని అజేయమైన సేనగా అభివృద్ధి చేద్దాం!
- ☆ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి!

**తేది : 13-9-2010**

విప్లవాభినందనలతో,

**సెంట్రల్ మిలటరీ కమీషన్**

**భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)**

తెలంగాణకు దక్కవలసిన న్యాయమైన భాగస్వామ్యం కొరకు ఆయా సందర్భాల్లో మిలిటెంట్‌గా పోరాటం సాగిస్తూ ఉద్యమాన్ని చల్లారకుండా రాజేస్తూనే వున్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని ఉద్యోగ నియామకాల్లో ప్రభుత్వ వివక్షకు వ్యతిరేకంగా తెలంగాణ అభ్యర్థులు, ప్రజలు మిలిటెంట్ పోరాటం చేశారు. తెలంగాణకు రావల్సిన 42 శాతం రిజర్వేషన్‌ను అమలు చేయకుండా అడ్డదారిన సీమాంధ్ర అభ్యర్థులను నింపడానికి ప్రభుత్వం ప్రయత్నించింది. ఇందుకు సెప్టెంబర్ 5న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (ఎ.పి.పి.ఎస్.సి.) పరీక్షలను బలవంతంగా నిర్వహించాలని ప్రయత్నించగా తెలంగాణ అభ్యర్థులు దీన్ని తీవ్రంగా అడ్డుకొని భగ్నం చేశారు. అదే విధంగా హైదరాబాద్‌ను ఫ్రీ జోన్‌గా నిర్ణయించి ఎస్.ఐ. ఉద్యోగ నియామకాలకు పరీక్షలు నిర్వహించి సీమాంధ్ర ప్రాంత అభ్యర్థులతో హైదరాబాద్ పోలీసు విభాగాన్ని నింపి వేయాలని ప్రభుత్వం పథకం వేసింది. ఇందుకు వ్యతిరేకంగా హైదరాబాద్ తెలంగాణలో భాగంగా ఆరవజోన్‌కు చెందుతుందని, ఈ జోన్‌లో తెలంగాణ అభ్యర్థులకు న్యాయంగా దక్కాల్సిన ఉద్యోగాలను ఇతరులకు చెందనివ్వమని అభ్యర్థులు ఆందోళనకు దిగి రాతపరీక్షను అడ్డుకున్నారు.

అదే విధంగా హైకోర్టులో, ట్రిబ్యునళ్ళలోని న్యాయాధికారుల నియామకాల్లో తెలంగాణ న్యాయవాదులకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోర్టుల కార్యకలాపాలను స్థంభింపజేశారు. తీవ్రస్థాయిలో జరిగిన లాయర్ల పోరాటానికి హైకోర్టు న్యాయమూర్తి రాజీనామా చేశాడు. తెలంగాణ ప్రాంతానికి చెందిన వారి ప్రయోజనాలను పరిరక్షిస్తామని రాష్ట్రప్రభుత్వం చేసిన వాదనను ఆందోళనకు దిగిన న్యాయవాదులు తిరస్కరించారు. ఈ విషయంలో మంత్రులు నచ్చచెప్పజూసినా వారు తిరస్కరించి నిరాహారదీక్షతో పోరాటాన్ని మరింత తీవ్రం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఈ పోరాటానికి పెరుగుతున్న మద్దతుతో 2009 నవంబర్ నాటి పరిస్థితులు తలెత్తుతాయని గ్రహించిన ప్రభుత్వం న్యాయవాదుల డిమాండ్లకు తలొగ్గింది. వారి సమస్యలను మూడు వారాలలోగా పరిష్కరిస్తామని ప్రభుత్వం అంగీకరించింది. హైకోర్టు, ట్రిబ్యునళ్ళలో న్యాయాధికారుల నియామకంలో ''సమాన న్యాయాన్ని'' అందిస్తామని ప్రభుత్వం లిఖిత పూర్వకంగా హామీనిచ్చింది. ఆంధ్రప్రదేశ్ న్యాయస్థానాల చరిత్రలో అత్యంత సమరశీలంగా జరిగిన తెలంగాణ న్యాయవాదుల పోరాటం తెరాస చల్లార్చ జూస్తున్న తెలంగాణ ఉద్యమాన్ని మళ్ళీ రాజేసి ఉద్యమంపై గొప్ప ప్రభావాన్ని వేసింది. ఉద్యమాన్ని తనచుట్టూ, ఎన్నికలచుట్టూ తిప్పుతున్న తెరాసను, కుహనా రాజకీయ పార్టీలను పక్కకు నెట్టి, ముందుకు తీసుకువెళ్ళాల్సిన మార్గాన్ని న్యాయవాదుల పోరాటం చూపించింది.

ఆగస్టు 28న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బి.ఇడి. పరీక్షల జవాబుపత్రాల స్పాట్ వాల్యుయేషన్ సందర్భంగా విద్యార్థులు ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల అధ్యాపకులను పరీక్ష పేపర్లు దిద్దకుండ అడ్డుకొని బయటకు వెళ్ళగొట్టారు. ఇతర ప్రాంతాలకు చెందిన అధ్యాపకులు ఉద్దేశపూర్వకంగా తెలంగాణకు చెందిన విద్యార్థులను పరీక్షల్లో తప్పేలా చేస్తున్నారని, తెలంగాణ ప్రాంతానికి చెందిన అధ్యాపకులతోనే దిద్దించి, మార్కులు వేయించాలని విద్యార్థులు డిమాండు చేశారు. ప్రజారాజ్యం పార్టీ అధినేత చిరంజీవి, అతని తమ్ముడు తెలంగాణకు వ్యతిరేకులు, కాగా, తమ్ముడు నటించిన సినిమా పేరులో కేవలం వాణిజ్య ప్రయోజనాలకోసం "కొమరం" పదాన్ని వాడుకున్నారు. ఇది నిజాం సైన్యంపై పోరాడి ప్రాణత్యాగం చేసిన ఆదీవాసీ పోరాట యోధుడు కొమురం భీమ్‌కు అవమానకరమని తెలంగాణ ఉద్యమకారులు సినిమా ప్రదర్శనను అడ్డుకొని పేరు మార్పించారు. రాజకీయ ప్రయోజనాలకోసం పైకి తెలంగాణ పేరును ఉచ్చరిస్తూ, లోపల తెలంగాణ ఏర్పాటుకు అడ్డంకులు కల్పిస్తున్న సీమాంధ్ర రాజకీయ నాయకుల, మంత్రుల పర్యటనలను కూడ ఉద్యమకారులు అడ్డుకొన్నారు. చంద్రబాబుతో పాటు మరో ఇద్దరు రాష్ట్రమంత్రుల కాన్వాయిలను ఉద్యమకారులు అడ్డుకొన్నారు.

ఈ విధంగా తెలంగాణ ప్రజలు ఆయా సందర్భాల్లో మిలిటెంట్‌గా పోరాడుతూ ఉద్యమిస్తున్నారు. కానీ, తెలంగాణ ఉద్యమానికి తామే అసలైన ప్రతినిధులమని, తమతోనే తెలంగాణ వస్తుందని ప్రజల్ని మభ్యపెడుతున్న తెరాస, దాని నాయకుడు కె.సి.ఆర్ ఉద్యమాన్ని తమ స్వప్రయోజనాలకే వాడుకొనే ప్రయత్నాలు చేశారు. రాష్ట్రంలో శాంతి నెలకొల్పుతామని చిదంబరం దగ్గర సంతకాలు చేసి, ఉద్యమ ఉధృతిని తగ్గించుకొని, డిసెంబర్ 31 తర్వాత భూకంపం సృష్టించి అయినా తెలంగాణ తెచ్చుకుంటామని ప్రజలకు భ్రమలు కల్పిస్తూ తాత్సారం చేశారు. ఉప ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే నేడు పదకొండు రేపు నూటపదకొండు అంటూ 2014 వరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వాయిదా వేయజూస్తున్నారు. ఎవరివాటా ఎంత? అనే అంశంపై ఎ.బి.ఎన్ ఛానల్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో "ఈ గడ్డ మీద పుట్టినవారంతా తెలంగాణ బిడ్డలే....అన్నింటికి అర్హులే" అని కె.సి.ఆర్ వ్యాఖ్యానించాడు. ఈ వ్యాఖ్యానాలకు తెలంగాణ ప్రజల నుండి సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం కావటంతో విశాల అర్థంలో మాట్లాడానని సర్దుకున్నాడు. తన ఉనికిని నిలబెట్టుకోవడానికి చేస్తున్న పొంతనలేని ప్రకటనలు తెరాస. కె.సి.ఆర్‌ల స్వభావాన్ని బయట పెడుతున్నాయి. ఈ విధమైన వైఖరిగల కె.సి.ఆర్, తెరాసలు తెలంగాణ ఉద్యమాన్ని ఎటువైపు తీసుకెళ్ళనున్నారో తెలంగాణ ప్రజలు స్పష్టంగా అర్థం

చేసుకొంటున్నారు.

పాలకవర్గ రాజకీయ పార్టీలు ఉద్యమాన్ని స్వప్రయోజనాలకు వాడుకోవడాన్ని, తెలంగాణ సాధనలో వైఫల్యం చెందటాన్ని చూస్తున్న తెలంగాణ ప్రజలు ప్రత్యేక తెలంగాణ సాధించుకోవాలనే బలమైన ఆకాంక్షతో మరో మార్గాన్ని ఎంచుకోవటం సహజం. ఇలాంటి పరిస్థితుల్లోనే తెలంగాణ సాధనకొరకు ఉద్యమించటమే తన మార్గమనీ, పార్లమెంటులో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని బిల్లు పెట్టించడం కోసం పోరాట శక్తులన్నింటిని కలుపుకొస్తామని ప్రకటిస్తూ 'తెలంగాణ ప్రజాఫ్రంట్' ఆవిర్భవించింది.

చిదంబరంతో ఉమ్మడి ప్రకటనపై సంతకాలు పెట్టిన పాలకవర్గ రాజకీయ పార్టీలు తెలంగాణకు ద్రోహం చేయటం, తెలంగాణపై శ్రీకృష్ణకమిటీని వేసి కేంద్రం చేతులు దులుపుకోవటంతోనే తెలంగాణ మరోసారి మోసపోయిందని ప్రజలు గ్రహించారు. ఈ పరిస్థితిలో తెలంగాణ ఐక్యకార్యచరణ కమిటీ, సాంస్కృతిక సమాఖ్య మొదలగు సంస్థలు రాజకీయ పార్టీలతో తెలంగాణకు న్యాయం జరగదని, గ్రామ, మండల, పట్టణ, జిల్లా, రాష్ట్రస్థాయి జె.ఎ.సిలు, సంస్థలు కలిసి రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా విద్యార్థులు, లాయర్లు, తదితర పోరాట శక్తులతో కూడిన తెలంగాణ జె.ఎ.సిల సమన్వయ ఫ్రంట్‌ను ఏర్పరచి మార్చి 18న శ్రీకృష్ణ కమిటీ 'గో బ్యాక్' అనే నినాదం ఇచ్చింది. తెలంగాణ జె.ఎ.సిల సమన్వయ ఫ్రంట్ ఆధ్వర్యంలో 10 జిల్లాల స్టీరింగ్ కమిటీలు ఏర్పరచి రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించి అక్టోబర్ 9న 'తెలంగాణ ప్రజాఫ్రంట్' ఏర్పాటు జరిగింది. ఫ్రంటు గద్దర్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొంది.

తెలంగాణ రాష్ట్ర సాధన, తెలంగాణ వనరుల పరిరక్షణ తన ఆశయాలుగా ప్రజాఫ్రంట్ నిశ్చయించుకుంది. ఈ ఆశయాల సాధన కోసం పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టించి ఆమోదింపజేయడానికి అన్ని పార్టీలపై, కేంద్ర ప్రభుత్వంపై ప్రజాఉద్యమాల ద్వారా ఒత్తిడి చేయటం, నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలను ఒక్క తాటిపైకి తెచ్చి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల కార్యకలాపాలు స్థంభించే స్థాయిలో ఉద్యమాలు చేపట్టడం, తెలంగాణ వనరుల పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగించటంతో పాటు ఆయా జిల్లాల్లో ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడానికి ఉద్యమ నిర్మాణం చేయాలని ప్రజాఫ్రంట్ నిర్ణయించుకుంది. ఈ లక్ష్యాల కోసం అన్ని సంస్థల సమాన ప్రాతినిధ్యంతో సమిష్టి నాయకత్వాన్ని ఏర్పాటు చేసుకుంది. తెలంగాణ కోసం పోరాడుతున్నామని చెప్పుకుంటున్న రాజకీయ పార్టీలు అసలు పోరాటాన్ని వదిలి ఉద్యమాన్ని స్వప్రయోజనాలకు వాడుకుంటున్న స్థితిలో తెలంగాణపై చిత్తశుద్ధితో పోరాడే సంస్థలన్నీ కలిసి ఐక్యసంఘటనగా ఏర్పడటం ఒక మంచి పరిణామం. నాలుగుకోట్ల తెలంగాణ ప్రజానీకం ముక్తకంఠంతో తెలంగాణ సాధనే లక్ష్యమని చాటుతుండగా, తెలంగాణ ప్రజాఫ్రంట్ అవకాశవాద రాజకీయ పార్టీల్లా ప్రజల్ని ఎన్నికల రొంపిలోకి లాగకుండా, తెలంగాణ సాధనకు ఎన్నికల మార్గాన్ని విడిచి, పోరాట మార్గాన్ని ఎంచుకోవటం ఎంతైనా హర్షించదగినది.

అయితే ప్రజాస్వామ్యబద్ధ పోరాటంలో ఎన్నికలను కూడా ఒక పోరాట రూపంగా ఎంచుకోవాలంటూ కొన్ని సంస్థలు తెలంగాణ ప్రజాఫ్రంట్‌తో విభేదించి వేరు కుంపటి పెట్టాయి. ప్రొ.కేశవరావు జాదవ్, ఎమ్మెల్సీ దిలీప్‌కుమార్, దేశిని చినమల్లయ్య, నారాయణరెడ్డి, జయవింధ్యాల, టి.హనుమాండ్లు తదితరులతో కూడిన 34 సంఘాలు అరుణోదయ విమల నేతృత్వంలో 'సమిష్టి కార్యక్రమనిర్వాహక కమిటీ' పేరుతో మరొక ఫ్రంట్‌ను ఏర్పరచాయి.

తెలంగాణ ప్రజాఫ్రంట్ ఎన్నికలకు దూరంగా ఉండటంపై అనేక పార్టీలు, వ్యక్తులు, మీడియా రకరకాలుగా వ్యాఖ్యానాలు చేశారు. ఎన్నికలంటే ఎందుకు అంత బెదురు?, ఫ్రంట్ తెరాసకు పోటీ అని, కె.సి.ఆర్ అంటే గిట్టని వాళ్ళని ఫ్రంట్‌లోకి చేర్చుకున్నారని, ఫ్రంట్ ఏర్పాటు వెనుక టి,డి.పి, బి.జె.పిలు వున్నాయని, తెలంగాణ ఉద్యమాన్ని చీల్చడానికి తెరవెనుక కుట్ర జరిగిందని వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. వీటన్నింటిని పరిశీలిస్తే ఫ్రంట్ ఏర్పాటును గత్యంతరం లేక స్వాగతిస్తూనే, వెనుకనుంచి గోతులు తవ్వే వైఖరి కన్పిస్తుంది. ఇలాంటి అవకాశవాద నాయకులు వారివారి స్వార్థ ప్రయోజనాలకనుగుణంగానే ఇవన్నీ చేశారనేది గమనించాలి. ముఖ్యంగా పోరాటశక్తులన్ని కలవటంతో తెలంగాణ ఏర్పాటు తప్పదని భయపడుతున్న సీమాంధ్ర పెట్టుబడిదారులు, నాయకులు, వీరి కొమ్ముకాసే మీడియా తమ స్వభావాన్ని బయటపెట్టుకున్నారు. వీరు ప్రజల్లో సందేహాలు రేకెత్తించే ప్రయత్నాలు కూడ తీవ్రంగా చేశారు. ఇవన్నీ ఒక ఎత్తుకాగా, ప్రజాఫ్రంట్‌తో విభేదించినవారు ఎన్నికల వైఖరిని ఇప్పుడే నిర్ణయించాలని, "ఎన్నికలలో పాల్గొనకుండా అన్ని సెక్షన్లను కలుపుకురావడం అసాధ్యమని, ఎన్నికల ప్రస్తావన లేకుండా పార్లమెంటులో బిల్లు అంటే ఎలా సాధ్యం? చట్టం, ప్రజాస్వామ్యం, న్యాయ, రాజ్యాంగబద్ధంగా పోరాడుతామని వారే చెప్పుకుంటున్నారు. రాజ్యాంగబద్ధ పోరాటం అంటే ఎన్నికలు కాకుండా మరేమిటి? ఒకవేళ సాయుధ పోరాటమే చేయదలిస్తే.... సర్కారును కూల్చడానికే అంటే అదే చెప్పాలి. ఆ అజెండాను బయటపెట్టాలి" అని మాట్లాడారు. ఇది గర్హించదగినది. ఫ్రంటు దీనిపై సంయమనం పాటించి ఎన్నికలకు వెళ్ళడానికి తెలంగాణ ప్రజాఫ్రంట్ రాజకీయ పార్టీ కాదని, ఉద్యమ సంస్థ అని, ఎన్నికలు కావాలనుకునేవారు ఏ ఎన్నికలలోనైనా స్వతంత్ర సంస్థలుగా, అభ్యర్థులుగా పాల్గొనవచ్చునని, ఈ ఫ్రంటు పేరును

మాత్రం పార్లమెంటరీ ఎన్నికల్లో ఎవరు ఉపయోగించుకోకూడదని స్పష్టంచేసింది.

అయినా, ఇంతకాలంగా ఎన్నికల ద్వారా తెలంగాణ ఏమేరకు సాధ్యమైంది? 1972 ఉప ఎన్నికల్లో 14 సీట్లకుగాను 10 సీట్లు గెలిచినపుడు, 2004 అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలోని 32 స్థానాల్లో గెలిచినపుడు, 2006లో కె.సి. ఆర్ రాజీనామా చేయగా కరీంనగర్ పార్లమెంటు స్థానానికి ఎన్నిక రెఫరెండం స్థాయిలో జరిగి 2లక్షల మెజారిటీతో కె.సి.ఆర్ గెలిచినపుడు, ఇప్పటి ఉప ఎన్నికల్లో 12 సీట్లకుగాను అన్నింటిలోను గెలిచినపుడు ఎన్నికలద్వారా తెలంగాణ సాధ్యమైందా? ఎన్నికల ద్వారా తెలంగాణ సాధ్యం కాదనేది ప్రతిసారి రుజువు అవుతూనేవుంది. ఈ దేశంలో పీడిత ప్రజల పోరాటాల ద్వారానే పార్లమెంటులో చట్టాలు చేయబడ్డాయి. అంతేగాని ప్రజలు ఎన్నికల్లో పోటీ చేయడం వల్లనో, పాలకుల దయాదాక్షిణ్యాల వల్లనో, ప్రేమతోనో చేసినవి కావు. ఆ చట్టాల అమలు కోసం మళ్ళీ పోరాడాల్సి వచ్చింది. పోరాటం తీవ్రమైనందుకే కేంద్రం చిదంబరంతో ప్రకటన చేయించింది. పోరాటం చేయకుండ పార్లమెంటులో తెలంగాణ బిల్లు పెట్టే పరిస్థితి కూడ లేదు. ఈ వాస్తవాన్ని మరచి ఎన్నికల కోసమే విభేదించడం అదీ, తెలంగాణ కోసం నిజాయితీగా పోరాడే సంస్థలన్ని ఒకటిగా కలిసి తెలంగాణ ప్రజాఫ్రంట్ ఏర్పాటవుతున్న సందర్భంలోనే ఎన్నికల కోసం విభేదం సృష్టించి వేరు కుంపటి పెట్టుకోవడాన్ని ఏ విధంగా అర్థం చేసుకోవాలి? తెలంగాణ ప్రజల ముందు ఇప్పుడు ఏ రకమైన ఎన్నికల ఎజెండా లేని సమయంలో, ఉద్యమం గురించి ప్రజలందరూ ఆలోచిస్తున్న తరుణంలో ఉద్యమం కోసం ఏర్పడిన సంస్థలో ఎన్నికల ప్రస్తావనను ముందు పెట్టి, సంస్థలో చీలికకు నాయకత్వం వహించిన వారిది విచ్ఛిన్నకరమైన పాత్ర అవుతుంది. తెలిసో తెలియకో వీరిని అనుసరిస్తున్న సంస్థలు, వ్యక్తులు తమ వైఖరిని పునరాలోచించుకోవాలి. మిలిటెంట్ ఉద్యమం లేకుండా ఎన్నికల ద్వారా తెలంగాణ సాధ్యం కాదనేది నాలుగుకోట్ల తెలంగాణ ప్రజానీకం స్పష్టంగా గ్రహించారు. అసలు తెలంగాణ రాష్ట్రం సాధించడానికి ఉద్యమించడానికి సిద్ధంగా వున్నారు. ఇప్పుడు ప్రజలు కోరుతున్నది విభేదాలను కాదు. ఈ ఉద్యమంలో తమకు నాయకత్వం వహించి ఏకతాటిపై నడిపి రాజీలేని పోరాటంతో తెలంగాణ సాధించే పోరాటశక్తిని. ఈ వాస్తవిక పరిస్థితిని ఎవరు గ్రహించలేరో వారు ప్రజలకు దూరం అవుతారు.

ఇక ప్రజాఫ్రంట్ ఉద్యమానికి సాయుధ పోరాట ఎజెండా లేదనేది స్పష్టమే. ఎన్నికల్లో పోటీకి నిరాకరించిన వాళ్ళందరిదీ సాయుధపోరాట అజెండా కాదు. ప్రజాపోరాటాలు ఎప్పుడూ వాటికి అవిగా సాయుధ పోరాటాలు కానేరవు. పాలకులు, రాజ్యయంత్రాంగాన్ని ఉపయోగించి ఉద్యమించిన ప్రజలను సాయుధంగా అణచివేసే క్రమంలోనే ప్రజలు చేతికి దొరికిన రాళ్ళతో, కర్రలతో ఆత్మరక్షణ చేసుకుంటారు. అవసరమైతే ఆయుధాలు చేతబట్టి పోరాటాలు చేస్తారు. ప్రజలు ఆయుధాలు పట్టుకోవాల్సిన స్థితికి నెట్టేది పాలకవర్గాలే. ఈ మధ్య కాలంలో రాజ్యం యొక్క క్రూరమైన అణచివేతకు వ్యతిరేకంగా కాశ్మీర్‌లో వెల్లువెత్తుతున్న ప్రజల ఆగ్రహ జ్వాలలు, అలాగే దేశం నలుమూలలా పాలకవర్గాల దుర్మార్గపు విధానాలకు వ్యతిరేకంగా పెల్లుబికిన సోంపేట తదితర ఉద్యమాలు, రబ్బరు బుల్లెట్లతో కాల్పులు జరిపిన ప్రభుత్వ ఫాసిస్టు అణచివేతకు వ్యతిరేకంగా తిరగబడిన ఉస్మానియా విద్యార్థుల పోరాటాలే ఇందుకు మంచి ఉదాహరణలు.

ఇక దోపిడి పాలకవర్గాలు, వారి మౌత్ పీసులయిన మీడియా తెలంగాణ ప్రజాఫ్రంట్ వెనుక మావోయిస్టులు వున్నారని తెలంగాణ ఉద్యమంలో కల్పించుకుంటున్నారని 'మావోయిస్టులకు... అవసరమా'? అంటూ చర్చలు మొదలు పెట్టాయి. వీరి ఉద్దేశ్యంలో ప్రజలు మావోయిస్టుల రాజకీయాలను అభిమానిస్తుండవచ్చు, అజ్ఞాత శక్తులుగా దోపిడివర్గాల దౌర్జన్యాలను అడ్డుకొని సమతూకాన్ని తెచ్చి రక్షణ కల్పించాలని ఆశిస్తుండవచ్చు. ఇప్పుడు కూడ తెలంగాణ ఉద్యమానికి మావోయిస్టుల రాజకీయ మద్దతు వుండాలని కోరుకుంటారు, ప్రధాన స్రవంతి రాజకీయవాదులు హద్దుమీరకుండ ఒక అంకుశంగా పని చేయాలని ప్రజలు ఆశిస్తారు కానీ–వారే నేరుగా ఉద్యమాన్ని నిర్వహించాలని కోరుకోరు. ప్రజల దైనందిన జీవనపోరాటాల్లో విప్లవశక్తుల పాత్ర 15–20 సం॥లుగా తగ్గిపోతున్నది (నిర్బంధం వల్ల, స్వయంకృతాపరాధం వల్ల). తెలంగాణ వంటి ఉద్యమాల్లో మావోయిస్టుల ప్రవేశం కానీ, ప్రమేయం కానీ–అదనంగా చేకూర్చగలిగే మేలు ఏదీ కన్పించదు. కాబట్టి నైతిక మద్దతు మాత్రం ఇచ్చి ప్రేక్షక ప్రాయంగా మిగిలితే మంచిది అనేది ఒకటైతే, మావోయిస్టులు కల్పించుకుంటే నిర్బంధం పెరుగుతుందని, ప్రభుత్వం దాన్ని శాంతి భద్రతల సమస్యగా మార్చి అణచివేస్తుందనేది రెండవది.

వీటిని పరిశీలిస్తే ప్రజల్లో సందేహాలు రేకెత్తించి, పోరాటశక్తుల మధ్య ఐక్యతను దెబ్బతీయడానికేననేది అర్థమవుతుంది. ప్రజల ఆకాంక్షలకు, ఇంతకాలంగా జరుగుతున్న ఉద్యమానికి వీరి దృష్టిలో ఎంత మాత్రం విలువ వుందో అర్థమవుతుంది. ఇన్ని ప్రజాస్వామిక శక్తులు, సంస్థలు కలిసి తమ మార్గంలో పోరాడుతుంటే, తమ మార్గమేమిటో స్పష్టంగా ప్రకటించిన తర్వాత కూడా దాని వెనుక వారున్నారా? వీరున్నారా? అని విపరీతార్థాలు తీసి, చర్చ పెట్టి ప్రభుత్వం ఏ పేరుతోనైతే అణచివేయ పూనుకుంటున్నదో దానికి

మరింత బలం చేకూర్చడానికే ప్రయత్నిస్తున్నట్లుగా కన్పిస్తున్నది. అసలు ఉద్దేశంలో మావోయిస్టులు పాల్గొంటే ఈ 'ఫుట్‌పాత్ గాళ్ళు', 'గోచి గొంగడి గాళ్ళు' తెలంగాణను ఎక్కడ సాధించుకొని, అధికారం దక్కించుకుంటారోననే తెలంగాణ వ్యతిరేకుల బెరుకు కన్పిస్తున్నది.

అంకుశంగా పని చేయడానికి కాదు మావోయిస్టులు వున్నది. ప్రజల న్యాయమైన ఉద్యమాలన్నింటిలో పాల్గొనడం, వాటికి నాయకత్వం వహించి విజయం సాధించే వరకు పోరాడటం మావోయిస్టుల గురుతరమైన బాధ్యత. అవకాశవాద నాయకులు మావోయిస్టుల నాయకత్వం లేని ఉద్యమాలను పాలకవర్గాల ప్రయోజనాలకు బలి పెట్టడం కనిపిస్తున్నదే. కనుకనే ప్రజల ప్రయోజనాలకు ప్రాతినిధ్యం వహించే మావోయిస్టులు పోరాట కార్యక్రమం ఎంచుకుంటారు. తెలంగాణలోని ఉద్యమాల్లో మావోయిస్టులు పాల్గొనడం, నాయకత్వం వహించడంవల్ల తెలంగాణలో పీడిత ప్రజలకు భూమి, భుక్తి, విముక్తి కోసం జరిగిన వీరోచిత ఉద్యమాల వల్ల ప్రజాస్వామిక చైతన్యం పెరిగింది. ఇక నిర్బంధం విషయానికొస్తే, 1969లో ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని అణచడానికి వందలాది యువకులను చంపినపుడు, గత డిసెంబర్ తర్వాత సాగుతున్న నిర్బంధం, అణచివేతకు కూడా కారణమేమిటన్నది స్పష్టమే. ఈ రోజున ఎటువంటి సమస్యలపైనైనా ప్రజలు జరిపే పోరాటాలను కౄరంగా అణచివేసే స్థితి పాలకవర్గాలు తీసుకు వచ్చాయి. ఎంత చిన్న పోరాటాన్ని కూడా రాజ్యం సహించే స్థితిలో లేదు. ఇటువంటి స్థితిలో పోరాటం తప్ప ప్రజలకు మారో మార్గం లేదు.

కనుక ఇప్పుడు ప్రత్యేక తెలంగాణ ఏర్పడి అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం లభించాలన్నా, తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేస్తున్న పీడిత, తాడిత వర్గాల ప్రజలకు భూమి, భుక్తి, ప్రజాస్వామ్యం లభించాలన్నా ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ ఏర్పడాలి. అందుకు ప్రజలను దోపిడి పాలకవర్గాలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాల్లో ముందుకు నడిపించాలంటే, మావోయిస్టులు ఉద్యమ ప్రారంభం నుండి మద్దతునివ్వడమే కాదు, తప్పనిసరిగా నాయకత్వం వహించాల్సి వుంటుంది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకతీతంగా ఇరు ప్రాంతాల దొరలు ఒక్కటై వ్యాపారలావాదేవీలు, సెటిల్‌మెంట్లు చేసుకోవడానికి తెలంగాణ రాకముందే తెగించారు. ఒకరినొకరు పొగడ్తలతో ముంచెత్తుకుంటున్నారు. ఇటువంటి వారి సారథ్యంలో ఏర్పడే తెలంగాణలో కార్మిక, కర్షక, దళిత, బహుజన, ఆదివాసీ, మత మైనారిటీ వర్గాల, జనసముదాయాల ప్రజలకు నిన్న కొనసాగిన, నేడు మరో రూపంలో కొనసాగుతున్న మళ్ళీ మీ బాంచెను కాల్మొక్త దొరా! అనే వెట్టి బతుకులే దక్కుతాయి. ఇది జరగకుండ వుండడం కోసమే మావోయిస్టులు న్యాయమైన ప్రజాఉద్యమాలన్నింటిలో పాల్గొంటారు, వాటికి మద్దతు తెలుపుతారు. అందుకే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా పాల్గొంటారు, మద్దతు తెలుపుతారు. మావోయిస్టులు ప్రజాస్వామిక ఆకాంక్షలతో కొనసాగుతున్న ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని కూడ భారత నూతన ప్రజాస్వామిక విప్లవంలో ఒక భాగంగానే చూస్తున్నారు. అయితే, అవకాశవాదులు కోరుకుంటున్నట్లు ప్రజల చైతన్యాన్ని దృష్టిలో వుంచుకోకుండా నేలవిడిచి సాము చేయరు.

కేంద్రప్రభుత్వం శ్రీకృష్ణ కమిటీని వేసి తన చేతుల్లోకి తీసుకున్న తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చాలని చేస్తున్న దగాకోరు ప్రయత్నాలను బహిర్గతపరచి ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళడానికి ప్రజలను కదిలిస్తామని ప్రకటించుకున్న తెలంగాణ ప్రజాఫ్రంటు అందుకనుగుణంగానే గ్రామాలకు వెళ్ళి కిందిస్థాయి నుంచి నిర్మాణాన్ని పటిష్టం చేసే కార్యక్రమాన్ని చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే.

డిసెంబర్ 9న తెలంగాణ ప్రజాఫ్రంటు హైదరాబాద్‌లో బహిరంగసభ నిర్వహించగా, డిసెంబర్ 16న 'తెలంగాణ మహాగర్జన' పేరుతో తెరాస వరంగల్‌లో లక్షల మందిని కదిలించి బహిరంగసభ నిర్వహించింది. ఇంతకాలంగా విద్యార్థులపై కేసుల ఎత్తివేత సమస్యను నాన్చుతూ వచ్చిన తెరాస శ్రీకృష్ణకమిటీ నివేదిక గడువు దగ్గర పడిన సమయంలో కేసుల ఎత్తివేతకు నిరహారదీక్షలు చేపట్టింది. ఇక తెలంగాణ ద్రోహులుగా ముద్ర వేసుకున్న కాంగ్రెస్ తెలంగాణ ఎం.ఎల్.ఏలు దీనిపై ప్రజలనుంచి ఎదురయ్యే వ్యతిరేకతకు భయపడి తాము కూడ నిరహారదీక్షలకు కూర్చున్నారు. అంతటా పెరుతుతున్న నిరసనలకు జంకిన ప్రభుత్వం ఎట్టకేలకు విద్యార్థులపై కేసుల ఎత్తివేతకు ఒప్పుకున్నది. ఈ విషయం ఉద్యమం ద్వారానే సాధ్యమైంది తప్ప అసెంబ్లీలోనో, పార్లమెంటులోనో జరిపిన కుహనా పోరాటాల వల్ల కాదు.

కానీ, ఈ పరిణామాలు యిలా కొనసాగుతుండగానే, మరోవైపు కమిటీ ఇవ్వబోయే నివేదిక ఏమిటో ముందుగానే తెలిసిన ప్రభుత్వం తర్వాత తీవ్రమయ్యే ఉద్యమాన్ని అణచడానికి 60 కంపెనీల కేంద్ర బలగాలను అదనంగా దింపింది. ఇందులో ఒక్క పోలీసును కూడా సీమాంధ్ర జిల్లాలకు పంపకుండా మొత్తం బలగాలన్నింటినీ తెలంగాణ జిల్లాల్లోనే మోహరించారు. ఒక పక్క కమిటీ నివేదికను అందరూ శ్రద్ధగా పరిశీలించి, చర్చించి ఒక నిర్ణయానికి రావాలంటూ చిదంబరం హితబోధలు చేస్తూనే, మరోపక్క ఆందోళన చేస్తున్న ఉస్మానియా విద్యార్థులపై రబ్బరు బుల్లెట్లతో కాల్పులు జరిపించాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంపై ఎంతటి అణచివేతకు

పూనుకుంటున్నారో ఈ చర్యలతోనే అర్ధమవుతుంది. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో మిలిటెంటుగా పోరాడుతూ ముందు పీఠిన నిలబడుతున్న విద్యార్థులను తీవ్రంగా అణచివేసి ఉద్యమానికి నాయకత్వం లేకుండా చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించుకున్నాయి. అందుకే క్యాంపస్‌లో మావోయిస్టులు తిష్ట వేశారంటూ గతంలోనే దుష్ప్రచారానికి పూనుకొని వేలాది పోలీసు బలగాలను దింపి క్యాంపస్‌ను కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపుగా మార్చాయి. ఈ అణచివేతకు గవర్నర్ ఇ.ఎస్.ఎల్ నరసింహన్, ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, డి.జి.పి అరవిందరావులు నేతృత్వం వహిస్తున్నారు. సీమాంధ్ర పాలకుల తొత్తులైన ఈ ఫాసిస్టు దమనత్రయానికి తెలంగాణ పోరాట ప్రజానీకం ఉద్యమం ద్వారానే తగిన బుద్ధి చెపుతారు. ఓదార్పుయాత్ర పేరుతో అధికార పీఠంకోసం ప్రచారయాత్ర ప్రారంభించి, దౌర్జన్యానికి దిగిన తెలంగాణ బద్ధ వ్యతిరేకి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డికి మహబూబాబాద్‌లో తెలంగాణ ప్రజలు తమ సత్తా ఏమిటో రుచి చూపించారు.

శాంతియుతంగా సాగుతున్న ఉద్యమంపై ప్రభుత్వం తీవ్రమైన అణచివేతను ప్రయోగిస్తూ హింసాయుత స్థితికి నెడుతున్నది. రేపు ఉద్యమం శాంతియుత పోరాట పరిధిని దాటి హింసాత్మక రూపం తీసుకుంటే అందుకు ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అవుతుంది.

ఈ పరిణామాల నేపథ్యంలో డిసెంబర్ 31న నివేదిక సమర్పించవలసి వుండగా, శ్రీకృష్ణకమిటీ ఒకరోజు ముందే డిసెంబర్ 30న నివేదిక సమర్పించింది. నివేదికలో కమిటీ ఆరు పరిష్కారాలను సూచించింది. అవి:

1. రాష్ట్రంలో ఇప్పుడున్న యధాతధ స్థితిని కొనసాగించడం.

ప్రస్తుత పరిస్థితిలో యధాతథస్థితిని కొనసాగించటం ఆచరణీయం కాదని కమిటీ ఏకాభిప్రాయం. కొంత జోక్యం అవసరమైనప్పటికీ ఈ పరిష్కారానికి చాలా తక్కువ ఆమోదం వుంటుంది.

2. రాష్ట్రాన్ని సీమాంధ్ర, తెలంగాణలుగా విభజించి, హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలి. రెండు రాష్ట్రాలకు రెండు రాజధానులు ఏర్పాటు చేయాలి.

తెలంగాణలో దీనిపై తీవ్ర వ్యతిరేకత వుండే పరిస్థితుల్లో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నప్పుడు ఇది కూడ ఆచరణీయమైనది కాదు.

3. రాష్ట్రాన్ని రాయల–తెలంగాణ, కోస్తాంధ్రలుగా విభజించి, హైదరాబాద్‌ను రాయల తెలంగాణలో చేర్చటం.

తెలంగాణవాదులు కాని, సమైక్యాంధ్రవాదులు కాని దీన్ని అంగీకరించరు. ఆర్థిక పరంగా న్యాయమైన కోణం వున్నప్పటికీ ఈ పరిష్కారాన్ని మూడు ప్రాంతాల వారు కూడ ఆమోదించరు.

4. రాష్ట్రాన్ని సీమాంధ్ర, తెలంగాణలుగా విభజించి, గ్రేటర్ హైదరాబాద్(హైదరాబాద్ చుట్టూ ఎటూ 80 కి.మీ విస్తరణగల)ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయాలి. దీన్ని నైరుతి దిశలోని నల్గొండ జిల్లా ద్వారా కోస్తాంధ్రలోని గుంటూరు జిల్లాకు, దక్షిణాన గల మహబూబ్‌నగర్ జిల్లా ద్వారా రాయలసీమలోని కర్నూలు జిల్లాకు అనుసంధానించాలి.

5. ఇప్పుడున్న సరిహద్దులతోనే రాష్ట్రాన్ని తెలంగాణ, సీమాంధ్రలుగా విభజించి, హైదరాబాద్‌ను తెలంగాణకు రాజధానిగా, సీమాంధ్రకు కొత్త రాజధానిని ఏర్పాటు చేయాలి.

అనుకూలవాదుల, వ్యతిరేకవాదుల అభిప్రాయాలను తెలుసుకున్నాక కమిటీ దీనికి ప్రథమ ప్రాధాన్యత కాక, ద్వితీయ ప్రాధాన్యతనే యిచ్చింది. తప్పని పరిస్థితిలో మూడు ప్రాంతాలు ఒప్పుకున్నప్పుడు ఈ విభజన చేయవచ్చు.

6. రాష్ట్రాన్ని సమైక్యంగానే వుంచి, తెలంగాణ అభివృద్ధికి రాజ్యాంగబద్ధ కౌన్సిల్‌ను ఏర్పాటు చేసి, దానికి తగిన అధికారాలు కల్పించాలి.

రాష్ట్రం సమైక్యంగా వుండి, అన్ని విధాలుగా అభివృద్ధి జరగాలంటే ప్రజల సామాజిక, ఆర్థిక ప్రయోజనాల రీత్యా ఇది అన్నిటికంటే ఆచరణీయమైనదిగా కమిటీ అభిప్రాయపడుతున్నది.

ఈ కమిటీ నివేదిక సీమాంధ్ర పాలకవర్గాలకు అనుకూలంగా వుందని తెలంగాణ ప్రజలంతా ముక్తకంఠంతో వ్యతిరేకించి, నిరసనలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దీనిపై చర్చించడానికి జనవరి 5న కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి రాష్ట్రంలోని ఆరు ప్రధాన పాలక రాజకీయ పార్టీలను పిలిచింది. ఈ సమావేశానికి తెరాస, బి.జె.పిలు వెళ్ళ నిరాకరించగా, తెలుగుదేశం వెళితే ప్రజల స్పందనను బట్టి తెలంగాణ వ్యతిరేకిగా ముద్ర పడటం ఖాయమని చివరకు విరమించుకుంది. వెళ్ళినవారు వారి పార్టీ వైఖరులను బట్టే అభిప్రాయాలు వెల్లడించారు. చిదంబరం మాత్రం కమిటీ నివేదికను అందరూ శ్రద్ధగా పరిశీలించి ఒక నిర్ణయానికి రావాలంటూ, తెలంగాణపై కాంగ్రెస్ అధినాయకత్వ స్పోక్స్ పర్సన్‌గా హితబోధలు చేస్తున్నాడు. రాజకీయ పార్టీలతో సమాలోచనలకు పదే పదే ఆహ్వానాలు పంపుతున్నాడు. వీటన్నింటి అర్థం ఒక్కటే. ఏదో విధంగా అన్ని పార్టీలను దువ్వి 2014 ఎన్నికల వరకు తెలంగాణ సమస్యను ఎటూ తేల్చకుండా సాగదీయాలనేది దుష్ట కాంగ్రెస్ పన్నాగం.

అలా పొడిగించటం కాంగ్రెస్‌కు ఇప్పుడెంతైనా అవసరం. కాంగ్రెస్ అంతర్గత కుమ్ములాటలు మళ్ళీ తీవ్రమవుతున్నాయి.

జగన్‌ను నిలువరించడానికి ముఖ్యమంత్రి పీఠంమీద కూర్చోబెట్టిన కీలుబొమ్మ కిరణ్‌కుమార్‌రెడ్డి తోలుబొమ్మేనని 'రచ్చబండ' కార్యక్రమంలో గుట్టురట్టు అవుతున్నది. మంత్రుల్లో వై.ఎస్ వర్గంవారు, కిరణ్ వర్గంవారి ముఠా ఘర్షణలు తీవ్రతరమవుతున్నాయి. జగన్ ముఠా రోజురోజుకు శక్తి పుంజుకుంటున్నది. జగన్‌ను అదుపు చేయడానికి రాష్ట్రంలోని మిగతా కాంగ్రెస్ అనుకూల పక్షాలను తనవైపు నిలబెట్టుకోవడానికి అధిష్టానం పావులు కదుపుతున్నది. ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసుకుంది. అందువల్ల, స్వంత ఇంటిని చక్కదిద్దుకోవటం, రాష్ట్రంలో అధికారం నిలబెట్టుకోవడం కోసం తెలంగాణను 2014 వరకు వాయిదా వేయటం కాంగ్రెస్‌కు అవసరం. శ్రీకృష్ణ కమిటీ నియామకం అందుకే. కమిటీ ఇచ్చే నివేదిక ఏమిటో కాంగ్రెస్‌కు ముందే తెలుసు.

కాంగ్రెస్ మాత్రమే కాదు, తెలంగాణ జపం చేసే రాజకీయ పార్టీలన్నింటి కోరిక కూడ అదే. కమిటీ నివేదిక అంటూ పోరాటం వదిలి, డిసెంబర్ 31 కోసం ప్రజలను పడిగాపులు కాయించారు. తీరా కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత 2014 ఎన్నికల దాకా తెలంగాణను వాయిదా వేయటం ఎలాగా? అని చూస్తున్నారు. విశాల, సమైక్య, సమరశీల ఉద్యమం లేకుండా 2014 తర్వాత కూడ అధికారం చేపట్టే ఏ ప్రభుత్వమైనా, ఎన్ని కమిటీలైనా చేయబోయేది ఇంతకు మించి ఏమీ వుండదు. ఇది తెలంగాణ ఉద్యమ చరిత్ర పదే పదే రుజువు చేసిన వాస్తవం. అందుకే, ప్రత్యేక తెలంగాణ సాధనకు ప్రజా ఉద్యమం తప్పనిసరి. మరో మార్గం లేదు. తెలంగాణ ఉద్యమం కీలక దశకు చేరుకున్న తరుణం ఇది. ఇప్పుడే సీమాంధ్ర పాలకుల, తెలంగాణ ద్రోహుల ఎత్తులు, జిత్తులు అన్నీ ముందుకు వస్తాయి. పలుకుబడి, డబ్బు సంచులు, లాబీయింగ్ చాకచక్యం, తెలంగాణ వాసులకు ముఖ్యమంత్రి పదవి, ఇవేవీ కాకపోతే నెత్తురుటేరులు పారించే ఫాసిస్టు అణచివేత ఎలాగూ వుంటుంది. తెలంగాణను అడ్డుకోవడానికి ఎంతకైనా తెగిస్తారు. అంతేకాదు, తెలంగాణ ఏర్పడక తప్పని స్థితిలో దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ వనరులను అందినకాడికి కొల్లగొట్టుకు పోవడానికి ప్రయత్నిస్తున్నారు. అందులో భాగంగానే పోలవరానికి అనుమతులు, జాతీయ ప్రాజెక్ట్‌గా గుర్తింపుకోసం ముమ్మర ప్రయత్నాలు, సింగరేణి ఓపెన్‌కాస్ట్‌లు, బయ్యారం గనులకు అనుమతులు, తదితర వనరుల దోపిడికి ప్రయత్నాలు తీవ్రమయ్యాయి.

కనుక, ప్రత్యేక రాష్ట్ర సాధనకు దేనికైనా వెనుదీసేది లేదని, ఈ గడ్డమీది వనరులను ఆవగింజంత కూడ ఇతరులకు దక్కనిచ్చేది లేదని తెలంగాణ అమరుల త్యాగాల సాక్షిగా తెలంగాణ ప్రజలంతా శపథం చేయాలి. 'రచ్చబండ'లో మంత్రుల గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నట్లు తెలంగాణ జపం చేస్తూ, దాన్ని స్వప్రయోజనాలకు వాడుకోజూసే అవకాశవాద రాజకీయ పార్టీలను, తెలంగాణ ద్రోహులను ఎవరినీ తెలంగాణలోకి అడుగు పెట్టనీయకూడదు. ఇక ఏ ప్రలోభాలకు, మోసాలకు, కమిటీలకు, వాగ్దానాలకు తావులేదని, ప్రత్యేక తెలంగాణ ఏర్పరచి తీరాలని ఉద్యమాన్ని ఉధృతం చేసి, ఎక్కడికక్కడ సహాయ నిరాకరణతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను స్థంభింపజేయాలి. ఈ కీలక దశలో అన్ని జె.ఎ.సిలు, ప్రజాసంఘాలు, పార్టీలు, సంస్థలు, కవులు, కళాకారులు, కార్మిక, ఉద్యోగ, విద్యార్థి, యువజన, మేధావి సంఘాలు, ప్రగతిశీలురు, వ్యక్తులు, ప్రజాస్వామిక శక్తులు అంతా ఐక్యమై సమస్త తెలంగాణ ప్రజానీకాన్ని ఒక్క తాటిపై నడపాలి. ❍

---

**పిఎల్‌జిఏ దశాబ్ది ఉత్సవాలను 2010 డిసెంబర్ 2 నుండి నెల రోజుల పాటు**

**విప్లవోత్తేజంతో పెద్దయెత్తున నిర్వహిద్దాం!**

**మావోయిస్టు ప్రజాయుద్ధ సిద్ధాంత, రాజకీయాలతో విశాల ప్రజా రాశులను ఉత్తేజపరుద్దాం!**

**సాహసోపేతంగా అలుపెరుగక పోరాడుతూ అనేక నయాగఢ్‌లను, ముకరంలను సృష్టిద్దాం!**


**శత్రు స్పెషల్ కమాండో బలగాలను, రహస్య హంతక దళాలను తుడిచిపెడదాం!**

**ఆయుధాలను స్వాధీనం చేసుకుందాం!**

# పౌరహక్కుల ఉద్యమ నేత కామ్రేడ్ కె.జి. కన్నాభిరాన్‌కు విప్లవ జోహార్లు !

పౌరహక్కుల ఉద్యమనేత, ప్రజాస్వామ్యవాది, భారత విప్లవానికి సన్నిహిత మిత్రుడు కె.జి. కన్నాభిరాన్ డిసెంబర్ 30న హైద్రాబాద్‌లో మరణించారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు. తన మరణం దేశ పౌరహక్కుల ఉద్యమానికి, విప్లవ ప్రజానీకానికి, అణచివేతకు గురవుతున్న పీడిత సెక్షన్ల ప్రజలకు పూడ్చుకోలేని లోటును మిగిల్చింది.

నెల్లూరులో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన కన్నాభిరాన్ ఉన్నత న్యాయవిద్యను చదివి, న్యాయవాద వృత్తిలో హైద్రాబాద్‌లో స్థిరపడ్డారు. జీవితాంతం ఆయన పౌరహక్కుల నేతగానే కాకుండా బూర్జువా కోర్టుల్లో పేదప్రజల పక్షాన న్యాయం కొరకు పోరాడారు. కమ్యూనిస్టు రాజకీయాలు కలిగిన ఆయన నక్సల్బరీ నుండి మావోయిస్టు పార్టీ నాయకత్వంలో దేశవ్యాపితంగా కొనసాగుతున్న విప్లవోద్యమంతో పాటు కలిసి నడిచారు. విప్లవ ప్రజానీకానికి మద్దతుగా నిలబడ్డారు. ఎమర్జెన్సీ చీకటిరోజుల నుండి విప్లవకారులను "ఎన్‌కౌంటర్ల" పేర రాజ్యం జరిపే హత్యలు పాశవికమైనవని నిరూపించారు. 2009లో ఎన్‌కౌంటర్ హత్యలపై హైకోర్టు ఇచ్చిన తీర్పులో ఈ హత్యలన్నింటిపై ఎఫ్.ఐ.ఆర్ దాఖలు చేసి, కారకులపై విచారణ జరపాలని తీర్పునిచ్చింది. న్యాయపరమైన ఈ విజయం సాధించటంలో కన్నాభిరాన్ ప్రముఖ పాత్ర వహించాడు. దీనికోసం పౌరహక్కుల నేతలెందరో రాజ్యహింసలో అసువులు బాసినా ఆయన వెనుకంజ వేయక, 30 సంవత్సరాలు పోరాడి విజయం సాధించాడు. ఇది ఆయన సాధించిన చట్టపరమైన విజయాలలో ముఖ్యమైనది. కామ్రేడ్స్ పటేల్ సుధాకర్, అప్పారావు, రాజ్‌కుమార్ (ఆజాద్)ల పాశవిక హత్యలపై గళమెత్తి రాజ్యాన్ని దోషిగా నిలబెట్టారు.



1970లో పి.యు.సి.ఎల్. నేతగా ఆయన పౌరహక్కుల జీవితం ప్రారంభమైంది. ఎమర్జెన్సీ తర్వాత ఎ.పి.సి.ఎల్.సి. అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టడంతో పీడిత ప్రజల పక్షపాతిగా విప్లవోద్యమానికి మరింతగా దగ్గరయ్యారు. తనకంటె ముందటి పౌరహక్కుల సంఘనాయకుడు ప్రత్తిపాటి వెంకటేశ్వర్లు, విప్లవకవి చెరబండరాజులు ఎమర్జెన్సీలో జైలుపాలైనప్పుడు వారి కుటుంబాలకు ఎంతగానో సహాయం అందించాడు. వారిపై మోపిన మీసా చట్టాన్ని, ఎమర్జెన్సీ చెల్లుబాటును కోర్టులో సవాలు చేశాడు. ఇది ఎమర్జెన్సీకి మొట్టమొదటి సవాలు. 1975-77 సంవత్సరాల మధ్య ఎమర్జెన్సీలో నిర్బంధించబడిన 500 మంది విచారణ ఖైదీల తరఫున కోర్టులో వాదించాడు. ఆంధ్రప్రదేశ్‌లో, దేశవ్యాపితంగా హక్కుల ఉద్యమంలో వచ్చిన పెడధోరణులకు ఆయన గురికాలేదు. ఈ మొత్తం కాలంలో రాజ్యహింసను ఎదిరించి పీడితప్రజల పక్షపాతిగా ఉన్నారు. తన చివరి రోజుల్లో ఆంధ్రప్రదేశ్ సి.ఆర్.పి.పి. (రాజకీయ ఖైదీల విడుదల కమిటీ) అధ్యక్షునిగా కొనసాగారు. ఎమర్జెన్సీ నుండి ఇప్పటివరకు కొనసాగిన ఖైదీల, రాజకీయ ఖైదీల ఆందోళనలన్నిటిలో పాలుపంచుకున్నారు. 1994-95లో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన చారిత్రాత్మక జైలు ఆందోళనలో ప్రభుత్వంతో చర్చల్లో పాల్గొన్నారు. అలా వేలాది మంది ప్రజల, విప్లవ నాయకుల విడుదలకు కృషి చేశారు. ఆ క్రమంలో వారితో ప్రగాఢమైన అనుబంధాన్ని పెంచుకున్నాడు. ఆయన అందించిన న్యాయ సహాయం ఫలితంగా ఎందరో జైలు చీకటి కొట్ల నుంచీ, ఉరికంబాల బారి నుంచీ తప్పుకున్నారు. వారిలో చాలా మంది తిరిగి విప్లవోద్యమంలో భాగమయ్యారు.

విప్లవకారులపై బనాయించిన పార్వతీపురం, సికింద్రాబాద్, రామ్‌నగర్, బెంగుళూరు కుట్రకేసులను సంవత్సరాల తరబడి వాదించి, విప్లవం కుట్రకాదు, విప్లవకారులు కుట్రదారులు కాదని నిరూపించాడు. కుట్ర దోపిడీ ప్రభుత్వానిదేనని వాదించాడు. భూమయ్య, కిష్టాగౌడ్‌ల ఉరిశిక్షలపై పోరాటంలో ఆయన చేసిన ప్రకటనలు రాష్ట్రంలో, పౌరహక్కుల ఉద్యమాల్లో జానపద గేయాలుగా ప్రచారమయ్యాయి. సాధారణ ప్రజలపై పెట్టిన అక్రమ కేసుల్లో కూడా ఉచితంగా తన న్యాయవాద సేవలను అందించాడు. ఒకవైపున కార్పొరేట్ కంపెనీల దోపిడిని, కుంభకోణాల తిమింగలాలను చట్టాల నుంచి రక్షించడానికి వారిచ్చే కోట్లాది రూపాయల ముడుపుల సంచులు అందుకునే చిదంబరం లాంటి పాలకపక్ష లాయర్లు వుండగా, పైసా డబ్బులు తీసుకోకుండా సామాజిక సేవగా భావించి పీడిత ప్రజల తరఫున పని చేశాడు. ఆయన తన 50 ఏళ్ల న్యాయవాదవృత్తిలో పాటించిన ప్రమాణాలు, విలువలు చాలా ఉన్నతమైనవి, ఆదర్శంగా తీసుకోదగినవి.

ఆదిలాబాద్‌లో జరిగిన ఇంద్రవెల్లి మారణకాండను, మన్యం ఆదివాసీ ప్రజల గ్రామాల దగ్ధం, అత్యాచారాలను ప్రపంచ ప్రజానీకంలో ప్రచారం చేశాడు. అప్పటి నుండి ఇప్పటి ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాకా ఆదివాసీలపై ప్రభుత్వ దమనకాండను ఎదిరించడంలో, దానికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక ఉద్యమాన్ని నిర్మించడంలో ఆయన ముందున్నాడు.

మావోయిస్టు పార్టీకి-ప్రభుత్వానికి మధ్య 2004 సెప్టెంబర్‌లో జరిగిన చర్చల్లో ఆయనది ముఖ్యమైన పాత్ర. మావోయిస్టు పార్టీ ప్రభుత్వం ముందుంచిన ప్రజాసమస్యలను చాలా లోతుగా అధ్యయనం చేశాడు. ప్రజల తరఫున చాలా పటిష్ఠంగా ప్రభుత్వం దగ్గర వాదించాడు. చర్చల్లో మధ్యవర్తిగా ఉంటూ అనేక విలువైన సూచనలు అందించాడు. మావోయిస్టు పార్టీ ప్రభుత్వం ముందు ఉంచిన ప్రజాసమస్యలపై ప్రభుత్వానికి స్పందనలేదని ప్రకటించాడు. చర్చలను విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం రెచ్చగొట్టే చర్యలకు

దిగి మావోయిస్టు పార్టీ ఎస్.జెడ్.సి.ఎం కా. యాదన్నపై కోవర్టు హత్యా ప్రయత్నం చేయించింది. కన్నాభిరాన్ అనారోగ్యాన్ని సహితం లెక్కచేయక సుదూర అటవీ ప్రాంతానికి ప్రయాణించి, దీనిపై న్యాయ విచారణ జరిపి, ప్రభుత్వ కుట్రను బహిర్గతం చేశాడు.

రాజ్యం దగ్గరికెళ్ళి పౌరహక్కుల కోసం చర్చలు జరపటం, వినతిపత్రాలు ఇవ్వడాన్ని ఆయన తిరస్కరించేవాడు. పౌరహక్కులను పోరాడి సాధించుకోవాలనేవాడు. 1983లో ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా, 1995-96 లో కూడ ప్రభుత్వంతో చర్చలు చేయడానికి ప్రజాసంఘాల ఒత్తిడి మేరకు వెళ్ళాడు. పౌరహక్కులను గౌరవించని ప్రభుత్వంతో చర్చలేమిటనేది ఆయన బలమైన అభిప్రాయం.

హక్కుల పోరాటంలో కన్నాభిరాన్ ఎల్లప్పుడూ స్పష్టమైన వైఖరితో పీడితుల పక్షాన నిలిచాడు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాక బీహార్ వంటి ఇతర ఉద్యమ ప్రాంతాలలోని విప్లవ ప్రజానీకంలో భాగంగా దళితుల, పీడితుల కేసులను కూడా వాదించి గెలిపించాడు. ఉరిశిక్షలను రద్దు చేయించాడు. పౌరహక్కుల కోసం ఆయన ఒక్కరి సైన్యంగా పనిచేశాడు. కార్మిక నాయకుడు, ఛత్తీస్‌గఢ్ ముక్తి మోర్చ ట్రేడ్ యూనియన్ నేత శంకర్ గుహ నియోగి హత్యకేసులో కన్నాభిరాన్ మరో ముఖ్యమైన న్యాయ పోరాటం చేశాడు. పారిశ్రామిక వేత్తలు, వారి అనుచరులు కలిసి గుహ నియోగిని హత్య చేశారు. ఈ కేసులో కన్నాభిరాన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించి, దోషులను న్యాయస్థానం ముందు నిలబెట్టడంలో ముఖ్యపాత్ర వహించాడు. గుజరాత్ మత ఘర్షణలపై పౌరస్పందన వేదిక జరిపిన పరిశోధనలో కూడ పాల్గొన్నాడు. ముస్లిం మైనారిటీలపై జరిగిన మారణకాండను ప్రపంచానికి వెల్లడించడంలో, వారి తరపున న్యాయ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించాడు. భారత దేశంలో నిర్బంధించిన శ్రీలంక శరణార్థుల, టాడా కేసుల్లో నిర్బంధించిన వీరప్పన్ మద్దతు దారుల పక్షాన ఆయన న్యాయ సహాయం అందించాడు. మధురై, కోయంబత్తూర్ బాంబు పేలుళ్ళ కేసుల్లో నిర్బంధించబడిన అమాయకుల పక్షాన కూడా కోర్టుల్లో వాదించాడు. ఎల్.పి.జి విధానాలతో పాలకవర్గాలు దేశాన్ని సామ్రాజ్యవాదులకు, బహుళజాతి కార్పోరేట్లకు అమ్మివేయడాన్ని తీవ్రంగా విమర్శించాడు. ప్రభుత్వ దుర్మార్గ విధానాలవల్ల జరుగుతున్న నిర్వాసితం, నిరాశ్రయం, విధ్వంసం, మరణాలకు వ్యతిరేకంగా పెల్లుబుకుతున్న ఉద్యమాలకు మద్దతుగా తన గొంతును వినిపించాడు. భారతదేశ వ్యాప్తంగా విప్లవ ప్రజానీకం, దళితులు, ఆదివాసీలు, జాతిపోరాటకారులు ఆయన అందించిన న్యాయపరమైన సేవలనూ, నైతిక మద్దతునూ, భౌతిక సహాయాన్నీ సదా స్మరించుకుంటారు. దోపిడి, అసమానతలు వున్నంతవరకు కన్నాభిరాన్ పీడిత, తాడిత వర్గానికి చేసిన సేవలు నిలిచి వుంటాయి.

రామనాథం, జాపాలక్ష్మారెడ్డి, నర్రా ప్రభాకర్‌రెడ్డిని, పురుషోత్తం వంటి పౌరహక్కుల నేతలను రాజ్యం పొట్టనబెట్టుకున్నా, రాజ్యహింస వ్యతిరేక పోరాటం నుంచి, పౌరహక్కుల ఉద్యమం నుంచి వెనుకడుగు వేయలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రోత్సాహక దుష్టశక్తుల, నల్లదండు ముఠాల బెదిరింపులకు ఎప్పుడూ భయపడలేదు. ఆ బెదిరింపులను పరిహసిస్తూ తేలిగ్గా కొట్టిపారేశాడు.

కన్నాభిరాన్ మంచి అధ్యయనశీలి. సృజనశీలమైన రచయిత. ప్రజా సమస్యలపై, రాజ్యహింసపై విస్తృతంగా రచనలు చేశారు. ముఖ్యంగా తన చివరి రోజుల్లో విప్లవోద్యమ నాయకుల పాశవిక హత్యలపై దోపిడీ రాజ్యాన్ని సవాల్ చేస్తూ హత్యకు గురైన పోరాట నాయకత్వాన్ని ఉన్నతంగా కీర్తిస్తూ చేసిన రచనలు అజరామరమైనవి. బూటకపు ఎన్‌కౌంటర్లలో హత్యగావించబడిన మావోయిస్టు నేతల శవాలను చూడటానికి ప్రజలు వెల్లువలా కదులుతున్న సందర్భంలో విదేశీ మిత్రులు ఇంత స్పందన ఎలా వస్తున్నదని అడిగినప్పుడు రాజ్యానికి సూటిగా ప్రశ్న వేసేలా ఈ విషయాన్ని చిదంబరంను అడగాలని చెప్పాడు. బహుశా ఇదే ఆయన చివరి వ్యాఖ్య కావచ్చు.

కన్నాభిరాన్ జీవితం నలభై ఏళ్ల విప్లవోద్యమంతో పెనవేసుకొని సాగింది. ఆంధ్రలో విప్లవోద్యమం బలహీనపడ్డ స్థితిలో కూడా రాజ్యహింసను ఎదిరిస్తూ అందర్నీ ఉత్తేజితం చేశాడు. ప్రత్యేకించి, అనేకమంది విప్లవోద్యమ నేతల్ని కటకటాల వెనక్కి నెట్టి ఫాస్ట్‌ట్రాక్ కోర్టులలో కఠిన శిక్షలు విధిస్తూ శాశ్వతంగా చీకటికొట్లలో బంధించడానికి ప్రభుత్వం కుట్రలు పన్నుతున్న నేటి పరిస్థితిలో, రాజ్యం ప్రజలపై గ్రీన్‌హంట్ పేరున యుద్ధాన్ని ప్రకటించి, తను పెంచి పోషిస్తున్న సాయుధ గూండాలతో పీడిత ప్రజలపై దాడులు చేస్తూ అప్రకటిత ఎమర్జెన్సీని అమలు చేస్తున్న సమయంలో కన్నాభిరాన్ ప్రజాస్వామిక, పౌరహక్కుల ఉద్యమానికి కన్నాభిరాన్ లేని లోటు మరింత కొట్టొచ్చినట్టు కనబడుతుంది.

ఆంధ్రప్రదేశ్‌లో, దేశంలో జరుగుతున్న ప్రజాస్వామిక హక్కుల ఉద్యమాలకు కన్నాభిరాన్ శిఖరం వంటివాడు. దేశంలో విప్లవాత్మకమైన న్యాయపోరాటాలకు బాటలు వేశాడు. ప్రపంచంలోని అనేక ప్రభుత్వాల రాజ్యాంగాలను, ప్రపంచవ్యాప్త హక్కుల ఉద్యమాల ఒరవడిని, చరిత్రను లోతుగా అధ్యయనం చేసి, ఇక్కడ పౌరహక్కుల ఉద్యమ భావనను ఉన్నతంగా అభివృద్ధి చేశాడు. పౌరహక్కులపై ఆయన ప్రసంగాలు, రచనలు అనేక తరాల పాటు హక్కుల ఉద్యమ కార్యకర్తలకు అమూల్యమైన జ్ఞానాన్ని అందించాయి. ఆంధ్రప్రదేశ్‌లోనూ, దేశవ్యాప్తంగానూ వేలాది హక్కుల ఉద్యమ కార్యకర్తలకు ఆయన స్ఫూర్తినిస్తూ వుంటాడు. పాలకవర్గాల దోపిడి పీడనలకు వ్యతిరేకంగా, ప్రజల్ని నిర్వాసితుల్ని చేయడానికి వ్యతిరేకంగా హక్కుల కోసం ప్రజలు ఈ దేశంలో పోరాడుతున్నంత కాలం కన్నాభిరాన్ స్ఫూర్తి వారిని ముందుకు నడిపిస్తూనే వుంటుంది.

పౌరహక్కుల ఉద్యమంలో ఆయన నెలకొల్పిన ఆదర్శాల్ని, విలువల్ని, రాజీలేని పోరాటాన్ని కొనసాగించడమే ఆయనకు మనమందించే నిజమైన నివాళి.

**కన్నాభిరాన్ అమర్ రహే!**

# టెలికాంలో 1లక్షా 76వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన 2జి స్పెక్ట్రమ్ కుంభకోణం

ఇది అతి పెద్ద కుంభకోణం. ఈ సం॥ జరిగిన అనేక కుంభకోణాల్లో ఇది ఒకటి. దీనివిలువ 1లక్షా 76వేల కోట్లు. ప్రభుత్వ ఖజానాకు నష్టం చేసిన టెలికం లైసెన్స్ కుంభకోణమిది. ప్రజాదనాన్ని పట్ట పగలు బహిరంగంగా కొల్లగొట్టడం. అదీ చిన్న మొత్తం కాదు. ఏటా పన్నుల ద్వారా వచ్చే రెవెన్యూ ఆదాయంలో 1/3వ వంతు. మన వ్యవసాయ బడ్జెట్‌కు 15 రెట్లు ఎక్కువ. మన ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌కు సుమారుగా 2 రెట్లు. బోఫోర్స్ కుంభకోణంతో పోల్చితే 3వేల రెట్లు అధికం. ఇంతపెద్ద కుంభకోణాన్ని అసలు కుంభకోణమేకాదని మీడియా, ప్రతిపక్షాలు రెండూ కావాలని అల్లరి చేస్తున్నాయని అనవసరంగా వారాల తరబడి పార్లమెంటును స్తంభింపజేసి జె.పి.సి విచారణను డిమాండ్ చేస్తున్నాయని పాలకపార్టీ కాంగ్రెస్ నేతలు దబాయిస్తున్నారు. జె.పి.సి. వేసి విచారణ జరపాల్సిందేనని ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. 2 నెలలుగా ఈ చర్చ జరుగుతున్నది. దేశ, విదేశాల్లోని అన్ని రంగాల ప్రజలు ఈ అవినీతి మహమ్మారిని చూసి ఆశ్చర్యపోతున్నారు. పాలనా వ్యవస్థ కార్పోరేట్ రంగంతో బలంగా మిలాఖత్ అయ్యింది. వ్యవస్థీకృతమైన అవినీతి చాలా ప్రమాదకరంగా మారింది. బూటకపు ప్రజాస్వామ్యం అభివృద్ధి, సంస్కరణల మాటున దాగిన అవినీతి, నూతన ఆర్థిక విధానం తెచ్చిన దుష్ఫలితాలే దీనికి కారణం. ప్రపంచీకరణతో విస్తృతమైన ఈ దోపిడీ, దుర్మార్గాలకు రాజ్యం రక్షణ కల్పిసున్నది. సమాజాన్ని ఎటువైపు నడిపిస్తున్నదో అర్థమయ్యి అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు.

ఇది కార్పోరేట్ సంస్థల మధ్య వచ్చిన వివాదాల కారణంగా, లైసెన్స్ రాని వారు బయటపెట్టిన కుంభకోణం అంటున్నారు. వారిమధ్య వాటాలు, బేరసారాలు కుదిరి, పంచుకొని చేసిన ఎన్నో కుంభకోణాలు బయటకు రాలేదనేది సత్యం. కార్పోరేట్ సంస్థలు, ప్రభుత్వాలు, వారి చెప్పు చేతల్లోని మీడియాతో పాటు, నీరా రాడియా (టాటా, అంబానీల లాబీయిస్టు)తో కలిసి మొత్తం వ్యవహారాన్ని చాకచక్యంగా నడిపినవారు ఉన్నారు. (కాంగ్రెస్–డి.ఎమ్.కె.ల మధ్య) కార్పోరేట్ సంస్థలతో చర్చించి బేరాలు కుదిర్చి టెలికాం కేంద్రమంత్రి ఎ.రాజాను కాపాడి మళ్లీ మంత్రి పదవి ఇప్పించి, లైసెన్స్‌లు రాబట్టి డీల్ సక్సెస్ చేసిన ప్రముఖ జర్నలిస్టులు ఇప్పుడు గుట్టు చప్పుడు కాకుండా ఉన్నారు. కాకుంటే రతన్ టాటా మరో విషయాన్ని ఈ సందర్భంగా బయటపెట్టి మరికొంత ఆలోచనకు, చర్చకు బాట వేసాడు. " ఒక కేంద్రమంత్రి తనకు ఒకపని కోసం 15 కోట్ల రూ॥లంచం అడిగాడు." అని చెప్పాడు. ఇప్పటివరకు ఎంతమంది ఎన్ని వందల కోట్లు లంచాలిచ్చి వేలకోట్లు సంపాదించారో ఆలోచించాలి. 1947 ఆగస్టు 15న భారతదేశానికి 'స్వాతంత్ర్యం' వచ్చిన నాటికి టాటాల ఆస్థి 40 కోట్లు మాత్రమే. అది ఇప్పుడు 40వేల కోట్లు రూపాయలకు అంటే వెయ్యిరెట్లు పైగా పెరిగింది. లక్ష్మీ మిట్టల్ సంస్థలు ఉక్కు దిగ్గజాలుగా ప్రపంచ ఉక్కు మార్కెట్‌లో నెంబర్ వన్‌గా ఎలా ఎదిగారు? రిలయన్స్ అధినేతల మొత్తం ఆస్థులు ఒకలక్ష 40వేల కోట్ల రూపాయలకు ఎలా పెరిగాయి? ఇటువంటి కార్పోరేట్ సంస్థలు, బడా దళారీ పెట్టుబడి దారులు, వారి తాబేదార్లకు మాత్రమే స్వతంత్రం వచ్చింది. 100 కోట్లకు పైగా ఉన్న పీడిత ప్రజలకు దరిద్రాన్ని పంచి వారు సంపదను ఎలా కొల్లగొడుతున్నారో తెలియాలంటే ఇటువంటి కుంభకోణాల్ని, దీని వెనుకున్న రాజకీయాల్ని, వ్యవస్థీకృతమైన దోపిడీ విధానాన్ని తెలుసుకోవాల్సి ఉంది. ఈ కుంభకోణంలో 65 వేల కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఇందులో లాభపడిన సంస్థలు ముఖ్యంగా టాటా, అంబానీలకు చెందినవేననేది గమనించాల్సిన విషయం. వీరికి ప్రభుత్వాల మీద, రాజకీయాల మీద ఎంతపట్టు ఉందో, పరిస్థితుల్ని ఎంత చాకచక్యంగా వినియోగించుకుంటారో, అన్ని వ్యవస్థల్ని ఎలా కంట్రోల్ చేస్తారో చూస్తే భారతదేశ ప్రజలకు 63సం॥ 'స్వాతంత్ర్యం' బూటకత్వం, డొల్లతనం కళ్లకు కడుతుంది.

టెలికం 2జి స్పెక్ట్రమ్ అంటే టెలీకమ్యూనికేషన్స్ రంగానికి చెందిన 2వ తరం టెక్నాలజీని సపోర్ట్ చేసే రేడియో తరంగాలు (వైర్‌లెస్ టెలిఫోన్ టెక్నాలజీ). దీనిని 1991 లోనే ఫిన్‌లాండ్ లో వాణిజ్య విధానంతో ప్రారంభించి ఉపయోగించారు. మొబైల్ సర్వీసులు పెరగడంతో పాటు ఉదాహరణకు కాంతిని కటకం గుండా పంపినపుడు ఇంద్రధనస్సుకు చెందిన 7 రంగులనే కాక అనేక రంగుల కిరణాలుగా విభజింపబడి వేలు, లక్షల కాంతి తరంగాలుగా కనబడుతాయి. అధిక సంఖ్యలో వెలువడే కాంతి కిరణాలను స్పెక్ట్రమ్ ఆఫ్ రేస్ అంటారు) ఇక్కడ శబ్ద తరంగాలకు స్పెక్ట్రమ్ ఆఫ్ వేవ్స్ వినియోగించారు. (యుద్ధాలు, నమ్మకాలు, లక్షణాలు అనేకం ఉన్నప్పుడు కూడా స్పెక్ట్రమ్ అనే మాటతో చెప్తుతారు. అనేక రకాల యుద్ధాలను (కాన్‌ఫ్లిక్స్) 3భాగాలుగా విభజించి ఎక్కువ, మధ్యమ, తక్కువ తీవ్రత గల యుద్ధాలుగా మనం అధ్యయనం చేస్తున్న విషయమే, ఎల్.ఐ.సి. అంటే తక్కువ

తీవ్రత గల యుద్ధం అని మనకు అనుభంలో ఉన్నదే). టెక్నాలజీలో ఇవి 2వ తరం కాబట్టి వీటిని 2జి స్పెక్ట్రమ్ అంటున్నారు. 0జీ, 1జీ గతంలో ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా 2.5 జీ, 3జీ, 4జీ స్పెక్ట్రమ్ కూడా వచ్చాయి. టెలికం శాఖ 2010 సం॥లో 3జీ స్పెక్ట్రమ్‌ను కూడా వేలంలో అమ్మి సుమారుగా 70 వేల కోట్ల రూపాయల విలువగల లైసెన్స్‌లను ఒక అనుభవం లేని ఇన్‌ఫోటెడ్ అనే సంస్థకు 95 శాతం ఇచ్చింది. వాటిని కూడా వెంటనే ముఖేష్ అంబానీ గ్రూపు సంస్థలు కైవసం చేసుకున్నాయి. ఆ వెంటనే వేలకోట్ల విదేశీ పెట్టుబడి భారతదేశంలోకి శరవేగంగా ప్రవేశించింది. అంతర్జాతీయ కార్పోరేట్ సంస్థలు భారతదేశ వ్యాపార రంగాల్లోకి రావడానికి ఎక్కువ ఉత్సాహం చూపిస్తున్నారు. దీనికున్న అనేకానేక అనుకూలతలతో పాటు 65 కోట్ల టెలిఫోన్ కనెక్షన్లు వుండటంతో పాటు అత్యధిక సంఖ్యలో మధ్యతరగతి ప్రజల మార్కెట్ ఉన్న దేశం కూడా ఇది. అంతర్జాతీయ మార్కెట్ ప్రోత్సాహంతోనే ఇక్కడ కుంభకోణాలు లోతుగాను, విస్తృతంగాను, అధిక సంఖ్యలోను జరుగుతున్నాయి, కొత్త దశాబ్దంలో అణు ఇంధన మార్కెట్, టెలికం స్పెక్ట్రమ్ మార్కెట్ రెండు లాభదాయకంగా మారాయి. ఈ రెండు కీలకమైనవే. దేశ భద్రతరీత్యా ముఖ్యమైనవి. కానీ దళారీలు, సామ్రాజ్యవాదులు వీటిపైన కన్నేశారు. ఈ పరిస్థితి దేశానికి చాలా నష్టకరమైనది. ఈ భారీ కుంభకోణం మంత్రుల, అధికారుల ఇంకా చాలా మంది హస్తాలతోనే జరిగిందనేది స్పష్టం.

## 1990 దశకంలో భారతదేశంలో ప్రారంభమయిన నూతన ఆర్థిక విధానం, అది తెచ్చిన సంస్కరణలు

ప్రపంచవ్యాపితంగా సామ్రాజ్యవాదం ప్రవేశపెట్టిన ఎల్.పి.జి. విధానాలు (ఉదారీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ) లో భాగమే, అన్ని రంగాలు ప్రైవేటుపరం అయినట్లే టెలికం రంగాన్ని కూడా ప్రైవేటు పరం చేయడంలో భాగంగా 1994లో జాతీయ టెలికం విధానం వచ్చి, ప్రైవేటు పెట్టుబడులకు ద్వారాలు తెరచింది. 1999 నాటికి టెలికాం విధానంలో కీలకమైన మార్పులు జరిగాయి. ఈ మార్పులన్నీ ప్రైవేటీకరణను వేగవంతం చేసాయి. 2003లో యూనిఫైడ్ యాక్సెస్ సర్వీసెస్ లైసెన్స్ విధానం వచ్చింది. ప్రతీసారి స్పెక్ట్రమ్‌కు సంబంధించిన ధరలు నిర్ణయించి అమ్మకాలు చేపట్టడం, లైసెన్స్‌లు జారీ చేయడం ఉంటుంది. అలా వచ్చిన లాభాలు, లైసెన్స్ రుసుము కలిపి ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థలు పంచుకోవాలి.

టెలికం స్పెక్ట్రమ్‌ను కుడా సహజ వనరులుగానే భావిస్తున్నారు. ఇది ప్రకృతి సహజ వనరు. ప్రభుత్వ ఖజానాకు, ప్రజలకు చెందిన ఆదాయం ఇది. ఎస్.ఇ.జెడ్‌లు, గనులు, ప్రాజెక్టులు అన్నింటిలోను ప్రజల్ని నిర్వాసితుల్ని చేసి, సామ్రాజ్యవాద, దేశీయ కార్పోరేట్ సంస్థలకు ఏవిధంగా కట్టబెడుతున్నారో, ఇక్కడ లక్షల కోట్ల కుంభకోణంలో కూడా అదే జరుగుతున్నది. మీడియాలో పేరుమోసిన తలలు ఇందులో మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి.

యు.పి.ఎ మొదటిసారి ప్రభుత్వాన్ని ఏర్పరచినపుడే 2008సం॥లో ఈ కుంభకోణం జరిగింది. డి.ఎమ్.కె పార్టీ యు.పి.ఎ.లో భాగస్వామి పక్షం. దీనికి 18 మంది ఎమ్.పి.ల బలంవుంది. వీరి మద్దతు తగ్గితే యు.పి.ఎ. ప్రభుత్వం కూలిపోతుంది. ఇది ఒక వాస్తవం. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలన్నీ సంకీర్ణాలతోనే నడుస్తున్నాయి. పార్లమెంటరీ పార్టీల మీద ప్రజలకు నమ్మకం పోయి ఏ ఒక్క పార్టీకి మెజారిటీ రాని దుస్థితికి ఇది నిదర్శనం. చిన్నపార్టీలు, ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు రాష్ట్రంలోను కేంద్రంలోను బేరసారాలాడగలగడంతో పాటు ప్రభుత్వాలను పడగొట్టగల పరిస్థితులున్నాయి. అన్ని రాజకీయ పార్టీలలోను అవినీతి, అవకాశవాదం ఉండడంతో తక్కువ బలంతో కూడా కాంగ్రెస్ రెండు సార్లు కేంద్రంలో అధికారాన్ని వెలగబెడుతున్నది. ఈ సర్దుబాట్లలో భాగంగానే ప్రభుత్వ ఆస్థులను, ప్రకృతి వనరులను తెగనమ్మి అందినకాడికి సొమ్ము చేసుకుంటున్నారు. విదేశాలకు తరలిస్తున్నారు. అలా 60 సం॥ల కాలంలో 20 లక్షల కోట్ల రూపాయల భారతదేశ ధనం విదేశాలకు తరలిపోయింది. ఒక్క స్విస్ బ్యాంకులో భారతీయులు చేసిన డిపాజిట్లు తెస్తే దేశంలో పేదరికాన్ని తుడిచివేయవచ్చు. ఇక్కడ భారత దళారీ బడా పెట్టుబడిదారుల ఆస్థులు వేల రెట్లు పెరిగిపోయాయి. కీలకమైన మంత్రులు, రాజకీయనాయకులు, ముఖ్యమంత్రులు తమ పదవీకాలంలోనే వేలకోట్ల రూపాయల ఆస్థులు పోగేసుకున్నారు. (ఉదాహరణకు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 6సం॥ల కాలంలో 60వేల కోట్ల రూపాయలు సంపాదించినట్లు లెక్కలతో సహా చూపిస్తున్నారు. ఆ డబ్బుతో ఆధికారానికున్న సంబంధమే వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి నడుపుతున్న రాజకీయలనేది మనందరికీ తెలిసినదే.)

డి.ఎమ్.కె. పార్టీ పట్టుబట్టి టెలికాం శాఖను కూడా చేపట్టింది. దానిని ఎ.రాజాకు కట్టబెట్టి పట్ట పగలు ప్రభుత్వ ఖజానాకు బహిరంగంగా కన్నం వేసి దేశంలో ఇదివరకెన్నడు చేయనంత సొమ్ము (1లక్షా 76 వేల కోట్ల రూపాయలు) ఒకేసారి లూటీ చేసారు. అది ఎలా జరిగిందంటే– 2జి స్పెక్ట్రమ్ అమ్మకాలకు ప్రకటించిన గడువును ఒకవారం (ముందుకుజరిపి) తగ్గించారు. ముందు వచ్చిన వారికి ముందే అని చెప్పారు. అన్ని రకాల నియమ నిబంధనలను గాలికొదిలేసి కొత్తగా ధరలు నిర్ణయించాల్సిన అవసరాన్ని నిర్లక్ష్యం చేసారు. 2001 లో ఉన్న రేట్లకే అమ్మివేసారు. అదికూడా ముఖ్యంగా 9 కంపెనీలకు మొత్తంగా 122 సర్కిల్స్‌లో లైసెన్స్ ఇచ్చారు. అందులో 85 అర్హత లేనివే. వాళ్లు వారం రోజుల్లోపలనే తిరిగి అమ్ముకున్నారు. వివరాల్లోకి

వెళ్ళితే హర్యానాకు చెందిన స్వాన్ కంపెనీకి 13 సర్కిల్స్‌లో 1,537 కోట్ల రూపాయల అమ్మకాలు జరిపి లైసెన్స్‌లిచ్చారు. అది వెంటనే 9,400 కోట్ల రూపాయలకు (అంటే 8వేల కోట్ల రూపాయలు అదనంగా) అమ్ముకుంది. అలాగే ఢిల్లీకి చెందిన యూనిటెక్ కంపెనీకి 1,651 కోట్ల రూ॥లకు అమ్మకాలు జరిపి లైసెన్స్‌లిస్తే, అదికూడా వెంటనే, 11,620 కోట్ల రూ॥లకు (అంటే 10వేల కోట్లు) అదనంగా అమ్ముకుంది. పాన్ ఇండియా ఉదంతం కూడా ఇదే. ఇలా మొత్తం 9 కంపెనీల కథనాలు ఇవే. ఆ కంపెనీలు కేంద్రమంత్రికి చెందిన బినామి కంపెనీలు, వేలకోట్ల రూపాయల సొమ్మును ప్రభుత్వ ఖజానాకు నష్టం చేసిన దానిలో టెలికాం సంస్థలోని దళారీ పెట్టుబడి దారీ దిగ్గజాలున్నాయి. అవి ముఖ్యంగా టాటా, అంబానీలకు చెందిన సంస్థలు. ఈ లంచాలు తిన్నవాళ్లలో కాంగ్రెస్, డి.ఎమ్.కె. పార్టీల ప్రముఖ రాజకీయ నాయకులున్నారు. ఇంకా ప్రభుత్వాధికారులు, లాబీయింగ్ నడిపిన నీరా రాడియా, ప్రముఖ జర్నలిస్టులు ఇంకా ఛోటా మోటా దళారీలు ఆ స్థాయిల్లో వాటాలు పొందారు.

## 2జీ స్పెక్ట్రమ్ ప్రత్యేకత

2జీ స్పెక్ట్రమ్‌కు ప్రత్యేకతలు, ప్రయోజనాలున్నాయి, ఇది డిజిటల్ క్వాలిటీ. దీని ద్వారా ఫోన్ సంభాషణలు డిజిటల్‌గా ఎన్‌క్రిప్ట్ అవుతాయి. దీనిలో మొబైల్ సేవలు విస్తారంగా వ్యాపిస్తాయి. ఎస్.ఎం.ఎస్‌లు పంపడం దీనితోనే మొదలైంది, 6.2 మెగాహెడ్జ్(ఎం.హెచ్.జెడ్) బ్యాండ్‌విడ్త్ వుంటే సర్వీసులు ప్రారంభించవచ్చు. బ్యాండ్‌విడ్త్ బట్టి సర్వీస్ ప్రొవైడర్లు, మొబైల్ కనెక్షన్లు, ఇంటర్నెట్ కనెక్షన్లు ఇవ్వవచ్చు. వ్యాపార విస్తరణకు ఇది అతి కీలక విషయంగా మారిపోయింది. ప్రజల జీవన విధానంపై మొబైల్ సర్వీస్ ఎంతగా ప్రభావం చూపుతుందో, ఆ రంగంలో వ్యాపారం లక్షల కోట్లలో ఎలా విస్తరించిందో అర్థం చేసుకొని ఇటువంటి కుంభకోణాల్ని దేశ రక్షణ, ప్రజల భవిష్యత్తులను దృష్టిలో వుంచుకొని లోతుగా అర్థం చేసుకోవాలి.

" ప్రభుత్వ ఖజానాను పట్టపగలే బాహటంగా కొల్లగొట్టినా ప్రభుత్వం పట్టించుకోదా" అని కాగ్ ( కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సి.ఎ.జి) నిర్మొహమాటంగా, బాహాటంగా ప్రశ్నించింది. కాగ్ అనేక సంచలనాత్మక వాఖ్యలు, విమర్శలు, ఆరోపణలు చేసింది. 2007లో కూడా టెలికాం విషయంలో ప్రధాని బాధ్యతను చూపలేదనే విషయానికి ఈ ఆరోపణ బలం చేకూర్చింది. ఎ. రాజాను, టెలికాంశాఖ (డి.ఒ.టి.) ని తప్పుపట్టింది. "2003 అక్టోబర్‌లో కేబినేట్ ఆమోదించిన లైసెన్సింగ్ విధానాన్ని డి.ఒ.టి. అమలు చేయలేదు. టెలికాం కమీషన్‌ను సంప్రదించలేదు. ఆర్థిక శాఖను పట్టించుకోలేదు. ప్రధాని సలహాను వినలేదు. మంత్రుల బృందానికి నివేదించాలన్న న్యాయ, ఆర్థిక శాఖల సలహాలను పెడచెవిన పెట్టింది. దరఖాస్తు చేసుకునే తేదీని ఏకపక్షంగా ముందుకు జరిపింది. అనర్హులకు గంపగుత్తగా లైసెన్సులను ఇచ్చింది. ప్రభుత్వ విధానాలను నిస్సిగ్గుగా తుంగలో తొక్కి పారదర్శకతకు చెల్లు చీటి ఇచ్చారు." అని కాగ్ తన నివేదికలో స్పష్టం చేసింది.

ఇంత జరిగినా ప్రధాని, ప్రభుత్వం పట్టించుకున్న ధాఖలాలు లేవు. గతంలోనే సి.పి.ఐ(ఎం), మాట్లాడినా సుబ్రహ్మణ్యస్వామి 2008 నవంబర్ నుండి ప్రధాని కార్యాలయానికి 5 లేఖలు రాసినా సమాధానం లేదు. సుప్రీంకోర్టు కల్పించుకొందని ప్రధానికి అఫిడవిట్ ప్రవేశపెట్టాలని చెప్పింది. దానికి మన సి.ఇ.ఒ. ప్రధాని తప్పులకు దొరకని విధంగా బ్యూరాక్రాట్స్ అనుసరించే దస్తావేజుల రూపకల్పనతో కోర్టుకు సమాధానం చెప్పి తప్పుకోజూస్తున్నాడు. రాజాను మంత్రి పదవి నుండి తొలగించి, సి.బి.ఐ. విచారణ జరిపించి తూతూ మంత్రం చేసి పాలక యు.పి.ఎ. తప్పుకోవాలని చూస్తుంది. ఇంకా ప్రధానమంత్రి మర్యాదస్తుడని, నీతిమంతుడని, మంచివాడని, గౌరవనీయుడని బురఖా చూయించి అవినీతి ఆరోపణలను పక్కనబెట్టాలని కాంగ్రెస్ విశ్వప్రయత్నం చేస్తుంది. ప్రధానికి ఉండాల్సిన చొరవ, బాధ్యత, సామర్థ్యంల గురించి ప్రశ్నలకు వారినుండి ఏ సమాధానం లేదు.

కాంగ్రెస్ పార్టీ ఫండ్ పేరుతో కాంగ్రెస్ అధిష్టానం వేలకోట్ల రూపాయలు వసూలు చేయడం, టెలికాం స్కామ్‌లో కాంగ్రెస్‌కు కమీషన్ అంది 2009 ఎన్నికల్లో ఖర్చుచేయడం, టాటా, అంబానీ సంస్థలకు వెన్నుదన్నుగా నిలవడం పెద్ద చర్చలుగా సాగి నిజాలుగా ప్రజల మధ్య చర్చల్లో నిర్ధారణ అవుతున్నాయి.

ఎ.రాజా మీద ఆరోపణలున్నాగాని కేంద్రమంత్రి వర్గంలోకి తీసుకోవడం, ఆ శాఖలోనే ఆయనపై అవినీతి ఆరోపణలున్నాయని తెలిసీ, మరల అదే శాఖను ఎలా ఇచ్చారు. అవినీతిని ప్రశ్నించడం, విచారణ జరపడం, వ్యతిరేకతను వెలిబుచ్చడం, మంత్రివర్గంలో చర్చించడం జరగలేదు. ఇదంతా ఎందుకో ఏమిటో అందరికి స్పష్టమే. కార్పోరేట్ సంస్థలకు, రాజకీయనాయకులకు, ప్రభుత్వాధికారులకు మధ్య బలమైన సంబంధాలున్నాయనడానికి టెలికాం కుంభకోణం ఒక నమూనా ఉదాహరణ.

1960 దశకంలో (1957-66ల మధ్య) కేంద్రం పరిశ్రమలకు ఇచ్చిన లైసెన్స్‌లలో 20శాతం బిర్లా గ్రూపు సంస్థలకే కేటాయించారు. 1980 దశకం తర్వాత అంబానీ గ్రూప్ (రిలయెన్స్) సంస్థలకు అత్యధిక సంఖ్యలో లైసెన్స్‌లు ఇచ్చారు. ఈ లైసెన్స్‌ల విధానంలో మార్పులు వచ్చినా పారదర్శకత లేని పాలకవర్గాలు పరోక్ష పద్ధతుల్లో వారికే లైసెన్స్‌లు అందేలా గుడుపుఠాణిలు చేస్తూ కుంభకోణాలకు పాల్పడుతున్నారు.

నెహ్రూ పంచవర్ష ప్రణాళికలు ప్రవేశపెట్టి భారీపరిశ్రమలను పెట్టేలా ప్రోత్సహించి ప్రజల డబ్బు వారికి చేరేలా కుట్రలు చేసాడు. ఇందిరాగాంధీ హయంలో బ్యాంకులను జాతీయంచేసి వారి లాభాలు ఇబ్బడి ముబ్బడిగా పెరిగేలా సహకరించింది. రాజీవ్ హయంలో పబ్లిక్ సెక్టార్‌ను ప్రైవేటువరం చేసి బడా పెట్టుబడిదారులకు బదిలీచేశాడు. రిలయెన్స్ సంస్థలు విపరీతంగా ఆస్థులు పోగేసుకున్న కాలంకూడా ఇదే. ఇప్పుడు సోనియా హయంలో ఆ సేవలోనే పూర్తిగా తరించి, వారి ఆస్థులకు, కోరికలకు అండగా నిలిచి, కాపలా కాస్తుంది మన ప్రభుత్వం. కాంగ్రెస్ పోయి బి.జె.పి. వచ్చినా మరొకరు వచ్చినా జరుగుతున్న చరిత్ర ఇదే. స్వతంత్రం ఎవరికి వచ్చిందో స్పష్టంగానే అర్థమవుతుంది.

ఇక కుంభకోణాల చిట్టా తిరిగేస్తే బోఫోర్స్ కుంభకోణం, రాజకీయంగా బాగా పేరుమోగింది. 45 రోజులు పార్లమెంటును ప్రతిపక్షాలు స్థంబింపజేసి జె.పి.సి. విచారణకు ఒప్పించాయి. 'మిస్టర్ క్లీన్' రాజీవ్ అవినీతిపరుడుగా ప్రజల్లో విస్తృతంగా ప్రచారం కావడంతో తర్వాత జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలయ్యింది.

1992లో 3,500 కోట్ల రూపాయలు హర్షద్ మోహతా కుంభకోణం విషయంలో 18రోజులు, తర్వాత కేతన్‌పరేఖ్ కుంభకోణం విషయంలో 14 రోజులు లోకసభనే స్తంబింపజేసి జె.పి.సి. విచారణను జరిపించిన ప్రతిపక్షాలు ప్రభుత్వాల అవినీతి బయటపెట్టాయి. మన్మోహన్‌సింగ్, యశ్వంత్‌సిన్హా లాంటి కేంద్ర ఆర్థికమంత్రులను పిలిచి విచారించాయి. జె.పి.సి. కి ప్రధానితో పాటు ఉన్నతాధికారులను, మంత్రులను విచారించే అధికారం ఉంది. అందుకే ప్రతిపక్షాలు జె.పి.సి. విచారణకు పట్టుబడుతున్నాయిప్పుడు.

2009 ప్రారంభంలో బయల్పడిన 7వేల కోట్ల రూపాయల సత్యం స్కాం చాలాపెద్దది. అమెరికాలో పెద్ద కుంభకోణంగా పేరుపడిన ఎన్‌రాన్ కుంభకోణంతో పోల్చిన ఈ కుంభకోణాన్ని సి.బి.ఐ. ఎంక్వయిరీ పేరుతో నీరుగారుస్తున్నారు. క్రికెట్ చరిత్రలోని ఐ.పి.ఎల్. కుంభకోణంలో శశీథరూర్ ఉదంతం, 2010లో కామన్‌వెల్త్ గేమ్స్ కుంభకోణంలో వేలకోట్ల రూపాయల అవినీతి చేసిన కల్మాడీ రాజీనామా, 2010లోనే మహరాష్ట్ర–ముంబాయిలో ఆదర్శ్ హౌజింగ్ సొసైటీ కుంభకోణం చేసిన ముఖ్యమంత్రి అశోక్ చవాన్ రాజీనామా, 2010లోనే కార్పోరేట్ సంస్థలనుండి భారీగా లంచాలు తీసుకున్న ప్రభుత్వ బ్యాంకు అధికారుల (24మంది) కుంభకోణం, రోడ్డు రవాణా, హైవే శాఖల మంత్రి కమలనాథ్ చేసిన కోట్ల రూపాయల కుంభకోణం. ఇలా చిట్టా తీస్తే లెక్కలేనన్ని కుంభకోణాలు జరుగుతున్నాయి.

ఈ 2జి కుంభకోణంలో 140 సంభాషణలు వెలుగుజూసాయి. సి.బి.ఐ. దగ్గర ఇంకా 5 వేల సంభాషణలు ఉన్నాయి. అనేక డాక్యుమెంటరీ సాక్ష్యాలున్నాయి. సుప్రీంకోర్టు ఈ స్కాం విషయంలో హెచ్చరించాక మార్చి 2011 నాటికి విచారణ పూర్తిచేసి నివేదిక యిస్తానని ప్రకటించింది. సి.బి.ఐ పూర్తిగా అధికార పార్టీ చెప్పుచేతల్లో నడుస్తుంది. ఏ విచారణా న్యాయబద్ధంగా, సంపూర్ణంగా జరగడం లేదు. చాలా విచారణలు మధ్యలోనే నీరుగారి పోతున్నాయి. సి.బి.ఐ. మీద ప్రజలకు విశ్వాసం పోయింది. సెంట్రల్ విజిలెన్స్ కమిటీ (సి.వి.సి.) పరిస్థితి కూడా దీనికి భిన్నంగా లేదు. దాని కమీషనర్ పైన కేరళలో అనేక అవినీతి ఆరోపణలున్నాయి. టెలికాంలో ఈ లైసెన్స్‌ల అమ్మకాన్ని పూర్తిగా సమర్థిస్తున్నాడు. అప్పట్లో టెలికాంకు కార్యదర్శిగా కూడా పనిచేసాడు. అవినీతి చరిత్ర తెలిసి కూడా సి.వి.సి. కమీషనర్‌గా ఎలా నియమించారని సుప్రీంకోర్టు ప్రధానిని ప్రశ్నించింది. దానికి గానీ, అవినీతి రాజా మళ్లీ అదే శాఖ మంత్రి ఎలా అయ్యాడనేదానికి గాని ప్రధాని దగ్గర, ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. వారి అవినీతిలో వీరు భాగమేననే సత్యం తప్ప మరొకటి ఏమి ఉంటుంది.

యు.ఎన్.ఒ. చేపట్టిన మానవాభివృద్ధి నివేదికలో భారత్‌కు 119వ స్థానం దక్కింది. కుంభకోణాల్లో మాత్రం ముందే ఉంది. కాగ్, సుప్రీంకోర్టు ఆయా సందర్భాల్లో బయటపెట్టిన విషయాల నుండే ప్రభుత్వ పనితీరు, దానివర్గ స్వభావం బయటపడుతున్నాయి. సి.బి.ఐ. ఎంక్వయిరీలతోను, మంత్రుల రాజీనామాలతోను, జె.పి.సి.ల విచారణలతోను కుంభకోణాలు జరుగుతున్నా ప్రభుత్వాధికారులపై తీసుకున్న చర్యలు స్వల్పం. ప్రభుత్వాల మీద ఎటువంటి ప్రభావం చూపని పార్లమెంటు చర్చలు, ఎన్నికల విధానం అంతా నిరర్థక వ్యవహారంగా తేలిపోయింది. ఇంత గొడవ జరిగినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టులేదు. లైసెన్స్‌లు రద్దు చేసింది లేదు. లక్షల కోట్ల రూపాయలను తిరిగి రాబట్టినది లేదు. చివరికి మూల కారణాల్ని కనుగొన్నది, కార్పోరేట్ శక్తుల్ని కోర్టుకీడ్చింది లేదు. అందుకే కుంభకోణాలు సాధారణంగా మారాయి. చర్చలు, విచారణ కమిటీలు, కమీషన్‌లు చేసే విచారణలు ఫార్స్‌గా మారాయి. పారదర్శకత, ప్రజాస్వామిక వ్యవస్థల గురించి గొప్పలు చెప్పే కాంగ్రెస్ అధిష్టానానికి గాని, ప్రతిపక్షాలకు గాని వాటిని పాటించాలన్న నిజాయితీ లేదన్నది నిజం. కర్నాటకలో బి.జె.పి., పశ్చిమబెంగాల్, కేరళలలో సి.పి.ఎమ్ కూడా చేస్తున్న కుంభకోణాలెన్నో వెలుగు చూస్తున్నాయి. ప్రాంతీయ పార్టీల పరిస్థితి దీనికి భిన్నంగా ఏమి లేదు. అందరూ దొంగలే. ప్రజల్ని పీల్చి పిప్పి చేయడంలో వీరంతా మిత్రకూటమిగా పనిచేస్తున్నారు.

వివిధ పార్టీలకు చెందిన 80 మంది ఎం.పి.లు రాష్ట్రపతిని

⇨

# 'గ్రీన్‌హంట్' ప్రజలపై ప్రభుత్వం తలపెట్టిన యుద్ధం

# ప్రజా యుద్ధం ద్వారా దాన్ని ఓడిద్దాం!

విప్లవోద్యమాన్ని అణచివేసే దీర్ఘకాలిక పథకంతో సైనిక హెడ్‌క్వార్టర్సు, ఎయిర్ బేస్‌ల నిర్మాణం వేగంగా జరిగిపోతున్నాయి. ఇది మావోయిస్టులపై యుద్ధంగా చెపుతున్నా వాస్తవంలో జరుగుతున్నది ప్రజలపై యుద్ధం. మధ్య భారతంలోకి వచ్చిన 70 వేల సాయుధ బలగాలతో కలుపుకుని మొత్తం లక్షకు పైగా అర్ధ సైనిక బలగాలు వివిధ రాష్ట్రాల్లో అనేక రకాల పేర్లతో ఆపరేషన్స్‌లో పాల్గొంటున్నాయి.

భారతదేశంలోని 60 శాతం భూభాగంలో 187 జిల్లాల్లో విస్తరించి ఉన్న 9 కోట్ల ఆదివాసీ ప్రజలతో సహా, ఆ ప్రాంతాల్లో పీడిత ప్రజలను లక్ష్యంగా పెట్టుకొని ఈ దాడి జరుగుతుంది. ఇది పాలకవర్గాల వ్యూహాత్మక పథకంలో భాగంగా చేస్తున్న యుద్ధం. ముఖ్యంగా బలగాల్ని నాలుగు రాష్ట్రాల్లోని ఎనిమిది జిల్లాల్లో కేంద్రీకరించి, నిర్మూలించే ఎత్తుగడలను నిర్దిష్టంగా అమలు చేస్తున్నారు. ఆదివాసీల, పీడిత ప్రజల ప్రతిఘటన నుండి బహుళజాతి కంపెనీలకు పూర్తి రక్షణ కల్పించడం కోసం ప్రజలపై యుద్ధాన్ని తీవ్రతరం చేసారు. రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు, 5వ షెడ్యూలు, సుప్రీంకోర్టు తీర్పులు ఆదివాసుల హక్కులను ఉద్దేశించి చేసినవే. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కి ఆదివాసీలనే నిర్మూలించే పనికి పాలకులు కంకణం కట్టుకున్నారు. రాజ్యాంగం ప్రజల స్వయం నిర్ణయాధికార హక్కును గుర్తించి ప్రణాళికలు రూపొందించింది. మిలిటరీ దళాలతో ఇప్పుడు అభివృద్ధిని అందిస్తామనడంలో నిజం లేదు. ఈ దాడి వెనుక అసలు ఉద్దేశం అన్ని రకాల హక్కులనూ, అసమ్మతినీ, ప్రతిఘటనా పోరాటాలను అణచివేసి ఇక్కడి ప్రకృతి వనరులను, ఖనిజ సంపదను దోచుకోవడమే. రాజ్యాంగం కల్పించిన హక్కులు కాగితాలకే పరిమితం అని రాజ్యం తన దాడుల ద్వారా మరోసారి రుజువు చేస్తున్నది.

మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పాలనాశూన్యత (ప్రభుత్వం లేకుండా పోవడం)ను నివారించి, ప్రభుత్వం పని చేసేలా చేయడానికి ఈ గ్రీన్‌హంట్ నిర్వహిస్తున్నట్లు చిదంబరం చెబుతున్నదానిలో వాస్తవం లేదు. ఆదివాసీ ఆవాసాలపై దాడులు, అరెస్టులు, అక్రమ కేసులు, జైలులో నిర్బంధించడం, అత్యాచారాలు, హత్యలు నిరాటకంగా కొనసాగుతూనే వున్నాయి. చిదంబరం చెప్పే పాలన దేశ విదేశీ పెట్టుబడిదారుల ఆకాంక్షలను నెరవేర్చడానికే తప్ప దేశ భద్రత కోసం కాదు. నిజంగా దేశ భద్రత గురించే ఆలోచిస్తే ముందుగా మైనింగ్ మాఫియా, కలప మాఫియాలను ఎదుర్కోవడానికి ప్రభుత్వం బలగాలను పంపాలి. సల్వాజుడుం లాంటి ప్రమాదకర ప్రైవేటు సైన్యాల్ని రద్దు చేయాలి.

శత్రువు చేస్తున్న బహుముఖ దాడి అత్యంత ప్రతీఘాతుకం, క్రూరం, మోసపూరితం, నిశ్చయాత్మకం. ఈ భారీ సైనిక దాడి లక్ష్యం విప్లవోద్యమాన్ని సమూలంగా నిర్మూలించడం. దేశవ్యాపిత స్వభావంతో, దీర్ఘకాలిక వ్యూహంతో కేంద్రీకృత విధానాన్ని కలిగి బలమైన సమన్వయంతో కొనసాగుతున్నది. దీనికి మిలటరీ అధికారుల సలహాలు, సమన్వయంతో పాటు వైమానిక దళాల సంపూర్ణ సహకారం ఉంది. కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాల సమన్వయంతో దాడులు చేస్తూ మరోవైపు పోలీసు శాఖతో అన్ని ప్రభుత్వ శాఖలను అనుసంధానించి ప్రజలపై పట్టును సాధించడానికి సంక్షేమ కార్యక్రమాల పేరుతో ప్రజల్ని లోబరుచుకుని ఉద్యమాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారు.

ప్రపంచ ఆర్థిక సంక్షోభం తీవ్రంగా కొనసాగుతూ మాంద్యం నుండి బయటపడడానికి పెట్టుబడి తన దాడిని తీవ్రం చేస్తోంది. ప్రపంచీకరణ

---

⇨

కలిపి జె.పి.సి. విచారణకు ప్రభుత్వాన్ని ఒప్పించాలన్న డిమాండ్‌కు స్పందనలేదు. జె.పి.సి. వేస్తే ప్రభుత్వం కూలిపోతుందని కాంగ్రెస్‌కు స్పష్టంగా తెలుసు.

ఎన్.డి.ఎ. ప్రభుత్వ హయంనుండి గత 10 సం॥లలో బయట పడిన దేశంలోని భారీ స్కాంలు, నూతన ఆర్థిక విధానాల ఫలితంగా చేతులు మారిన ప్రజల ఆస్థులు, ప్రభుత్వరంగ ఆస్థులు, సహజ వనరులు లోతుగా పరిశీలిస్తే వ్యవస్థీకృతమైన దోపిడీ పీడనలను సమూలంగా నిర్మూలించకుండా ఈ కుంభకోణాలను ఆపలేమన్నది స్పష్టమే. పార్లమెంటరీ విధానాలు పరిష్కారం కాదని 6 దశాబ్దాల 'స్వతంత్ర' భారత చరిత్ర, 100 సం॥ల ప్రపంచ విప్లవచరిత్ర రుజువు చేసాయి. ఈ వ్యవస్థను కూకటివేళ్లతో పెకలించి దోపిడీ పీడనలు లేని నూతన ప్రజాస్వామిక భారతాన్ని నిర్మించాలి. అందుకు దీర్ఘకాల ప్రజాయుద్ధమే పరిష్కారం. అప్పుడు సామ్రాజ్యవాదం, కార్పోరేట్ సంస్థలు, దళారీ బడాపెట్టుబడులు, దళారీ రాజకీయ నాయకులు, నిరంకుశ ప్రభుత్వాధికారులు, కార్పోరేట్ లాబీయిస్టులు (అనధికార ప్రతినిధులు) పత్రికాస్టార్‌లు ఇలా ఉండరు. వీరిమధ్య కుట్రలు జరిగి దోపిడీ పీడన కొనసాగడం ఉండదు. కుంభకోణాలన్నీ ప్రజల ముందు బట్టబయలు కావాలి. ప్రజల్లోకి వెళ్లాలి. ప్రతిపక్షాలకు ఆ ధైర్యంలేదు. విప్లవోద్యమం ఆ పనిచేసి తీరుతుంది. ○

విధానాలు చేస్తున్న విధ్వంసానికి తోడు భారతదేశంలోని అర్ధ వలస, అర్ధ భూస్వామ్య వ్యవస్థ సామ్రాజ్యవాదానికి దాసోహం అంటూ దేశ సంపదను దోచిపెడుతోంది. రెండవసారి అధికారంలోకి వచ్చిన యు.పి.ఎ. ప్రభుత్వం రెండవ దశ సంస్కరణల వేగాన్ని పెంచింది. ప్రభుత్వ రంగం నుండి పెట్టుబడులు ఉపసంహరిస్తున్నది. రూపాయిని పూర్తిగా కన్వర్టబులిటీగా మార్చుతోంది. బీమా సంస్థల్లో 70 శాతం ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానిస్తోంది. రిటైల్ వ్యాపారం, విద్యా రంగాలను ప్రైవేటుపరం చేస్తోంది. అణు ఒప్పందం, అణు పరిహార బిల్లులతో భారతదేశాన్ని అణు కుంపట్ల ప్రమాదంలోకి నెట్టివేసింది. వందల ప్రత్యేక ఆర్థిక మండలాలు (ఎస్.ఇ.జడ్.లు) ఖనిజ సంపదను కొల్లగొడుతూ కోట్ల మంది ప్రజలను నిర్వాసితులను చేస్తున్నారు. కొన్ని ఆదివాసీ తెగలు ఈ విధానాల వలన పూర్తిగా అంతరించి పోతున్నాయి. ఎగుమతులు, ఐ.టి. మున్నగు రంగాలపై ప్రభావం చూపి కోట్లాది ప్రజలు నిరుద్యోగులు అవుతున్నారు. వీటికి తోడు నిత్యావసర ధరలు గతంకన్నా అనేక రెట్లు పెరిగాయి. మధ్యతరగతి బతుకు కూడా కష్టమయిపోతోంది. దారిద్ర్యరేఖకు దిగువన జీవించేవారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ఈ సంక్షోభం కార్మికులను, రైతులను ఐక్యం చేయడమే కాకుండా పెటీబూర్జువా శక్తులైన విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, లాయర్లు, డాక్టర్లను, దళిత, మైనారిటీ తదితర అన్ని సెక్షన్లనూ, మహిళలను ఐక్యం చేస్తున్నది. మిలిటెంట్ పోరాటాలు చేయాల్సిన పరిస్థితుల్లోకి నెడుతోంది. నేటి ఈ పరిస్థితులు విప్లవ పురోగమనానికి ఎంతో అనుకూలంగా వున్నాయి.

సైన్యం అవసరం లేదంటూనే సైనిక దాడికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నది. భారత సైన్యపు మధ్య కమాండ్ రాయపూర్‌లో సబ్ ఏరియా కమాండ్‌ను ఏర్పరిచింది. మొత్తం ఛత్తీస్‌గఢ్‌లో రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన 16 బెటాలియన్లను ముఖ్యంగా డీకేలోని మాడ్‌పై మోహరించడానికి ప్రయత్నిస్తున్నది. 2010 జూలై 14న జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం నాలుగు రాష్ట్రాల్లో యూనిఫైడ్ కమాండ్స్ నిర్మాణం చేయాలని నిర్ణయించింది. రిటైర్ మేజర్ జనరల్‌ను సలహాదారుగా నియమించారు. వాయుసేనకు చెందిన హెలికాప్టర్లు వినియోగించాలని నిర్ణయించారు. కొత్తగా 75 వేల మందిని రిక్రూట్ చేసుకోవాలనీ, కొత్త బెటాలియన్లు తయారు చేయాలని నిర్ణయించారు. కొత్తగా 400 ఫోర్టిఫైడ్ పోలీస్ స్టేషన్లు నిర్మించాలని నిర్ణయించారు. ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే కొత్తగా 80 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేస్తారు. మెజారిటీ మాడ్‌లో ఏర్పాటు చేయాలనుకున్నారు.

దేశంలోని 34 జిల్లాల్లో 13 వేల 742 కోట్ల రూపాయలతో కేంద్ర ప్రభుత్వం నాయకత్వంలో ప్లానింగ్ కమీషన్ మార్గ దర్శకత్వంలో ఏకీకృత అభివృద్ధి పథకం పేరుతో అభివృద్ధి పథకాలను పెద్ద ఎత్తున చేపడుతున్నారు. రోడ్లు, ఆసుపత్రులు ప్రధానంగా నిర్మిస్తారు. విద్యుదీకరణ చేపడతారు. బస్తర్‌లో 50 వేల మందికి ఉపాధి కల్పించే పథకాలు రూపొందించారు. అంటే లక్షల్లో ప్రజలను నిర్వాసితుల్ని చేస్తారని మనం గుర్తుంచుకోవాలి. లక్షల కోట్ల రూపాయల విలువజేసే ఖనిజ సంపదను, అటవీ సంపదను ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, ఒడిషా, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర రాష్ట్రాల నుండి బలవంతంగా తరలించేందుకు పథకాలు వేసి అమలు చేస్తున్నారు. జిందాల్, మిట్టల్, టాటా, ఎస్సార్, పోస్కో వేదాంతలతో పాటు దుబాయ్ కంపెనీలు భారత దళారీ పాలకుల అండతో లాభాల పంట పండించుకుంటున్నాయి.

"నీటిని తోడి చేపల్ని పట్టినట్లు మావోయిస్టులను పడతామని" ప్రభుత్వం అంటున్నది. గ్రీన్‌హంట్ దాడి ఆదివాసీ ప్రజలపై దాడి, పీడిత ప్రజల జీవించే హక్కుపై దాడి. ప్రజలపై యుద్ధాన్ని ప్రపంచ వ్యాపితంగా విప్లవ ప్రజలు, అన్ని సెక్షన్ల ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. గ్రీన్‌హంట్‌ను, ప్రజలపై యుద్ధాన్ని నిలిపివేయాలని దేశ విదేశాల నుండి ప్రగతిశీల శక్తులు ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తున్నాయి. ఈ నిరసనను మీడియా కూడా అప్పుడప్పుడు ప్రచారం చేస్తూనే వుంది. ఆదివాసులను వేటాడేందుకే ఆపరేషన్ గ్రీన్‌హంట్ అంటూ మేధావులు మాట్లాడుతున్నారు. ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌లతో సహా అనేక రాష్ట్రాలలో గ్రామాలను బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారు. శత్రు దాడుల వలన ప్రజల వలసలు బాగా పెరిగిపోయాయి. పాలనా యంత్రాంగం, న్యాయశాఖలు పక్షపాత వైఖరితో పోరాడే ప్రజలపై అణచివేతను అమలు చేస్తున్నాయి. అందువలన ప్రజలు ప్రతిఘటించక తప్పడం లేదు. ప్రాణరక్షణ స్వీయ రక్షణ కోసం, భద్రత కోసం ప్రజలు పోరాడుతున్నారు. ఆదివాసులకు తిరగబడడం తప్పనిసరై పోయింది.

ఆపరేషన్ గ్రీన్‌హంట్ కొనసాగుతుందని లాంగ్‌కుమేర్, కల్లూరి, విశ్వరంజన్ (డి.జి.పి.–ఛత్తీస్‌గఢ్)లు ప్రకటిస్తే, అలాంటిదేమీ లేదని చిదంబరం నిస్సిగ్గుగా అబద్ధాలాడాడు. గ్రీన్‌హంట్ ఎంత భయంకరం, దుర్మార్గం అంటే ప్రజలు గ్రామాల్లో ప్రశాంతంగా జీవించలేని పరిస్థితి. ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు, భవిష్యత్‌కు భద్రతలేని పరిస్థితి. కార్పెట్ సెక్యూరిటీ, బేస్ క్యాంపుల నిర్మాణం, ప్రత్యేక శిక్షణా స్కూళ్ల నిర్మాణం, జంగల్ వార్‌ఫేర్ స్కూళ్ల నిర్మాణం పెంచుతున్నారు. ప్రతీ రాష్ట్రంలో పోలీసు బడ్జెట్ భారీగా పెరిగింది. డిఫెన్స్ అంతర్గత భద్రత కోసం వేల కోట్ల రూపాయల కేటాయింపు, అభివృద్ధి పేరుతో ప్రత్యేక ప్యాకేజీలు అన్నీ ప్రభుత్వ దుష్టతలంపుతో మావోయిస్టు విప్లవోద్యమాన్ని అణచివేయడానికే. ఉద్యమం బలంగా వున్న ఛత్తీస్‌గఢ్, ఝార్ఖండ్, బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిషా, మహారాష్ట్ర, ఉత్తరాంధ్ర, ఉత్తర తెలంగాణా లాంటి చోట్ల మాపింగ్ ఆఫ్ క్యాంపెయిన్స్ (సర్వం విధ్వంసం), ఎవరినైనా చంపడం, అరెస్టు చేయడం, మాయం చేయడంతో పాటు ఆస్తుల ధ్వంసం, ఇల్లు, పంటల లూటీ, అత్యాచారాలు చేయడం దీని లక్ష్యం. ఇదంతా ఫాసిస్టు పాలన తప్ప మరొకటికాదు.

ఉదాహరణకు జూన్ 12న ఝార్ఖండ్ రాష్ట్రం పోర్వాట్ అడవిలో సి.పి.ఐ.(మావోయిస్టు) నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా శిబిరంపై కేంద్ర, రాష్ట్ర బలగాలు వేల సంఖ్యలో (రెజిమెంటుకు సమాన స్థాయి బలగాలు) దాడి చేసాయి. కోబ్రా, బి.ఎస్.ఎఫ్.లతో పాటు ఝార్ఖండ్ ఎస్.టి.ఎఫ్.బలగాలు మూడు వైమానిక సేన హెలికాప్టర్లు వినియోగించి చేసిన భారీ దాడి. అలాగే సెప్టెంబర్ 25-27 తేదీల్లో సరండా అటవీ ప్రాంతంలో భారీ దాడులు జరిగాయి. ఇవి యుద్ధ చర్యలు కాదా? పిడికెడు మంది దోపిడీదార్ల కోసం ప్రజలపై, విప్లవ పార్టీపై ఈ స్థాయిలో జరిగిన యుద్ధం ఏం తెలియజేస్తుంది? ఒడిషా రాష్ట్రం కోరాపుట్ జిల్లాలో ఇటీవల చేసిన దాడి, అనేక సందర్భాలలో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలలో చేస్తున్న దాడులు యుద్ధ చర్యలు కాదా! ప్రజల్ని నష్టపరుస్తూ, కష్టపెడుతూ భయభీతావహ వాతావరణాన్ని ఎందుకు సృష్టిస్తున్నట్లు. ఈ దాడుల్లో ప్రజలు కష్టనష్టాలకోర్చి తమ అస్తిత్వం కోసం పెనుగులాడుతున్నారు. ప్రజలకు అండగా మావోయిస్టు పార్టీ లేకుంటే ఏం జరిగి వుండేదో, పాలకవర్గాల కుటిల ఎత్తుగడలు ఎలా అమలు జరిగేవో ఊహించడం పెద్ద కష్టంకాదు.

2005లో ఛత్తీస్‌గఢ్‌లో విప్లవ ప్రతీఘాతుక సల్వాజుడుంలో భాగంగా వేలాది మంది ఎస్.పి.ఓ.లను స్థానిక ఆదివాసీల నుండి రిక్రూట్ చేసుకుని తమ స్వంత ప్రజలపైకే ఉసిగొల్పుతున్నారు. ఇప్పుడు కేంద్ర పథకంలో భాగంగానే అన్ని రాష్ట్రాల్లో వేలాది మందిని సైనిక రిక్రూట్ పేరుతో చేర్చుకుని నక్సల్స్ వ్యతిరేక కార్యకలాపాల నిర్వహణకు, విప్లవోద్యమ అణచివేతకు కృషి చేస్తున్నారు.

ఇది రాజకీయంగా అన్యాయమైన యుద్ధం. న్యాయబద్ధమైన ఉద్యమాన్ని అణచివేయాలని చేస్తున్న దుర్మార్గమైన యుద్ధం. ప్రభుత్వం కొనసాగించే యుద్ధానికి ఒక స్పష్టమైన రాజకీయ లక్ష్యం వుంది. ప్రజలపై సాగే దోపిడీ, పీడనలన్నిటినీ అంతం చేసి ఒక నూతన సమాజాన్ని ఏర్పరచే లక్ష్యంతో మావోయిస్టులు పోరాడుతున్నారు. ఈ రెండూ పరస్పరం భిన్నమైనవి. వ్యతిరేకమైనవి. ప్రజలది విప్లవ యుద్ధం. ప్రభుత్వం చేసేది ప్రతిఘాతుక విప్లవం. ప్రతిఘాతుక విప్లవాలు చరిత్రలో ఓడిపోయాయి. గ్రీన్‌హంట్ చరిత్ర కూడా అలాగే ముగుస్తుంది.

---

*(.......43వ పేజీ తరువాయి)*

పెట్టటమేనని అమెరికా భయపడుతున్నది. ప్రజల జీవన స్థితిగతులు దుర్భరంగా మారాయి. మౌలిక వసతులు, విద్యుత్, తాగునీరు లభించటం లేదు. భద్రతా పరిస్థితి గడ్డుగా వుంది. బాగ్దాద్ నగరం లెక్కలేనన్ని రక్షణ(బాంబు పేలుళ్ళకు) గోడలు, చెక్ పాయింట్లతో విభజించబడింది. జూలైలో ఆత్మాహుతి బాంబు దాడులు, పౌరుల మరణాలు పెరిగిపోయాయి. ప్రతిరోజు 15 వరకు మిలిటెంట్ల దాడులు జరుగుతున్నాయిని అమెరికా సైన్యమే చెపుతున్నది.

ఇరాక్‌లో అల్‌ఖైదా మళ్లీ పుంజుకుంటున్నది. జూలై చివరి వారంలో భద్రతా బలగాలను చంపి, మిలిటెంట్లు బాగ్దాద్ నడిబొడ్డున దాడిచేసి, 16 మంది ఇరాకీ భద్రతా బలగాలను చంపి, ఆ సంస్థ జెండాను ఎగురవేశారు. అల్ అరేబియా టెలివిజన్ ఛానల్ భవనాలను పేల్చి వేశారు. బుష్ ప్రభుత్వం ఇరాక్‌పై జరిపిన దాడిలో అల్‌ఖైదా నుంచి విడిపోయిన సహ్వాస్ సున్నీ పోరాటకారుల సహాయంతో అది కొన్ని విజయాలు సాధించింది. ఈ విద్రోహులపై ఇప్పుడు తీవ్రమైన దాడులు జరుగుతున్నాయి. ఇప్పుడు పరిస్థితులు తారుమారవుతున్నాయి. ప్రజల ప్రతిఘటన నానాటికీ తీవ్రమతున్నది. సద్దాంకు అనుచరుడైన ఇజ్జత్ ఇబ్రహీం నాయకత్వంలోని ప్రతిఘటనా బలగాలు అమెరికన్లపై వారి మిత్రులైన కుర్దులు, షియా కూటమిపై నూతన దాడి ప్రారంభించామని ప్రకటించాయి.

ఈ యుద్ధంతో అమెరికా చాలా మూల్యాన్నే చెల్లించుకుంది. ఇరాక్‌ను కొద్ది నెలల్లోనే పట్టుకోగలననే అహంకారంతో జార్జిబుష్ యుద్ధం చేసి అభాసుపాలయ్యాడు. ఆ యుద్ధంలో దిగబడిపోయి వేలాది అమెరికన్ సైనికులు చనిపోయారు. యుద్ధం కోసం వేల కోట్ల డాలర్లు ఖర్చు చేయాల్సి రావడం వల్ల అమెరికన్ ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. ఈ ఊబిలో అమెరికా ఇంకా ఇంకా కూరుకుపోతున్నది. దురాక్రమణలో మొదట చేతులు కలిపిన సామ్రాజ్యవాద మిత్రులు ఒక్కొక్కరే తప్పుకుంటున్నారు. స్వదేశంలో కూడా తీవ్ర నిరసనను ఎదుర్కొంటున్నది. ఇంకొక పక్కన ఆఫ్ఘనిస్తాన్‌లో, పశ్చిమ పాకిస్తాన్‌లో మెడకు ఉచ్చు బిగుసుకుంటున్నది. ఈ కారణాలన్నింటి వల్ల అమెరికా సైన్యాన్ని ఉపసంహరించుకుంటున్నది.

'పాత పుటను తిరగేద్దాం' అని ఒబామా తన ప్రసంగంలో అలవోకగా అన్నాడు. కానీ దురహంకారంతో ఒక దేశాన్ని దురాక్రమించి, ఆ దేశాధ్యక్షుడిని ఉరితీసి, అక్కడి సమాజాన్ని విధ్వంసం చేసిన తర్వాత ఈ దుర్మార్గాన్ని ఆ దేశ ప్రజలు ఎంతమాత్రం మరిచిపోరు. అమెరికా చెబుతున్న పచ్చి అబద్ధాలను ఇరాక్ ప్రజలు ఎప్పటికీ నమ్మరు. అమెరికాకు తప్పకుండా గుణపాఠం చెబుతారు. బలమైన ప్రతిఘటనతో ఇరాక్ నుడి అమెరికాను తరిమివేయాలి. ఏడేళ్లుగా అమెరికా జరుపుతున్న దుర్మార్గాలకు వ్యతిరేకంగా, ఇరాక్ ప్రజలకు మద్దతుగా అంతర్జాతీయ సమాజం పోరాడాలి. అమెరికాను దోషిగా నిలబెట్టి యుద్ధ నేరాలపై విచారణ జరపాలి.

# దండకారణ్యంలో కొనసాగుతున్న గ్రీన్‌హంట్ హత్యలూ, అత్యాచారాలూ

2010, ఆగస్టు 4న దండకారణ్యంలోని దంతెవాడ జిల్లాలో బైలాదిల్లా గనులకు దాదాపు 15 కిలోమీటర్ల దూరంలోని గుమియాపాల్ - కుట్రెం గ్రామాల సమీపంలోని అడవిలో పిఎల్‌జిఏకు చెందిన ఒక కంపెనీతో మూడు, నాలుగు గంటల పాటు భారీ ఎన్‌కౌంటర్ జరిగిందనీ, ఇందులో 5-7 మంది మావోయిస్టులు హతమయ్యారని దంతెవాడ ఎస్పీ కల్లూరి, బస్తర్ ఐజీ లాంగ్‌కుమేర్‌లు పెద్ద ఎత్తున ప్రచారం చేసుకున్నారు. శవాలను నక్సలైట్లు ఎత్తుకుపోయారని ఒక్క శవాన్ని మాత్రం తమ బలగాలు స్వాధీనం చేసుకున్నాయని ప్రకటించారు. ఇది తమకో పెద్ద విజయమని కూడా ప్రకటించుకున్నారు.

వాస్తవానికి సంఘటన జరిగిందని పోలీసులు చెప్పిన ఆ ప్రదేశంలో ఆ సమయంలో పిఎల్‌జిఏ బలగాలేవీ లేవు. బలగాలే లేనప్పుడు మూడు, నాలుగు గంటలు కాల్పులు జరపడమూ, మావోయిస్టులనూ చంపడమూ ఎలా సాధ్యం?

తర్వాతి రోజు కుట్రెం గ్రామస్తులు, ముఖ్యంగా మహిళలు మృతదేహాన్ని తెచ్చుకోవడానికి కిరందూల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, చనిపోయింది మావోయిస్ట్ కాదనీ తమ గ్రామానికి చెందిన సాధారణ పౌరుడైన 23 ఏళ్ల కుంజం జోగా అని ప్రకటించడంతో పోలీసుల కట్టు కథలు బట్టబయలైనాయి.

ఈ ఘటనలో వాస్తవాలు ఏంటంటే ఆగస్టు 4న పోలీసులూ, కోయ కమాండో బలగాలు తమ గ్రీన్‌హంట్‌లో భాగంగా కుట్రెం, గుమియాపాల్, హిరోలి, మడకగూడెం గ్రామాలపై దాడి చేశారు. గత పదిహేను రోజుల్లో ఇది ఈ గ్రామాలపై చేసిన ఐదవ దాడి. కుట్రెంపై దాడి చేసిన సమయానికి కుంజం జోగా వాళ్ల సోదరి ఇంటి నుండి బయటకు వస్తున్నాడు. చూస్తూనే అతనిపై పోలీసులు తూటాలు కురిపించారు. ఆ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన అతన్ని కోయ కమాండోలు కత్తులతో గొంతు కోసి తమ పాశవికతను చాటుకున్నారు. ఈ ఘోర కృత్యానికి కొందరు గ్రామస్తులు ప్రత్యక్ష సాక్షులుగా వుండినారు. జోగాతో పాటు మరొక వ్యక్తిని కూడా పాశవికంగా కొట్టి వెళ్లారు. ఇదీ పోలీసులు సాహసోపేతంగా పిఎల్‌జిఏ కంపెనీతో హోరాహోరీగా పోరాడి ఏడుగురు సాయుధ మావోయిస్టులను చంపిన ఘటన!

తమ 'సాహసోపేత' చర్య తీరుతెన్నులను సంఘటనా స్థలానికి వెళ్లి తెలుసుకోవాలనుకున్న ప్రసార, ప్రచార మాధ్యమాలకు పోలీసులు ఆ అవకాశాన్ని ఇవ్వలేదు.

ఆగస్ట్ 7న పోలీసులు మరోసారి కుట్రెం గ్రామానికి వెళ్లారు. గ్రామంలోని పాఠశాల సమీపంలో ప్రజలందరినీ సమావేశపరిచి ప్రసార, ప్రచార మాధ్యమాల వాళ్లెవరు వచ్చినా నిజాలను చెప్పకూడదనీ, కుంజం జోగా గ్రామంలో కాకుండా అడవిలో జరిగిన ఎన్‌కౌంటర్లోనే చనిపోయాడని చెప్పాలని బెదిరించి వెళ్లిపోయారు.

దండకారణ్యమంతటా ఇటువంటి 'ఎన్‌కౌంటర్లు' ఇప్పుడు చాలా సాధారణం అయిపోయాయి. గుమియాపాల్ పరిసరాల్లోనే ఇటువంటివి సమీప గతంలోనే ఎన్నో సార్లు జరిగాయి. 2009, ఏప్రిల్ 12న మడకగూడెం గ్రామం వద్ద చేసిన బూటకపు ఎన్‌కౌంటర్లో ముగ్గురు సాధారణ ప్రజలు చనిపోయారు. 2009 నవంబర్ 27న హిరోలీ గ్రామ సమీపంలో మడకం మంగు అనే యువకుడిని పోలీసులు హత్యచేశారు. 2010 జనవరి 23న ఇదే కుట్రెం గ్రామంలో నల్గురు సాధారణ ఆదివాసీ యువకులను ఎన్‌కౌంటర్ పేరుతో కాల్చి చంపారు. 2010 మే 16న గుమియపాల్ సమీపంలో వింజామి మల్లా, కుట్రెం సమీపంలో కుంజం అయితు అనే రైతులను కాల్చిచంపారు. ఇవే కాక ఈ గ్రామాలకు చెందిన కొందరు మహిళలను అత్యాచారం చేశారు.

గుమియాపాల్ పంచాయితీ ఉద్యమానికి ఒకానొక బలమైన ప్రాంతం. బైలాదిల్లా గనులకు సమీపంలో వున్న ఈ ప్రాంతంలో ఉద్యమాన్ని దెబ్బతీయడానికి టాటా, ఎస్సార్, ఎన్.ఎం.డి.సి. మైనింగ్ మాఫియా తీవ్రంగా ప్రయత్నించడం సహజమైన విషయమే. ఇందులో భాగమే ఈ బూటకపు ఎన్‌కౌంటర్ల పరంపర.

ఈ ఘటన జరిగిన వారం తిరక్కుండానే ఆగస్టు 11న మరో భారీ ఎన్‌కౌంటర్ కట్టుకథను వినిపించారు. వాస్తవానికి ఈ ఘటనలో కొంట ఏరియాలోని రంగాయి గూడెం కొర్రపాడు గ్రామాల మధ్య కొర్రపాడు గ్రామానికి చెందిన మాడివి పొజ్జా (25), కోవాసి భీమా (26), రంగాయిగూడెం గ్రామానికి చెందిన మాసా (26) అనే సాధారణ రైతులను పట్టుకొని కాల్చిచంపారు. అంతేకాక ఈ గ్రామాల నుండి పదిమంది ప్రజలను పట్టుకెళ్లి చిత్రహింసలు పెట్టారు.

ఇవే కాక ప్రభుత్వం తలపెట్టిన గ్రీన్‌హంట్‌లో భాగంగా ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఆగస్టు వరకూ దండకారణ్యా వ్యాప్తంగా మరెన్నో పాశవిక హత్యలు ఎన్‌కౌంటర్ల పేరుతో జరిగాయి. మరికొన్నింటిని ఎన్‌కౌంటర్లుగా కూడా ప్రకటించలేదు.

*(తరువాయి 29వ పేజీలో.......)*

రెక్టిఫికేషన్ క్యాంపెయిన్‌లో భాగంగా అధ్యయనం కోసం - 12

# పార్టీ ప్రస్తుత విధానానికి సంబంధించిన

**జనవరి 18, 1948**

## 1. పార్టీలో తప్పుడు ధోరణులను ఎదుర్కొనే సమస్య

శత్రువు బలాన్ని అతి అంచనావేయడాన్ని వ్యతిరేకించండి, ఉదాహరణకు: అమెరికా సామ్రాజ్యవాదం అంటే భయం: పోరాటాన్ని కొమింటాంగ్ ప్రాంతాలలోకి తీసుకువెళ్ళడమంటే భయం, దళారీ భూస్వామ్య వ్యవస్థను తుడిచిపెట్టడమంటే భయం, భూస్వాముల భూములను పంచాలంటే భయం, నిరంకుశాధికార పెట్టుబడిని స్వాధీనం చేసుకోవాలంటే భయం, వగైరాలు, ఇవన్నీ కూడా తప్పే. ప్రపంచవ్యాపితంగా సామ్రాజ్యవాదమూ, చైనాలో అభివృద్ధినిరోధక చియాంగ్‌కై షేక్ ముఠా పరిపాలనా, ఇప్పటికే పుచ్చిపోయివున్నాయి. వాటికి భవిష్యత్తే లేదు. వాళ్ళను అసహ్యించుకోవటానికి మనకు సబబైన కారణం వుంది. చైనా ప్రజలయొక్క దేశీ, విదేశీయ శత్రువులందరినీ తప్పనిసరిగా ఓడించగలమన్న నమ్మకం, విశ్వాసం మనకున్నాయి. అయితే ప్రతీ భాగానికి ప్రతీ నిర్దిష్ట పోరాటానికి (సైనిక, రాజకీయ, లేదా సైద్ధాంతిక) వచ్చేసరికి, శత్రువును తేలిగ్గా తీసుకోకూడదు. అందుకు విరుద్ధంగా, మనం గట్టిగానే శత్రువును దృష్టిలో పెట్టుకొని, విజయం సాధించడానికై, సమరంలో మన బలాన్నంతటిని కేంద్రీకరించాలి. వ్యూహాత్మకంగా మొత్తంగా చూసినపుడు, శత్రువును తేలికగా భావించమని మనం సరిగ్గానే సూచిస్తాం. కానీ అదే సమయంలో, ఏ ఒక్కభాగంలోనూ, ఏ ఒక్క నిర్దిష్ట పోరాటంలోనూ శత్రువును ఎన్నడూ తేలికగా తీసికోకూడదు. మొత్తాన్ని దృష్టిలో వుంచుకున్నప్పుడు, మనం గనుక శత్రువు బలాన్ని అతిగా అంచనా వేసి, అతన్ని కూలదోయడానికి, విజయాన్ని సాధించటానికి సాహసించకపోతే, మనం మితవాద అవకాశవాద పొరబాటు చేసిన వాళ్ళమవుతాం. అయితే, ప్రతి భాగానికీ సంబంధించి ప్రతి నిర్దిష్ట సమస్యకు సంబంధించి, మనం జాగ్రత్తగా వుండకపోతే, జాగ్రత్తగా అధ్యయనం చేసి, పోరాట నైపుణ్యాన్ని పరిపూర్ణంగా పెంపొందించుకోకుంటే సమరానికై మన బలాన్నంతా కేంద్రీకరించకపోయిట్లయితే, మనవైపు తిప్పుకోగల మిత్రులందరినీ మనవైపు తిప్పుకోవడానికి శ్రద్ద చూపకపోతే (మధ్యతరగతి రైతులు, చిన్న తరహా స్వతంత్ర వృత్తి కార్మికులు వ్యాపారస్తులు, మధ్యస్త బూర్జువా వర్గం, విద్యార్థులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు సాధారణ మేధావులు, సాధారణ ప్రభుత్వోద్యోగులు, టెక్నోక్రాట్లు, వివేకంగల ఆసాములు) మనం "అతివాద" అవకాశవాద పొరపాటు చేసిన వాళ్ళమవుతాం.

పార్టీలోపల "అతివాద" మితవాద పెడధోరణులను ఎదుర్కొనేటప్పుడు, నిర్దిష్ట పరిస్థితుల కనుగుణ్యంగా మన విధానాన్ని నిర్ణయించుకోవాలి. ఉదాహరణకు, సైన్యం విజయాన్ని సాధించినపుడు "అతివాద" పెడధోరణుల గురించి, ఓటమి పొందినపుడుగానీ, లేకపోతే, ఎక్కువ సమరాలలో విజయాలను సాధించలేని సమయంలోగాని, మితవాద పెడధోరణుల గురించి జాగ్రత్తపడాలి. భూసంస్కరణలలో, ప్రజలను నిజంగా, ఇంకా పూర్తిగా మేల్కొలపనిచోట, పోరాటం ఇంకాపూర్తిగా రెక్కలు విప్పుకోనిచోట, మితవాద పెడధోరణులను ఎదుర్కోవాలి. ప్రజలను పూర్తిగా మేల్కొలిపి, పోరాటం పంజా విప్పినచోట, "అతివాద" పెడధోరణుల గురించి జాగ్రత్త వహించాలి.

## 2. భూసంస్కరణలు మరియూ ప్రజాఉద్యమాలలో విధానానికి సంబంధించి కొన్ని నిర్దిష్టమైన సమస్యలు

1. నిరుపేద రైతాంగం మరియు వ్యవసాయకూలీల ప్రయోజనాలు, పేద రైతాంగ సంఘాల పురోగామిపాత్రల గురించి మొదట మనం శ్రద్ధ వహించాలి. మన పార్టీ భూసంస్కరణలను నిరుపేద రైతాంగం, వ్యవసాయ కూలీలద్వారా ప్రారంభించి, రైతు సంఘాలలోనూ, గ్రామీణ, జిల్లాలలోని ప్రభుత్వ సంస్థలలోనూ, వాళ్ళు పురోగామి పాత్ర వహించగలిగేలాగున సహాయపడాలి. ఉమ్మడి కార్యాచరణకోసం మధ్యతరగతి రైతులతో ఐక్యతను సాధించడంలో పూరాగామిపాత్ర వుంటుంది తప్ప మధ్యతరగతి రైతులను పక్కకునెట్టి, మొత్తం పనిని తామే గుత్తకు తీసుకోవటంలో కాదు. పాత విముక్తి ప్రాంతాలలో, మధ్యతరగతి రైతుల స్థితి మరింత ముఖ్యమైనది. ఎందుకంటే, అక్కడ మధ్యతరగతి రైతులే అధిక సంఖ్యలో వున్నారు. పేదరైతు, వ్యవసాయకూలీలు అల్పసంఖ్యాకులు, "పేదరైతులు, వ్యవసాయకూలీలు దేశాన్ని జయిస్తారు, వాళ్ళే దేశాన్ని పరిపాలించాలి" అనేది తప్పుడు నినాదం. గ్రామాలలోని వ్యవసాయకూలీలు, పేదరైతులు, మధ్యతరగతి రైతులు, తదితర శ్రామిక ప్రజానీకం, చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం క్రింద ఐక్యమై దేశాన్ని జయించి పరిపాలిస్తారు తప్ప దేశాన్ని జయించి పరిపాలించవలసింది కేవలం పేదరైతు,

# కొన్ని ముఖ్యమైన సమస్యల గురించి

**- కామ్రేడ్ మావో**

వ్యవసాయకూలీలు మాత్రమేకాదు. దేశం మొత్తంగా తీసుకుంటే, కార్మికులు, రైతులు (కొత్త ధనిక రైతులతో సహా) చిన్నతరహా స్వతంత్ర వృత్తి పనివారు, వ్యాపారస్థులు, అభివృద్ధినిరోధక శక్తుల చేతుల్లో హానికీ, పీడనకు గురైన, చిన్న, మధ్యస్థ, పెట్టుబడిదార్లు, విద్యార్థులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు, సాధారణ మేధావులు, టెక్నోక్రాట్‌లు, వివేకంగల ఆసాములు, సాధారణ ప్రభుత్వోద్యోగులు, పీడిత అల్పసంఖ్యాక జాతులు, ప్రవాస చైనీయులు. వీళ్ళంతా కార్మికవర్గం నాయకత్వం కింద (కమ్యూనిస్టుపార్టీ ద్వారా) ఐక్యమై, దేశాన్ని జయిస్తారు, వీళ్ళే దేశాన్ని పరిపాలించాలి. అంతేకానీ, ప్రజలలోని, కొద్దిమంది దేశాన్ని జయించి, పరిపాలించరు.

2. మధ్య తరగతి రైతుల పట్ల, దుస్సాహసిక (ఎడ్వెంచరిస్ట్) విధానాలను అవలంభించరాదు, మధ్య తరగతి రైతాంగానికి కానీ, ఇతర అంతస్థులకుగానీ చెందిన వ్యక్తులయొక్కగాని, వర్గస్థాయి, ఒకవేళ తప్పుగా నిర్ణయించబడివుంటే, తప్పనిసరిగా సరిదిద్దాలి. వాళ్ల వస్తువులేమైనా పంచిపెట్టబడివుంటే వాటిని వీలయినంతమేరకు తిరిగి ఇచ్చివేయాలి. రైతాంగ ప్రతినిధులలోనూ, రైతాంగ కమిటీలలోనూ మధ్యతరగతి రైతులను మినహాయించే వైఖరినీ, భూసంస్కరణల పోరాటంలో వాళ్ళను వ్యవసాయకూలీలకు ప్రత్యర్థులుగా చిత్రించే వైఖరినీ, సరిదిద్దుకోవాలి. దోపిడి ద్వారా కొంత ఆదాయం సంపాదించుకునే రైతులను, ఆ ఆదాయం కనుక వాళ్ళ మొత్తం ఆదాయంలో 25శాతం కంటె తక్కువగా వుంటే మధ్యతరగతి రైతులుగానూ, అంతకంటె ఎక్కువగా వుంటే ధనికరైతులుగాను పరిగణించాలి[1]. బాగా జరుగుబాటుగల మధ్యతరగతిరైతుల భూమిని, దాని స్వంతదారుడి అనుమతి లేకుండా, పంపకం చేయకూడదు.

3. చిన్న, మధ్యతరగతి పారిశ్రామికులు వాణిజ్యవేత్తల పట్ల, దుస్సాహసిక విధానాలను అవలంభించరాదు. జాతీయ ఆర్థికవ్యవస్థకు ప్రయోజనకరమైన స్వంత పరిశ్రమలనూ, వాణిజ్యాన్ని సంరక్షించి ప్రోత్సహించాలని గతంలో విముక్తి ప్రాంతాల్లో మనం అవలంభించిన విధానం, సరైనది. భవిష్యత్తులో దానిని కొనసాగించాలి. భూస్వాములనూ, ధనికరైతులనూ పరిశ్రమలకు వాణిజ్యానికి మారడాన్ని ప్రోత్సహించాలనీ, కౌలు, వడ్డీరేట్ల తగ్గింపు ఉద్యమ సమయంలో చేపట్టిన విధానం కూడా సరైనదే. అటువంటి మార్పును “దొంగవేషాలుగా” పరిగణించి, వ్యతిరేకించి, ఆ విధంగా మారిన ఆస్తిని చేజిక్కించుకొని పంచడం తప్పు. సాధారణంగా భూస్వాముల, ధనికరైతుల వాణిజ్య, పారిశ్రామిక ఆస్తులను సంరక్షించాలి. కేవలం నిరంకుశాధికార పెట్టుబడిదారుల, నిజమైన విప్లవప్రతీఘాతుక స్థానిక నియంతల పారిశ్రామిక, వాణిజ్య సంస్థలలో, జాతీయ ఆర్థికవ్యవస్థకు ప్రయోజనకరమైన వాటిని ప్రభుత్వం ప్రజలు స్వాధీనంచేసుకున్న పిమ్మట, వాటిని పనిచేయించటాన్ని కొనసాగించాలే తప్ప, మూసివేయడంగానీ, శిధిలం చేయడంగానీ జరగకూడదు. జాతీయ ఆర్థికవ్యవస్థకు ప్రయోజనకరమైన పరిశ్రమ, వాణిజ్యాలపై కేవలం వాటి అభివృద్ధికి ఆటంకంకాని మేరకే కొనుగోలు, అమ్మకపు పన్నులను విధించాలి. ప్రతి ప్రజాపరిశ్రమ సంస్థలోనూ, ఖర్చులు తగ్గించి, ఉత్పత్తిని పెంచి స్వప్రయోజనానికి సమిష్టి ప్రయోజనానికి రెంటికి ప్రయోజనం చేకూరేటట్టు నిర్వహణా కార్యక్రమాన్ని పటిష్టం చేయడంకోసం అధికార యంత్రాంగం కార్మికసంఘాలు కలసి, ఒక ఉమ్మడి వ్యవహార నిర్వహణాకమిటీని నెలకొల్పాలి. వ్యక్తిగత పెట్టుబడిదారీ సంస్థలు కూడా, ఖర్చులు తగ్గించి ఉత్పత్తిని పెంచి, పెట్టుబడికి, శ్రమకు రెంటికీ ప్రయోజనం కల్పించడంకోసం ఈ పద్ధతిని ప్రయత్నించి చూడాలి. కార్మికుల జీవన పరిస్థితి తగిన విధంగా అభివృద్ధి చెందాలి. కాని మితిమీరిన వేతనాలు కానీ, సౌకర్యాలు కానీ లేకుండా చూడాలి.

4. విద్యార్థులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు కళాకారులు, సాధారణ మేధావుల పట్ల మనం ఎటువంటి దుస్సాహసిక విధానాలను అవలంభించగూడదు. వీళ్ళలో అత్యధిక సంఖ్యాకులు విప్లవంలోకి రాగలరని లేదా తటస్థంగా వుండగలరని చైనా యొక్క విద్యార్థి ఉద్యమ అనుభవాలు, విప్లవ పోరాటానుభవాలు రుజువుచేసాయి. విప్లవప్రతీఘాతుక మొండిఘటాలు అత్యల్ప సంఖ్యలో వుంటారు, కాబట్టి మన పార్టీ విద్యార్థులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు, శాస్త్రవేత్తలు, కళాకారులు, సాధారణ మేధావుల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి. మనం వాళ్ళతో ఐక్యమయ్యి, వాళ్ళకు బోధన గరిపి, వారివారి ప్రతిభల్ని బట్టి ఉద్యోగాలు ఇవ్వాలి. వారిలోని అల్పసంఖ్యా కులయిన విప్లవ ప్రతీఘాతుక మొండిఘటాలపై

మాత్రమే, ప్రజాపంథా ననుసరించి తగిన చర్యలు తీసుకోవాల్సి వుంటుంది.

5. పోతే, వివేకంగల ఆసాముల గురించి జపాను వ్యతిరేక ప్రతిఘటనా యుద్ధకాలంలో, విముక్తి ప్రాంతాలలోని ప్రభుత్వ సంస్థలలో (ప్రభుత్వంలోనూ, సంప్రదింపుల కౌన్సిళ్ళలోనూ) మన పార్టీ వివేకంగల ఆసాములతో ఏర్పరచుకున్న సహకారం పూర్తిగా అవసరమైనది, విజయవంతమైనదీ కూడా. పార్టీతోబాటు కష్టనష్టాలను ఎదుర్కొని వాస్తవంగా ఎంతోకొంత సేవచేసిన వివేకంగల ఆసాములకు, ఎవరి పాత్రనుబట్టి వారికి వితరణ చూపించాలి. అయితే, ఇది భూసంస్కరణలకు అడ్డురాని మేరకే సుమా, రాజకీయంగా, బాగా సరిగ్గా వుండి సమర్ధులైన వాళ్ళను ప్రభుత్వ ఉన్నత సంస్థలలో కొనసాగించి, వాళ్ళకు తగిన పనిని అప్పచెప్పాలి. రాజకీయంగా బాగానే వుండి అసమర్ధులయిన వాళ్ళకు బతుకుతెరువుకు తగిన భరోసా కల్పించాలి. భూస్వామ్య ధనికరైతు కుటుంబాలనుండి వచ్చినప్పటికీ, ప్రజలలో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొనని వాళ్ళ మాటకువస్తే, వాళ్ళ భూమిని, భూస్వామ్య ఆస్థిని, భూమిచట్టాన్ని అనుసరించి పంపకం చేయాలి. కానీ అదే సమయంలో వాళ్ళు ప్రజాపోరాటాల యొక్క లక్ష్యాలు కాకుండా జాగ్రత్తపడాలి. ఎవరైతే మొదటినుండి కూడా నిజానికి దుర్మార్గులుగానే వుండి, మన ప్రభుత్వ సంస్థలలోనికి జొరబడి, ప్రజలకు ఏ రకంగానూ ఉపయోగపడక, విశాల ప్రజానీకపు ద్వేషానికి పాత్రులైనారో, వాళ్ళను స్థానిక నియంత మాదిరిగానే విచారించి శిక్షించడానికై ప్రజాకోర్టులకు అప్పచెప్పాలి.

6. మనం కొత్త ధనికరైతులకూ, పాత ధనికరైతులకూ మధ్య వ్యత్యాసాన్ని చూడాలి.[2] కౌలు, వడ్డీరేట్ల తగ్గింపు ఉ ద్యమం కాలంలో, కొత్త ధనికరైతులకూ, బాగా జరుగుబడివున్న మధ్యతరగతి రైతులకు ఇచ్చిన ప్రోత్సాహం, మధ్యతరగతిరైతులకు ధైర్యం కలిగించడంలోనూ, విముక్తి ప్రాంతాలలో ఉత్పత్తిని పెంచడంలోనూ కృతకృత్యమైంది. భూమిని సమానంగా పంచిన తర్వాత, రైతులకు కూడూ, గుడ్డా, దండిగా వుండగలందుకుగానూ, ఉత్పత్తిని పెంచమని వాళ్ళకు పిలుపు ఇవ్వాలి. శ్రమ మార్పిడి బృందాలు, పరస్పరసహయక టీములు, పనిమర్పిడి బృందాలు[3] వంటి వ్యవసాయక పరస్పరసహాయ సహకార సంస్థలు నెలకొల్పుకొమ్మని వాళ్లకు సలహా ఇవ్వాలి. భూమి సమాన పంపకంలో, పాత విముక్తి ప్రాంతాలలోని కొత్తధనిక రైతులను బాగా జరుగుబడివున్న మధ్యతరగతి రైతుల్లా పరిగణించాలి. వాళ్ళ భూమిని, వాళ్ళ ఆమోదం లేకుండా పంచిపెట్టకూడదు.

7. కౌలు, వడ్డీరేట్ల తగ్గింపు ఉద్యమకాలంలో, తమ జీవన విధానాన్ని మార్చుకున్నటువంటి పాత విముక్తి ప్రాంతాల భూస్వాములు, ధనికరైతులలో అయిదు సంవత్సరాలుగానీ, అంతకంటె ఎక్కువకాలంగానీ, శారీరకశ్రమ చేసిన భూస్వాములు, మూడు సంవత్సరాలుగానీ, అంతకంటె ఎక్కువకాలంగాగానీ, మధ్యతరగతి పేదరైతాంగస్థాయికి తగ్గించబడిన ధనికరైతులను, ఇప్పటి వారి పరిస్థితినిబట్టి వాళ్ళ వర్గస్థాయిని పునర్నిర్ణయించవచ్చు. అయితే ఇది వాళ్ళ ప్రవర్తన సరిగ్గా వుంటెనే అమలుచేయాలి. ఎవరిదగ్గరయితే ఇప్పటికీ అధిక పరిమాణంలో (తక్కువ పరిమాణంలో కాదు) మిగులు ఆస్థి వుందో, వాళ్ళు ఆ ఆస్థిని, రైతాంగపు కోర్కెననుసరించి అప్పచెప్పాలి.

8.భూస్వామ్యవర్గాల భూమిని, ధాన్యం, పశువులు, వ్యవసాయపనిముట్ల రూపేణ వున్న వారి ఆస్థిని సమానంగా పంచిపెట్టడం అన్నది భూ సంస్కరణలకు ఆయువుపట్టు వంటిది (ధనికరైతులు తమ మిగులు ఆస్థిని మాత్రమే అప్పచెబుతారు). దాచిపెట్టిన సంపదను[4] వెలికితీసే పోరాటానికి మనం మరీ ఎక్కువ ప్రాముఖ్యత నివ్వరాదు. మన ప్రధానమైన పనికి ఆటంకం అవుతుంది. కాబట్టి, దీని మీద ఎక్కువకాలన్ని వెచ్చించగూడదు.

9. భూస్వాములతోనూ, ధనిక రైతులతోనూ వ్యవహరించేటపుడు సంక్షిప్త భూమి చట్టాన్ని అనుసరించి, వాళ్ళ మధ్య వ్యత్యాసాన్ని చూడాలి.

10. భూమిని సమానంగా పంచటం అనే సూత్రపు పరిధిలోనే మనం పెద్ద, మధ్య, చిన్న తరహా భూస్వాముల మధ్యగల తేడాలను గమనించాలి. అలాగే, స్థానిక నియంతలైన భూస్వాములు ధనికరైతులకు, అలా కానివారికీ మధ్యగల తేడాను కూడా గమనించాలి.

11. అతి నీచమైన నేరాలకు ఒడిగట్టిన అగ్రనేరస్థులను, ప్రజాకోర్టులు గట్టిగా విచారించి, శిక్ష వేసి, ఆ శిక్షను బాధ్యతాయుతమైన ప్రభుత్వ సంస్థలు (జిల్లా లేక ఉపప్రాంత స్థాయిలో స్థానిక ప్రభుత్వం నెలకొల్పిన కమిటీలు) ఆమోదించిన తర్వాత, వాళ్ళను కాల్చిపారవేసి, ఆ మరణశిక్ష అమలు జరిగినట్టు ప్రకటించడం అన్నది విప్లవ అధికారం క్రమిశిక్షణ (రివల్యూషనరీ ఆర్డర్) దృష్ట్యా ఎంతో అవసరం, ఇది విషయానికి ఒకవైపు మాత్రమే, మరొకవైపున, చంపడం అతి తక్కువగా జరగాలని మనం గట్టిగా పట్టుబట్టాలి. నిర్విచక్షణగా చంపడాన్ని ఖచ్చితంగా నిషేదించాలి. ఎక్కువగా చంపాలనిగానీ, లేక విచక్షణారహితంగా చంపాలనిగానీ ప్రభోధించడం అన్నది పూర్తిగా తప్పు. దీనివల్ల మనపార్టీ ప్రజల సానుభూతిని కోల్పోయి, వారినుండి దూరం కావడం, ఏకాకి కావడం మాత్రమే జరుగుతుంది. ప్రజాకోర్టులలో

విచారించి శిక్షించడం అంటూ, సంక్షిప్త భూమి చట్టంలో పొందుపరచబడిన పోరాటరూపాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి. భూస్వాములు, ధనికరైతులలోని పరమనీచులైన వాళ్ళను దెబ్బతీయడానికి ఇది రైతాంగ ప్రజానీకం చేతులలో ఒక బలమైన ఆయుధం. విచక్షణారహితంగా కొట్టడం, చంపడంవంటి పొరబాట్లు జరగకుండా యిది నివారిస్తుంది కూడా. సరయిన అదనులో (భూ పోరాటం ఉన్నత దశకు చేరుకున్నప్పుడు) మనం ప్రజలకు, వాళ్ళ దీర్ఘకాలిక ప్రయోజనాలేమిటో బోధించాలి–అంటే, భూసంస్కరణలనుగాని, యుద్ధప్రయత్నాలనుగాని దెబ్బతీయని, కోట్లాది భూస్వాములు, ధనికరైతులను (36కోట్ల గ్రామీణ జనాభాలో, 3కోట్ల 60 లక్షలమందిని) దేశానికి ఉపయోగపడగల శ్రామికశక్తిగా గుర్తించి, వాళ్ళను కాపాడి తీర్చిదిద్దుకోవాలని ప్రజలకు వివరించాలి. భూస్వామ్య వ్యవస్థను రద్దుచేయడం, భూస్వాములను ఒక వర్గంగా తుడిచిపెట్టేయడం మన కర్తవ్యం, అంతేకాని వ్యక్తులుగా వారిని తుడిచిపెట్టడంకాదు. భూమి చట్టానికి అనుగుణ్యంగా వారికి ఉత్పత్తి సాధనాలు, జీవనాధారాన్ని ఇవ్వాలి. అయితే, రైతులకు వున్న దానికంటె ఎక్కువగా మాత్రంకాదు.

12. తీవ్రమైన పొరబాటు చేసినటువంటి, కొద్దిమంది కేడర్లు, పార్టీ సభ్యులనూ, కార్మిక, కర్షక ప్రజానీకంలోని కొద్దిమంది దుష్టశక్తులను మనం విమర్శించి వారితో పోరాటం చేయాలి. అటువంటి విమర్శలోనూ, పోరాటంలోనూ, మొరటు చర్యలకు పాల్పడరాదనీ, సరైన పద్ధతులను అవలంబించాలనీ మనం ప్రజలకు నచ్చచెప్పాలి. ఇది ఒకవైపు. మరోవైపున, ప్రజలమీద ప్రతీకారచర్యలు చేపట్టబోమని, ఈ కేడర్లు, పార్టీ సభ్యులు, దుష్టశక్తులచేత మనం ప్రమాణాలు చేయించాలి. ప్రజలకు, వీరిని స్వేచ్ఛగా విమర్శించే హక్కు, లేదా తొలగించాలని సూచించే హక్కు లేక పార్టీ నుండి బహిష్కరించాలని సూచించే హక్కు చివరికి, అత్యధములైన వాళ్ళను విచారించి, శిక్షించడంకోసం ప్రజాకోర్టులకు అప్పచెప్పే హక్కు కూడా వుందని ప్రకటించాలి.

## 3. రాజ్యాంగాధికార సమస్య గురించి

1. కార్మికవర్గ నాయకత్వంలో, ప్రజాబాహుళ్యపు సామ్రాజ్యవాద వ్యతిరేక, భూస్వామ్య వ్యతిరేక, రాజ్యాంగాధికారమే, నూతన ప్రజాస్వామిక రాజ్యాంగాధికారము. ఇక్కడ ప్రజాబాహుళ్యం అంటే, అందులో కార్మికవర్గం, రైతాంగం, పట్టణప్రాంత పెటిబూర్జువా వర్గం, జాతీయ బూర్జువా వర్గం వుంటాయి. వీళ్ళంతా కూడా, అభివృద్ధినిరోధక కొమింటాంగ్ ప్రభుత్వం చేతుల్లోనూ, ఆ ప్రభుత్వం ప్రాతినిధ్యం వహించే నిరంకుశాధికార – పెట్టుబడిదారీ (బడా బూర్జువా) వర్గం, భూస్వామ్యవర్గాల చేతుల్లోను, పీడనకు, హానికి గురైనవాళ్ళే. ప్రజాబాహుళ్యపు, ముఖ్యభాగంలో, కార్మికులు, రైతులు (సైనికులు ప్రధానంగా యూనిఫారంలో వున్న రైతులే కాబట్టి) తదితర శ్రామికజనం. ప్రజాబాహుళ్యం తమ స్వంత రాజ్యాన్ని (జన చైనా రిపబ్లిక్) ఏర్పరచుకొని ఆ రాజ్యానికి ప్రాతినిధ్యం వహించే ఒక ప్రభుత్వాన్ని (జన చైనా రిపబ్లిక్ యొక్క కేంద్ర ప్రభుత్వాన్ని) నెలకొల్పుతారు. ప్రజాబాహుళ్యపు ఈ రాజ్యానికీ, దాని ప్రభుత్వానికి, కార్మికవర్గం తన అగ్రగామిదళమైన చైనా కమ్యూనిస్టు పార్టీ ద్వారా నాయకత్వాన్ని నిర్వహిస్తుంది. ఈ జనతా రిపబ్లిక్, దాని ప్రభుత్వం వ్యతిరేకించే శత్రువులు ఎవరంటే, విదేశీ సామ్రాజ్యవాదం, దేశంలోపల కొమింటాంగ్ అభివృద్ధినిరోధకులు, వాళ్ళు ప్రాతినిధ్యం వహించే నిరంకుశాధికార పెట్టుబడిదారీ వర్గం, భూస్వామ్య వర్గాలూను.

2. వివిధ స్థాయిల్లోని కాంగ్రెసులు, కాంగ్రెసులు ఎన్నుకొనే ప్రభుత్వాలే జనచైనా రిపబ్లిక్‌యొక్క రాజ్యాంగాధికార అంగాలు.

3. ప్రస్తుత సమయంలో, మనం గ్రామీణ ప్రాంతాలలో, రైతాంగపు డిమాండ్లకు అనుగుణంగా గ్రామ ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం కోసం గ్రామ రైతాంగ సమావేశాలనూ, జిల్లా ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికై జిల్లా రైతాంగ కాంగ్రెసులను సమావేశపరచవచ్చును, సమావేశపర్చాలి. కౌంటీ, లేక మునిసిపాలిటి స్థాయిలోగానీ, అంతకంటె పైస్థాయిలోగానీ వుండే ప్రభుత్వాలు, గ్రామీణ ప్రాంతపు రైతాంగానికి మాత్రమేకాక, పట్టణాలలో, కౌంటీ కేంద్రాలలో, రాష్ట్ర రాజధానులలో, పెద్దపెద్ద పారిశ్రామిక, వాణిజ్య నగరాలలో వుండే అన్ని వర్గాల, అన్ని వృత్తులకు చెందిన ప్రజలకు కూడా ప్రాతినిధ్యం వహిస్థాయి కాబట్టి, మనం కౌంటీ, మునిసిపల్ రాష్ట్ర, లేక సరిహద్దు ప్రాంత స్థాయిల ప్రభుత్వాలను ఎన్నుకోవడం కోసం, ఆయా స్థాయిలలోని ప్రజా కాంగ్రెసులను ఎన్నుకోవాలి.

## 4. విప్లవ ఐక్యసంఘటనలో నాయకత్వం వహించే వాళ్ళకు, వారిచే నడిపించబడే వాళ్ళకు మధ్య సంబంధాల సమస్య

తమ నాయకత్వాన్ని అనుసరించే వర్గాలు, అంతస్థులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంస్థల పైనా నాయకత్వాన్ని అమలు జరిపేందుకు నాయకత్వం వహించే వర్గమూ, నాయకత్వ పార్టీ నియమాలను పాటించాల్సి వుంటుంది.

(అ) అనుచరులను (మిత్రులను) ఉమ్మడి శత్రువుకి వ్యతిరేకంగా దృడంగా పోరాడి విజయాలు సాధించటానికై నడిపించాలి.

(ఆ) అనుచరులకు భౌతిక ప్రయోజనాలను కల్పించాలి. లేదా కనీసం వాళ్ళ ప్రయోజనాలకు హాని కలిగించరాదు. అదే సమయంలో వాళ్ళకు రాజకీయ బోధనను గరపాలి.

ఈ రెండు నియమాలను పాటించకపోయినా లేదా వీటిలో ఒకదాన్ని మాత్రమే పాటించినా నాయకత్వాన్ని నిర్మించలేం. ఒక ఉదాహరణ మధ్యతరగతి రైతులపై నాయకత్వం వహించటానికిగానూ కమ్యూనిస్టు పార్టీ, వారు, మనతోకలిసి భూస్వామ్య వర్గాలకు వ్యతరేకంగా దృఢంగా పోరాడి విజయాలు సాధించడానికిగానూ వాళ్ళకు మార్గదర్శకత్వం వహించాలి. (భూస్వాముల సాయుధ బలగాలను నాశనం చేయడం, వాళ్ళ భూమిని పంచిపెట్టడం). దృఢమైన పోరాటం లేకపోతే లేక పోరాటం వుండికూడా విజయం దక్కకపోయినట్లయితే, మధ్యతరగతి రైతులకు, భూస్వాముల భూమీ, తదితర ఆస్తుల్లో కొంతభాగాన్ని కేటాయించాలి. బాగా జరుగుబాటువున్న మధ్యతరగతి రైతుల ప్రయెజనాలకు నష్టం కలిగించకూడదు. మధ్యతరగతి రైతుల్లోని క్రియాశీల కార్యకర్తలను మనం రైతుసంఘాల గ్రామ, జిల్లా ప్రభుత్వాల పనుల్లోకి లాగాలి, వాళ్ళకు తగుమాత్రం వాటాను (ఉదాహరణకు, కమిటీ సభ్యత్వంలో మూడవ వంతు) కేటాయించాలి. మధ్యతరగతి రైతుల వర్గస్థాయిని నిర్ణయించేటపుడు, పొరబాట్లు చేయరాదు. భూమిశిస్తు, పౌరుల యుద్ధసహాయక సేవలకు సంబంధించి వాళ్ళపట్ల న్యాయంగా ప్రవర్తించాలి. అదే సమయంలో మధ్యతరగతి రైతులకు రాజకీయ విద్యాబోధన చేయాలి. ఇవన్నీ చేయకపోతే, మనం మధ్యతరగతి రైతాంగపు మద్దతును కోల్పోతాము. పట్టణాలలో కూడా, కార్మికవర్గానికి, కమ్యూనిస్టు పార్టీకీ, మధ్యస్థ బూర్జువావర్గంమీదా, అభివృద్ధి నిరోధకశక్తుల చేతిలో పీడనకు, నష్టానికి గురయ్యే ప్రజాస్వామిక పార్టీలమీద, ప్రజాసంస్థలమీద, నాయకత్వం నిర్వహించే విషయంలో కూడా ఇదే వర్తిస్తుంది.

## వివరణలు

1. గ్రామీణ ప్రాంతాల్లో వర్గాలను గుర్తించే పద్ధతికోసం, మావో రచనలు, మొదటి సంపుటిలోని "గ్రామీణ ప్రాంతాలలో వర్గవిభజన ఎలా చేయాలి" అన్న వ్యాసంలోని రెండవ అధ్యాయంలోని నాల్గవ సెక్షనును చూడండి.

2. విప్లవ స్థావరప్రాంతాల్లో, మధ్యతరగతి రైతులు, లేక పేదరైతులనుండి పెరిగిన ధనికరైతులే, కొత్త ధనికరైతులు. విప్లవ స్థావరప్రాంతాలు నెలకొల్పకముందు, ధనికరైతులుగా వున్నవారు, పాత ధనికరైతులు. పాత ధనికరైతులకు, సాధారణంగా పెద్ద మోతాదులోనే భూస్వామ్య, అర్ధభూస్వామ్య దోపిడీదారుల స్వభావం వుంది. ఇదే సంపుటిలోని "ప్రస్తుత పరిస్థితి మన కర్తవ్యాలు" అన్న వ్యాసపు ఆరవ వివరణను చూడండి. పేజి 221.

3. వ్యవసాయంలో పరస్పర సహాయానికి, సహకారానికి, నెలకొల్పబడ్డ సంస్థలే, శ్రమ మార్పిడి బృందాలు, పని మార్పిడి బృందాలు. "శ్రమ మార్పిడి" లేక "పని మార్పిడి" అన్నవి, రైతాంగం తమలోతాము శ్రమశక్తిని సర్దుబాటు చేసుకున్న సాధనాలు. మానవుని పనిదినాలకు మారుగా మానవుడి పనిదినాలు. పశువుల పనిదినాలకు మారుగా, పశువుల పనిదినాలు, పశువుల పనిదినాలకు మారుగా మానవుని పనిదినాలు అన్న రూపాల్ని ఇది తీసుకుంది. శ్రమమార్పిడి టీముల్లో చేరిన రైతులు, అందులోని సభ్యుల కుటుంబాల భూమిని ఉమ్మడిగాగానీ, వంతులవారిగాగానీ, సాగుచేయటానికి, తమ శక్తినిగాని, తమ పశువుల శ్రమశక్తినిగాని అందించేవారు. లెక్కలు చూసుకునేటపుడు, ఒక పనిదినాన్ని మార్పిడికి యూనిట్‌గా పరిగణించేవాళ్ళు. ఎక్కువ మానవ పనిదినాలను కానీ, పశువుల పనిదినాలను కానీ వెచ్చించిన వాళ్ళకు తక్కువ వెచ్చించిన వాళ్ళు, ఆ తేడా మేరకు చెల్లించేవారు.

4. భూస్వాములు దాచివేసిన ఆస్థుల గురించిన ప్రస్తావన.

---

**జ్ఞానం లేదా సిద్ధాంతం తాలూకు సత్యం, స్వీయానుభూతులవల్ల కాక, సామాజిక ఆచరణ లోని ఫలితాలను బట్టి మాత్రమే నిర్ధారితమవుతుంది. కేవలం సామాజిక ఆచరణ మాత్రమే సత్యానికి ప్రమాణం కాగలదు. గతితార్కిక భౌతికవాద జ్ఞాన సిద్ధాంతంలో, ఆచరణ దృక్పథమే, ప్రాధమికమైన మౌలికమైన దృక్పథం.**

**-మావో**

(.........23వ పేజీ తరువాయి)

జనవరి 9న దంతెవాడ జిల్లా సుర్పన్‌గూడ గ్రామ సమీపంలో ముగ్గుర్ని హత్యచేశారు. ఇందులో కల్ము పాయికి, ఏముల బండి అనే ఇద్దరు మహిళలున్నారు. ఇదే రోజున బీజాపూర్ జిల్లా అలువురు గ్రామానికి చెందిన హప్కా సోమ్‌వార్, బొగ్గం రాజు, హేముల సుక్కులను పుల్లుం గ్రామం వద్ద హత్యచేశారు. జనవరి 17న బీజాపూర్ జిల్లా కైక గ్రామానికి చెందిన కలుము సోమ్రును హత్యచేశారు. ఇదే రోజున దంతెవాడ జిల్లాలో నిరాయుధులుగా వున్న మడకం హందా అనే ఏసీ సభ్యుడినీ, పొడియం రాజు అనే దళ సభ్యుడినీ రంగాయిగూడెం గ్రామంలో పట్టుకొని కాల్చిచంపారు. జనవరి 26న కాంకేర్ జిల్లాలోని కొస్రొండ గ్రామానికి చెందిన నడుగు నురెటి (40) అనే వ్యక్తిని ఇంట్లోనే పట్టుకొని ఆలీవ్‌గ్రీన్ యూనిఫాంను తొడిగి కాల్చిచంపి ఎన్‌కౌంటర్‌గా ప్రకటించారు. జనవరి 29న నారాయణ్‌పూర్ జిల్లాలోని రెమావండ్ గ్రామానికి చెందిన సుధాకర్ కొర్రం (22) అనే దళసభ్యుడిపై విచక్షణా రహితంగా కాల్చిచంపారు.

ఫిబ్రవరి 3న బీజాపూర్ జిల్లా తాకిలోడు గ్రామంపై దాడి చేసి ఏడుగురి సామూహిక హత్యాకాండకు పాల్పడ్డారు. ఇదే రోజు ఇదే జిల్లాలోని పదేడ గ్రామానికి చెందిన కోర్స లక్మును కూడా హత్యచేశారు. ఫిబ్రవరి 7న నారాయణ్‌పూర్ జిల్లాలోని ఓంగ్‌నార్ గ్రామానికి చెందిన పూలో వడ్డె (22), ఓనపాడ్ గ్రామానికి చెందిన రామోలీ వడ్డే అనే ఇద్దరు యువతులనూ, మాట్లా గ్రామానికి సంతు పొటాయ్ (25), అడ్డెంపాడ్ గ్రామానికి చెందిన కాడె పొటాయ్ (20), మన్‌డొకి గ్రామానికి చెందిన దల్సాయ్ కొర్రం (22) అనే ముగ్గురు యువకులనూ పట్టుకొని ఓంగ్‌నార్ గ్రామం వద్ద సామూహిక హత్యాకాండకు పాల్పడ్డారు. ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లా పొట్టెం గ్రామానికి చెందిన పూనెం ఉంగాల్‌ను కాల్చిచంపారు. ఫిబ్రవరి 10న నారాయణ్‌పూర్ జిల్లా దుమ్‌నార్ గ్రామంలో కుమ్లి అనే వ్యవసాయ క్షేత్రంలో పనిచేసే కార్యకర్తను ఎస్పీవో గూండాలు అత్యాచారం చేసి దారుణంగా హత్యచేశారు. ఫిబ్రవరి 12న బీజాపూర్ జిల్లాలోని పరాల్‌నార్‌లో ఏముల మంగు (35), బార్స లక్ష్మీ (16)లను హత్యచేశారు.

ఏప్రిల్ 2న కాంకేర్ జిల్లాలోని కొండడి గ్రామస్థుడైన సోనును పట్టుకొని కేసేకోడి సమీపంలో హత్యచేశారు. ఏప్రిల్ 6న తాడిమెట్ల వద్ద జరిగిన పిఎల్‌జిఎ దాడిలో 76 మంది పోలీసులు చనిపోయిన తర్వాత ప్రతీకారంతో రగిలిపోయిన పోలీసులు, ఏప్రిల్ 8న కుంజం మంగ్లు అనే యువకుడిని ఇప్పపూలు ఏరుకుంటుండగా పట్టుకొని తాడిమెట్ల దాడి జరిగిన స్థలానికి తీసుకెళ్లి అక్కడ అతన్ని దారుణంగా కొట్టి కొట్టి చంపారు.

మే 4న నారాయణ్‌పూర్ రాజుబేడ గ్రామంలో కొందరు యువకులను చుట్టుముట్టి విచక్షణా రహితంగా చేసిన కాల్పుల్లో నారియా గ్రామానికి చెందిన లాల్‌సింగ్ (22), బైలపాడ్ గ్రామానికి చెందిన సుఖాయ్ (20) మరణించారు. మే 19న దంతెవాడ జిల్లాలో మిడియం బండిని చంపేశారు.

జూన్ 2న కాంకేర్ జిల్లా సిల్పురాస్ మెట్టటోల గ్రామస్థుడైన సుఖ్‌దా ఆచ్లా అనే వ్యక్తి వాలా గ్రామం వద్ద విచక్షణారహితంగా పోలీసులు చేసిన కాల్పుల్లో మరణించాడు. జూన్ 3న బీజాపూర్ జిల్లాలోని టేకుమెట్ల గ్రామానికి చెందిన మద్దాల్ అనే 16 ఏళ్ల యువకుడు తాము పండించే కూరగాయలను అమ్ముకోవడానికి ఆవుపల్లికి వెళ్లినప్పుడు పోలీసులు పట్టుకొని కాల్చిచంపేశారు. జూన్ 5న ఇదే జిల్లాలోని కొత్రపాల్ గ్రామానికి చెందిన మిరియం బుద్రాం (35)ను పోలీసులు కాల్చిచంపారు.

కామ్రేడ్ కుమ్లిని చంపిన తరహాలోనే, ఆగస్టు 17న నారాయణ్‌పూర్ జిల్లా ఊసెబేడా గ్రామ సమీపంలో చైతే (28) అనే ఎసీ స్థాయి కామ్రేడ్‌ను వంటరిగా నిరాయుధంగా వున్న సమయంలో ఎస్పీవో గూండాలు దాడి చేసి పట్టుకొని సామూహికంగా అత్యాచారం చేసి, పాశవికంగా హత్య చేశారు.మొత్తంగా దాదాపు ఈ ఎనిమిది నెలల కాలం పాటు జరిగిన గ్రీన్‌హంట్‌లో ప్రభుత్వ కిరాయి బలగాలు దండకారణ్యంలో 50 మందికి పైగా ఆదివాసీలను పొట్టనపెట్టుకున్నారు. ఇలా హత్యచేసిన వారిలో కుమ్లి, మడకం హందా, పొడియం రాజు, చైతేలు మాత్రమే మావోయిస్ట్ పార్టీ పూర్తికాలం కార్యకర్తలు. వీళ్లను కూడా నిరాయుధులుగానే పట్టుకొని కాల్చి చంపారు. ఇక మిగిలిన వాళ్లంతా గ్రామస్తులే.

ఈ హత్యలకు తోడు ఈ కాలంలో పోలీసులు ఎందరో మహిళలను అత్యాచారం చేశారు. అందులో కొన్ని మాత్రమే వెలుగు చూశాయి. ఏప్రిల్ 15న దంతెవాడ జిల్లాకు చెందిన చింతల్‌నార్ గ్రామాన్ని చుట్టుముట్టి 15 మంది మహిళలను పోలీసులు పట్టుకెళ్లారు. వీరిలో దాదాపు 12 మందిపై వాళ్లు పాశవికంగా అత్యాచారం చేశారు. ఈ సంఘటన జరిగిన వెంటనే ఈ గ్రామానికి వెళ్లిన హిందూ పత్రికా విలేకరితో మహిళలు ఈ విషయాన్ని చెప్పుకున్నారు. కనుక ఆ పత్రికలో ఈ వార్త వచ్చింది. ఆ తర్వాత పోలీసులు మళ్లీ ఈ గ్రామంపై దాడి చేసి మహిళలను బెదిరించారు. ఆ తర్వాత ఈ గ్రామానికి వెళ్లిన పత్రికల వారితో ఈ మహిళలు పోలీసులు తమను పట్టుకున్నది నిజమే కానీ అత్యాచారం చేయలేదని చెప్పారు.

# గ్రీన్‌హంట్ నడుమనే విజయవంతమైన క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్ జోన్ మూడవ మహాసభ

పాలకవర్గాలు ప్రజలపై, ముఖ్యంగా ఆదివాసీ ప్రజానీకంపై గ్రీన్‌హంట్ పేరుతో తలపెట్టిన పాశవిక దమనకాండ నడుమనే క్రాంతికారీ ఆదివాసీ మహిళా సంఘటన్ తన మూడవ మహాసభను విజయవంతంగా జరుపుకుంది. గ్రీన్‌హంట్ నడుమనే సంఘాన్ని బలోపేతం చేసుకోవడానికీ, విస్తరింపచేసుకోవడానికీ, దాన్ని ఓడించడానికి ప్రజాయుద్ధంలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికీ, దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా వికసింప చేయడంలో మహిళల పాత్రను మరింతగా పెంపొందించడానికీ తగిన కర్తవ్యాలను రూపొందించుకుంది.

ఈ మహాసభను విజయవంతం చేయడం కోసం కామ్రేడ్ ఆజాద్ స్మృతిలో పచ్చని వనంలో కమ్యూన్ ఏర్పడింది. కమ్యూన్ రక్షణ కర్తవ్యాలను నెరవేర్చడం కోసమూ, భోజన, వైద్య తదితర అవసరాలను తీర్చడం కోసం కామ్రేడ్స్ పటేల్ సుధాకర్, శాఖమూరి అప్పారావుల స్మృతిలో హెడ్‌క్వార్టర్, కామ్రేడ్ మంగేష్ స్మృతిలో ఎ డిఫెన్స్ టీం, సింగారం అమరుల స్మృతిలో బి డిఫెన్స్ టీం, కొంగెర అమరులు కామ్రేడ్స్ బండు, శంకర్, రమేష్‌ల స్మృతిలో మూడవ ప్లటూన్, మొడియం దూలే స్మృతిలో రెండవ ప్లటూన్, కామ్రేడ్స్ కమల, రుక్మతి, రాంబత్తిల స్మృతిలో మిలిటరీ గ్రౌండ్, పూలో వడ్డే, రమోలీ వడ్డేల స్మృతిలో హాస్పిటల్, కామ్రేడ్ చైతే స్మృతిలో కిచెన్ వెలిశాయి.

అలాగే మూడేళ్ల ఉద్యమ సమీక్ష కోసం ప్రతినిధులు సమావేశం కావడానికి కామ్రేడ్ అనురాధా గాంధీ మహాసభ హాలు, హాల్లోకి వెళ్లేందుకు వీలుగా కామ్రేడ్ ్స శారద (రామక్క), మీనా (మిచ్చ సరిత), కమల (తెల్లం సన్ని)ల ప్రవేశ ద్వారమూ వెలిశాయి.

కెఎఎంఎస్ కార్యకర్తలు, పిఎల్‌జిఎ కామ్రేడ్ల అలుపెరుగని సృజనాత్మక కృషివల్ల కమ్యూన్ అంతటా అమరుల స్మృతులూ, ఉద్యమ కర్తవ్యాలూ నిరంతరం స్ఫురించేలా ఎర్రని బ్యానర్లూ, పోస్టర్లూ వెలిశాయి. ఉత్తేజ వాతావరణాన్ని నింపుతూ ఎర్రని తోరణాలు రెపరెపలాడాయి. ప్రత్యేకించి మహాసభ హాలు అమరుల ఫోటోలతో, ఎర్రని బ్యానర్లతో, రాజకీయ నినాదాలూ, మహోపాధ్యాయుల ప్రవచనాలతో కూడిన పోస్టర్లతో రెపరెపలాడే రంగురంగుల తోరణాలతో తీర్చిదిద్దబడింది.

నవంబర్ 8న మధ్యాహ్నం మూడు గంటలకు ప్రతినిధులూ, ఆహ్వానితులూ, పిఎల్‌జిఎ సభ్యులూ, సాంస్కృతిక బృంద సభ్యులూ, ప్రజలూ బ్యానర్లు, ప్లకార్డులూ పట్టుకొని నినాదాలు చేస్తూ కమ్యూన్ ప్రవేశ ద్వారం నుండి గ్రౌండ్ వరకూ ర్యాలీ చేశారు. ర్యాలీ ముగించుకొని గ్రౌండ్‌కు చేరుకున్న అనంతరం కామ్రేడ్ నర్మద కెఎఎంఎస్ జెండాను ఆవిష్కరించగానే కామ్రేడ్సంతా జెండాకు పిడికిలెత్తి లాల్‌సలాం చేస్తూ 'నారీ ముక్తి జెండా హమ్ పహరాంగే...' అంటూ గొంతు విప్పారు. అనంతరం కామ్రేడ్ నర్మద ప్రసంగిస్తూ విప్లవోద్యమాన్ని, అందులో భాగంగా మహిళా ఉద్యమాన్ని అణచివేయడానికి పాలకవర్గాలు ఎన్ని పథకాలు పన్నుతున్నాయో వివరించి సల్వాజుడుం నడుమనే మనం మహిళా ఉద్యమాన్ని మరింతగా బలోపేతం చేశామని ప్రస్తుతం గ్రీన్‌హంట్ నడుమ కూడా మహిళా ఉద్యమాన్ని బలోపేతం చేయగలమనే ఆత్మవిశ్వాసాన్ని ప్రకటించింది. ఆ తర్వాత కామ్రేడ్ సరిత

---

⇨

ఏప్రిల్ 19న చింతగుప్ప పోలీసు స్టేషన్‌కు దగ్గర్లో వున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తా, ఆమెకు సహాయంగా వుండే మరొక యువతి తమ డ్యూటీలో భాగంగా చింతగుప్పకు వెళ్లినపుడు పోలీసులు పట్టుకొని పాశవిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఈ ఘోర కృత్యానికి ఆ గ్రామ సర్పంచ్ పొడియం పండా, ఆయన భార్య ప్రత్యక్ష సాక్షులుగా వుండినారు. వాళ్లు ఆ యువతులను కాపాడ్డానికి పోలీసులతో తీవ్రంగా గొడవపడ్డారు. కానీ పోలీసుల పాశవిక బలం ముందు ఓడిపోయారు. ఆ తర్వాత వాళ్లు ఈ విషయాన్ని విలేకరులకు కూడా చెప్పారు. విషయాన్ని బహిర్గతం చేసిన విలేకరులూ, ఆ సర్పంచ్ జంట కూడా ప్రస్తుతం పోలీసుల వేధింపులను ఎదుర్కుంటున్నారు.

ఈ సంవత్సర ప్రారంభం నుండీ గ్రీన్‌హంట్‌లో భాగంగా జరిగిన హత్యలూ, అత్యాచారాలూ ఇవి మాత్రమే కావు. ఇంకా మరెన్నో వుంటాయి.

ఈ విధంగా దారుణ, మారణకాండను కొనసాగిస్తున్న గ్రీన్‌హంట్ ఆదివాసీల అస్తిత్వాన్నీ, తద్వారా దేశ భవిష్యత్తునూ పెను ప్రమాదంలో పడవేసింది. దీనిని ఓడించడం ప్రస్తుతం దేశ ప్రజలందరి ముందూ వున్న కర్తవ్యం. ❍

స్థూపావిష్కరణ చేసి అమరుల త్యాగాలను కొనియాడుతూ ప్రసంగించింది.

ప్రారంభ సభ ముగిసిన అనంతరం ప్రతినిధులనూ, ఆహ్వానితులనూ 'ఆహ్వాన్ కర్తే హై...' అంటూ సిఎన్ఎం కామ్రేడ్స్ గానం చేస్తుండగా, కామ్రేడ్ నర్మద ఒక్కొక్కరికీ లాల్‌సలాం చేస్తూ హాల్లోకి ఆహ్వానించింది.

కెఎఎంఎస్ కార్యవర్గం ఈ కింది ఎజెండాను రూపొందించింది.

1.ప్రారంభోపన్యాసం 2. బ్యాడ్జీల ప్రదానం 3. అధ్యక్షవర్గం ఎన్నిక 4. ఎస్‌జడ్‌సి సందేశం 5. సౌహార్ద ప్రతినిధుల సందేశం 6. పర్యవేక్షకుల సందేశాలు 7. అమర వీరుల తీర్మానం 8. జైలు కామ్రేడ్స్‌కు జేజేలు – తీర్మానం 9. డివిజన్ కార్యకలాపాల నివేదికలు 10. జోన్ నివేదిక 11. ప్రణాళిక నిబంధనావళి 12. రాజకీయ తీర్మానం. 13. మహిళా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో వస్తున్న సమస్యలు 14. మహాసభ తీర్మానాలు 15. నూతన కార్యవర్గం ఎన్నిక 16. నూతన కార్యవర్గం ప్రతిజ్ఞ 17. ముగింపు ఉపన్యాసం 18. పర్యవేక్షకుల ప్రసంగాలు 19. సౌహార్ద ప్రతినిధుల ప్రసంగాలు

పై ఎజెండాను అనుసరించి కెఎఎంఎస్ జోన్ ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ సమిత మహాసభను ప్రారంభిస్తూ మాట్లాడింది. కామ్రేడ్ నర్మద ప్రతినిధులూ, పర్యవేక్షకులూ, సౌహార్ద ప్రతినిధులకూ బ్యాడ్జీలను అలంకరించింది. ఆ తర్వాత మహాసభ, కామ్రేడ్స్ కాంత, సుమిత్ర, మీనా, కన్నీ, సన్నీలతో కూడిన అధ్యక్షవర్గాన్ని ఎన్నుకుంది. అధ్యక్షవర్గం తరపు నుండి కామ్రేడ్ కాంత మహాసభ ముందు ఎజెండాను ప్రవేశపెట్టింది. ఎజెండాను ప్రతినిధులు ఆమోదించిన తర్వాత మహాసభ టైం టేబుల్‌ను ప్రకటించడంతో ప్రారంభదినపు మహాసభ కార్యక్రమాలు ముగిశాయి.

ఎస్‌జడ్‌సి తరపు నుండి సెక్రెటేరియట్ సభ్యురాలు, జోన్ జనతనా సర్కార్ సన్నాహక కమిటీ ఉపాధ్యక్షురాలు కామ్రేడ్ మైనా ఇచ్చిన సందేశంతో రెండవరోజు ఉదయపు సెషన్ మొదలయింది. ఆ తర్వాత వరుసగా పర్యవేక్షకులుగా, సౌహార్ద ప్రతినిధులుగా హాజరైన కామ్రేడ్స్ తమ సందేశాలను వినిపించారు.

వీరంతా తమ సందేశాల్లో నేడు దేశంలో నెలకొని వున్న అద్భుతమైన విప్లవ పరిస్థితిని ఉపయోగించుకొని విప్లవోద్యమాన్నీ, ప్రత్యేకించి మహిళా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడానికి కెఎఎంఎస్ తన వంతు కృషి చేస్తుందనే ఆకాంక్షలను వ్యక్తం చేశారు.

ఆ తర్వాత అమరవీరులకు జోహార్లు, జైలు కామ్రేడ్స్‌కు సంఘీభావం చెప్తూ చేసిన తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

మధ్యాహ్నం సెషన్ మరికాసేపట్లో ముగుస్తుందనగా ఎజెండాలోని 8వ అంశం – డివిజన్ కార్యకలాపాల నివేదికలు – సభ ముందుకు వచ్చింది. డివిజన్ల వారీగా ప్రతినిధులందరూ నివేదికలను సభ ముందు వుంచారు. అనంతరం కామ్రేడ్ నర్మద జోన్ నివేదికను ప్రవేశపెట్టారు. ఇలా రెండవరోజు సాయంత్రం మొదలైన కార్యకలాపాల నివేదికలు నాలుగవ రోజు ఉదయం సెషన్‌తో పూర్తి అయ్యాయి.

ఈ నివేదికల ద్వారా ప్రస్ఫుటంగా కనబడిన కొన్ని అంశాలు ఏంటంటే – గత సల్వాజుడుం, నేటి గ్రీన్‌హంట్ కారణంగా సంఘ కార్యకలాపాల్లో అధికభాగం మహిళల ప్రతిఘటనే వుంది. ముఖ్యంగా తమ భర్తలనో, పిల్లలనో పట్టుకెళ్తున్న సాయుధ బలగాలతో మహిళలు నిరాయుధంగానే ధైర్యంగా పోరాడ్డం అనేది ఒక సాధారణాంశంగా వుంది. మృతదేహాల స్వాధీనం కోసం పోలీసుస్టేషన్లూ, పోలీసు క్యాంపుల ముందు ప్రాణాలకు తెగించి ఆందోళనలు చేపట్టడం కూడా సర్వసాధారణ విషయంగా మారిపోయింది. అంతేకాదు యుద్ధం అనేక సమస్యలను అవలీలగా పరిష్కరిస్తున్న తీరు కూడా ఆసక్తికరమైనదే. ఆదివాసీ సమాజంలో విత్తనాలు చల్లడం, కల్లంలోకి వెళ్లడం వంటి పనులు మహిళలకు నిషిద్ధం. ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావడం కోసం కెఎఎంఎస్ ప్రయత్నిస్తున్నది కూడా. కానీ నేడు యుద్ధం ప్రధానమై పోవడం, పురుషులు వ్యవసాయపు పనులకు ఎక్కువగా సమయం కేటాయించే అవకాశం లేకపోవడంతో వ్యవసాయంలో పితృస్వామ్య సరిహద్దులు చెరిగిపోతున్నాయి. అన్ని పనులూ మహిళల భాగస్వామ్యాన్ని డిమాండ్ చేస్తున్నాయి.

ఆందోళనకరమైన విషయాలు, మహిళా ఉద్యమం వెంటనే దృష్టి పెట్టాల్సిన విషయాలు ఏంటంటే నిర్బంధం కారణంగా నిర్మాణాలు బలహీనపడిన చోట పితృస్వామిక అణచివేత మళ్లీ మొదటకు వస్తోంది. అంతేకాదు రాజ్య వ్యతిరేక పోరాటం ప్రధానం అయిపోయిన చోట పితృస్వామిక వ్యతిరేక పోరాటం మొత్తంగానే మరుగున పడుతోంది. ఇటువంటి మరెన్నో విషయాలు నివేదికల ద్వారా అర్థమై చర్చకు దారితీశాయి.

నాలుగవ రోజు మధ్యాహ్నం సెషన్ ప్రణాళిక నిబంధనావళితో మొదలైంది. కామ్రేడ్ నర్మద కెఎఎంఎస్ ప్రణాళిక నిబంధనావళిని వివరించింది. చర్చ అనంతరం కొన్ని సవరణలతో సభ ప్రణాళికా నిబంధనావళిని ఆమోదించింది.

కామ్రేడ్ విమల రాజకీయ తీర్మానాన్ని వివరించడమూ

ప్రతినిధులు ఆమోదించడంతో ఆనాటి కార్యక్రమాలు ముగిశాయి.

మహాసభ అయిదవ రోజున మహిళా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంలో వస్తున్న సమస్యల గురించి విస్తృతమైన చర్చ జరిగింది. గ్రామస్థాయి నుండి సంఘాలూ, కమిటీల ఫంక్షనింగ్‌లో ఎటువంటి సమస్యలు వస్తున్నాయి? సంఘాలూ, కమిటీలను బలోపేతం చేసుకోవడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలి? జోన్‌లో వున్న పట్టణాల్లోని మహిళల్లోకి ఉద్యమాన్ని ఎలా విస్తరింపచేయాలి? కార్పెట్ సెక్యూరిటీ నడుమనే రహస్య పని విధానంతో ఎలా మహిళా ఉద్యమాన్ని విస్తరింపచేయాలి? మారుతున్న పరిస్థితుల్లో ఉద్యమాన్ని ఎలా బలోపేతం చెయ్యాలి? ప్రభుత్వ మహిళా సంఘాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తల పట్ల మన వైఖరి ఎలా వుండాలి అనే అంశాలపై విస్తృతమైన చర్చ జరిగింది. మహిళల్ని పక్కదారులు పట్టించడంలో, మహిళా ఉద్యమాన్ని నీరుకార్చడంలో ప్రభుత్వ సంస్కరణలు, హిందూ మతం, సామ్రాజ్యవాద సంస్కృతుల పాత్ర ఉద్యమ ప్రాంతంలో ఎలా పెరుగుతున్నదో నిర్దిష్టమైన చర్చ జరిగింది. అంతేకాదు ఉపాధిని వెతుక్కుంటూ దూర ప్రాంతాలకు వలసవెళ్తున్న యువత ఎన్ని రకాల చెడు ప్రభావాలకు గురవుతున్నారో, అవన్నీ ఉద్యమానికి ఎంత ఆటంకంగా వున్నాయో కూడా వివరంగా చర్చించారు. చర్చలో పాల్గొన్న ప్రతినిధులందరూ ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి కొన్ని ప్రతిపాదనలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకూ జరిగిన ఈ చర్చకు కామ్రేడ్ నర్మద ఒక స్పష్టతను ఇస్తూ ఆఖరులో మాట్లాడింది. ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవడంలో భాగంగా ముఖ్యంగా మహిళలను పోరాటాల్లోకి ఆందోళనల్లోకి విస్తృతంగా కదిలించాలనీ, కార్యకర్తలను రాజకీయంగా విద్యావంతం చేసుకోవాలనీ, కింది స్థాయి నుండి నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాలనీ, నూతన ప్రాంతాలకూ, నూతన తరగతులకూ ఉద్యమాన్ని విస్తరింపజేయాలనీ, పలు సమస్యలకూ, రాజ్య దమనకాండకు వ్యతిరేకంగా విస్తృతమైన ఆందోళనలను చేపట్టాలని ఆమె నొక్కి చెప్తూ చర్చను ముగించడంతో ఆనాటి కార్యక్రమాలు పరిసమాప్తం అయ్యాయి.

ఆరవ రోజున అంటే 13వ తేదీన ఉదయం కార్యవర్గం, మొత్తం 17 తీర్మానాలను మహాసభ ముందు వుంచింది. చిరు సవరణలతో అన్ని తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

ఆ తర్వాత నూతన కార్యవర్గం ఎన్నికైంది. అనంతరం నూతన కార్యవర్గం అధ్యక్షురాలిగా కామ్రేడ్ నర్మదను ఎన్నుకుంది. ఎన్నికైన నూతన కార్యవర్గంతో కామ్రేడ్ మైనా ప్రతిజ్ఞ చేయించింది.

మధ్యాహ్నం సెషన్ కామ్రేడ్ మైనా ముగింపు ఉపన్యాసంతో మొదలైంది. ఆ తర్వాత వరుసగా మరి కొందరు కామ్రేడ్స్ మాట్లాడారు. వీరంతా మహాసభ విజయవంతంగా ముగిసినందుకు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతినిధులందరూ చురుగ్గా చర్చల్లో పాల్గొన్నందుకు అభినందనలు తెలియజేశారు. సల్వాజుడుం ఫాసిస్ట్ దాడి నడుమనే రెండవ మహాసభ చేపట్టిన కర్తవ్యాలను నేరవేర్చిన తీరును, నాటి నుండి నేటి వరకూ సాధించిన విజయాలనూ, సకారాత్మక అంశాలను ప్రశంసించారు. ఇంకా సాధించి వుండాల్సిన అంశాలను గుర్తుచేశారు. నేడు గ్రీన్‌హంట్‌ను ఓడించాల్సిన కర్తవ్యం మన ముందు వుందనీ, ఇంకా భవిష్యత్తులో మరెన్నో ఇటువంటి నిర్బంధాలతో తలపడవల్సి వుంటుందని అన్నారు. ఈ మహాసభ చేపట్టిన కర్తవ్యాల ప్రాధాన్యతను ఎత్తిపట్టారు. కింది నుండి నాయకత్వ శక్తులను పెంపొందింపజేసుకోవాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. మారుతున్న పరిస్థితుల్లో మరింత ప్రతిభావంతంగా కెఎఎంఎస్ మహిళలను సంఘటితం చేస్తుందనీ, తన కార్యక్షేత్రాన్ని విస్తరించుకుంటుందనీ ఆకాంక్షించారు.

అనంతరం కామ్రేడ్ నర్మద వందన సమర్పణ చేస్తూ మహాసభను విజయవంతం చేసిన ప్రతినిధులకూ, ఆహ్వానితులకూ, సప్లయ్ బాధ్యతలను తీర్చిన, రక్షణ బాధ్యతలను చేపట్టిన పిఎల్‌జిఎ కామ్రేడ్స్‌కు, విప్లవాభివందనాలు తెలియజేసింది. ఆ తర్వాత ప్రతినిధులందరితో ప్రతిజ్ఞ చేయించింది.

అనంతరం ప్రతినిధులూ కమ్యూన్‌లోని కామ్రేడ్స్ అందరూ ర్యాలీగా గ్రౌండ్‌కు చేరుకున్నారు. గ్రౌండ్‌లో బారులు తీరి నిలబడిన కామ్రేడ్స్‌కు కమ్యూన్ కమాండర్ నూతన కార్యవర్గాన్ని పరిచయం చేసింది. కామ్రేడ్ మైనా కార్యవర్గంతో ప్రతిజ్ఞ చేయించింది. నూతన కార్యవర్గమంతా కమ్యూన్‌ను ఉద్దేశించి క్లుప్తంగా ప్రసంగించారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్తామని వారంతా నొక్కిచెప్పారు.

చివరగా కామ్రేడ్ నర్మద మాట్లాడుతూ సల్వాజుడుం, గ్రీన్‌హంట్ నిర్బంధం మధ్యనే రెండవ మహాసభ కర్తవ్యాలను నెరవేర్చి, మహిళా సంఘాన్ని మరింత బలోపేతం చేసిన తీరును వివరించింది. అలాగే నేటి ప్రపంచ, దేశ పరిస్థితులను ముఖ్యంగా ఆర్థిక సంక్షోభం ప్రజల జీవితాలపై వేస్తున్న ప్రభావాన్ని వివరించింది. ఈ నేపథ్యంలో దండకారణ్యంలోని సహజ సంపదలను దోచుకోవాలనే దోపిడీ వర్గాల కుటిల ప్రయత్నాల వలన నిర్వాసిత సమస్య ప్రమాదభరితంగా ముంచుకువస్తోందనీ దాన్ని ఎదుర్కోవాలని పిలుపునిచ్చింది. జోన్‌లో మహిళల పరిస్థితిని వివరిస్తూ మహిళలపై కుటుంబ హింస, గ్రామపెద్దల పెత్తనం, రాజ్యహింస

⇨

# గ్రీన్‌హంట్‌ను ఖంగు తినిపించిన కొంగెర ఆంబుష్

సోనియా – మన్మోహన్ – చిదంబరం ముఠా భారత ప్రజలపై తలపెట్టిన గ్రీన్‌హంట్ అణచివేత పథకాన్ని ఓడించే దృఢ నిశ్చయంతో, దండకారణ్యంలోని తాడిమెట్ల వద్ద 2010 ఏప్రిల్ 6న సాహసోపేతంగా దాడి చేసి 76 మందిని హతమార్చిన పిఎల్‌జిఎ, అదే ఒరవడిని కొనసాగిస్తూ మాడ్ అటవీ ప్రాంతంలోని కొంగెర వద్ద మరో సాహసోపేత దాడిని విజయవంతం చేసింది.

2010, జూన్ 29న తూర్పు బస్తర్ డివిజన్ పరిధిలోని నారాయణపూర్ జిల్లా ధౌడాయి సమీపంలోని కొంగుర వద్ద 39వ బెటాలియన్‌కు చెందిన ఒక కంపెనీపై పిఎల్‌జిఎ చేసిన ఈ దాడిలో ఒక అసిస్టెంట్ కమాండెంట్‌తో సహా 28 మంది సి.ఆర్.పి.ఎఫ్. పోలీసులు హతమయ్యారు. మరో ఏడుగురు పోలీసులు గాయపడ్డారు. వివిధ రకాలకు చెందిన 26 తుపాకులు –తొమ్మిది ఏకేలు, మూడు ఎస్.ఎల్.ఆర్.లు, పది ఇన్సాస్‌లు, రెండు ఇన్సాస్ ఎల్.ఎం.జి.లు, రెండు 2 ఇంచ్ మోర్టార్లు, 108 మాగ్జిన్లు, 1053 తూటాలు, 12 గ్రెనేడ్లు సహా మరికొంత యుద్ధ సామాగ్రి పిఎల్‌జిఎ స్వాధీనమైంది. ప్రజల బతుకులను బుగ్గి చేస్తున్న గ్రీన్‌హంట్‌ను ఓడించాలనే మొక్కవోని దీక్షతో శత్రువు గుండెలపైకి దూసుకుపోయి పోరాడి ఈ ఆంబుష్‌ను విజయవంతం చేసే క్రమంలో ముగ్గురు యువ వీర కిశోరాలు – కామ్రేడ్ బండు (సివై.పి.సి.ఎం.), కామ్రేడ్ శంకర్ (సివై.పి.సి.ఎం.), కామ్రేడ్ రమేష్ (సెక్షన్ కమాండర్)లు తమ నులి వెచ్చని నెత్తుటిని ధారపోసి వీరమరణం పొంది పీడిత ప్రజల చేతికి ఈ విజయ కేతనాన్ని అందించారు.

శత్రువుకు భారీగా నష్టం కలిగించి, ఈ దాడిని విజయవంతం చేసిన ప్రజా యుద్ధ చరిత్రకు ఒక సాహస అధ్యాయాన్ని జోడించి, పిఎల్‌జిఎ సాయుధశక్తిని పెంచిన వీరగెరిల్లాలకు విప్లవాభినందనలు తెల్పుదాం. ఈ విజయానికి తమ త్యాగాన్ని జోడించిన కామ్రేడ్స్ బండు, శంకర్, రమేష్‌లకు తలవంచి వినమ్రంగా జోహార్లర్పిద్దాం.

ప్రజలపై తలపెట్టిన గ్రీన్‌హంట్ యుద్ధంలో భాగంగా దండకారణ్యంలో సాయుధ బలగాలు పాల్పడుతున్న బీభత్స హింసాకాండ గురించి పసిపిల్లలకు కూడా తెల్సు. ఇందులో భాగంగా జోన్‌లోని దక్షిణ, పశ్చిమ రీజియన్లతో పాటు, ఉత్తర రీజియన్ భూభాగంలోనూ ప్రజలపై ఘోరమైన హింసాకాండకు పాల్పడ్డ సంఘటనలు ఎన్నో వున్నాయి. 2009లో నారాయణపూర్ జిల్లాలోని ఇన్నర్ గ్రామంలో దిలీప్, సోనారూ అనే ఇద్దరు యువకుల్ని కాల్చి చంపారు. ఫిబ్రవరి

---

⇨

పెరిగిపోతున్నాయని దీన్ని ఎదిరించడానికి మహిళలను మరింత సమర్థవంతంగా సంఘటితం చేయాలని నొక్కిచెప్పింది. ప్రజాయుద్ధానికీ ప్రజాసంఘాలకు మధ్యనున్న సంబంధాన్ని గుర్తుచేసి, ప్రస్తుత పరిస్థితులను విప్లవానికి అనుకూలంగా ఉపయోగించుకునే లక్ష్యంతో రూపొందించుకున్న మహాసభ కర్తవ్యాలను వివరించింది. చివరగా గ్రీన్‌హంట్ దమనకాండ నడుమనే దాని ప్రభావం ఏమాత్రం పడకుండా, శత్రువుకు సంబంధించిన ఏ చిన్న వత్తిడికీ గురికాకుండా సమర్థవంతంగా రక్షణ బాధ్యతలను నెరవేర్చిన పిఎల్‌జిఎ కామ్రేడ్స్‌కు, మరెన్నో రకాలుగా మద్దతునిచ్చి మహాసభను విజయవంతం చేసిన కమ్యూన్ పరిసర గ్రామాల ప్రజలకు విప్లవాభివందనాలను తెలియజేస్తూ తన ప్రసంగాన్ని ముగించింది. జెండాను అవనతం చేయడంతో మహాసభ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిపోయాయి.

మహాసభ ముగిసిన అనంతరం ప్రతినిధి కామ్రేడ్స్‌కు అయిదురోజుల పాటు వర్క్‌షాపు జరిగింది. కెఎఎంఎస్ కిందిస్థాయి కామ్రేడ్స్ తమ బాధ్యతను నిర్వర్తించడంలో ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని సంఘనిర్మాణాలు చేయడం ఎలా? ఎజెండా రూపొందించుకోవడం, తీర్మానాలు రాయడం ఎలా? రిపోర్టులు రాయడం ఎలా? ఉపన్యాసాలు ఇవ్వడం ఎలా? తదితర అంశాలతో వర్క్‌షాపు ఎజెండాను కార్యవర్గం రూపొందించింది.

ఇక మహాసభ ప్రారంభం నుండి వర్క్‌షాపు ముగిసే వరకూ సిఎన్‌ఎం కార్యకర్తలతో పాటు మరి కొందరు ఔత్సాహిక కామ్రేడ్లు, ప్రతీరోజూ సాయంత్రం గ్రౌండ్‌లోనే కాక మహాసభ హాల్లో మధ్య మధ్యనా, పాటలూ, నృత్యాలూ, నాటికలతో కూడిన సాంస్కృతిక ప్రదర్శనలతో కమ్యూన్ వాతావరణానికి తమ వంతు ఉత్తేజాన్నీ, ఉల్లాసాన్ని చేకూర్చారు.

ఇలా మొత్తంగా కమ్యూన్‌లోని ప్రతీ కామ్రేడ్ సహకారంతో, కమ్యూన్ బయట వున్న మరెందరో కామ్రేడ్స్, ప్రజల సహకారంతో మహాసభనూ, వర్క్‌షాపునూ విజయవంతంగా ముగించుకొని నూతన కర్తవ్యాలతో, నూతన ఉత్సాహంతో కెఎఎంఎస్ కార్యకర్తలు తమ తమ కార్యక్షేత్రాలకు తిరుగు ప్రయాణం అయ్యారు. ❍

3న మాడ్ డివిజన్‌లోని ఇంద్రావతి ఏరియాలో తాకిలోడ్ అనే గ్రామంలో ఏడుగురు ఆదివాసుల్ని దారుణంగా హత్య చేశారు. ఫిబ్రవరి 5న నారాయణపూర్ జిల్లాలోని ఓంగ్‌నార్ గ్రామంలో ఇద్దరు యువతులతో సహా 5గురిని వెంటాడి కాల్చిచంపారు. ఇదే జిల్లాలో ఫిబ్రవరి 10న కుమిలి అనే మావోయిస్టు యువ కార్యకర్తను అత్యాచారం చేసి చంపారు. మే4న రాజుబేడ గ్రామంలో లాల్‌సింగ్ అనే యువకుడితో సహా ఇద్దరిని హత్య చేశారు. ఇవన్నీ ఈ దాడిని విజయవంతం చేసిన కొంగెర ప్రాంతానికి సమీపంలో జరిగిన దారుణాలే. ఇంకా ఎన్నో గ్రామాలపై దాడి చేసి ఇళ్లను తగులబెట్టడం, ప్రజల్ని ఎత్తుకుపోయి పోలీసు స్టేషన్లలో పెట్టి చిత్రహింసలు పెట్టడం, అక్రమ కేసులను బనాయించడం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడ్డం ఇక్కడ సర్వ సాధారణం అయిపోయింది. ఇలా విచ్చలవిడిగా దాడులు చేస్తోన్న భద్రతా బలగాలకు బుద్ధి చెప్పాలనే ప్రజల బలీయమైన ఆకాంక్షలను నెరవేర్చడం కోసం పిఎల్‌జిఎ ఈ దాడి చేసింది.

జూన్ 29న ఝూరఘాటీ నుండి ధౌడాయి (డౌలా) వైపుకు వస్తోన్న సి.ఆర్.పి.ఎఫ్. బలగాలపై కొంగెర సమీపంలో మధ్యాహ్నం దాదాపు ఒంటి గంటికు పిఎల్‌జిఎ బలగాలు దాడిని ప్రారంభించాయి. చిన్న చిన్న పొదలు, పొలం గట్లతో కూడిన మైదాన ప్రాంతంలో దాదాపు ఇరువర్గాల మధ్య హోరాహోరీగా నాలుగు గంటల పాటు పోరాటం జరిగింది. పిఎల్‌జిఎ అసాల్ట్ ప్రారంభమైన మొదటి దశలోనే కొందరు పోలీసులు పారిపోయారు. ఆ తర్వాత మిగిలిన వారికి ఇక పారిపోయే అవకాశాన్ని ఇవ్వకుండా పిఎల్‌జిఎ చుట్టుముట్టి సంహరించింది. శత్రు బలగాలు పిఎల్‌జిఎ అడ్వాన్సును నిలువరించడం కోసం విపరీతంగా కాల్పులు జరిపాయి. మొత్తంగా ఈ దాడిలో మూడు వేలకు పైగా తూటాలను కాల్చాయి. 25-30 గ్రెనేడ్లనూ, 10-12 మోర్టార్ షెల్స్‌ను ప్రయోగించాయి. అయినప్పటికీ పిఎల్‌జిఎ పోరాట చేవ ముందు శత్రువు తలవంచక తప్పలేదు. సంఘటనా స్థలానికి మూడు కిలోమీటర్ల దూరంలో డౌల పోలీస్ స్టేషన్, పన్నెండు కిలోమీటర్ల దూరంలో వెదమకోట్ సిఆర్‌పిఎఫ్ క్యాంపు, 32 కిలోమీటర్ల దూరంలో నారాయణపూర్ జిల్లా హెడ్‌క్వార్టర్ వున్నాయి. అయినప్పటికీ నాలుగు గంటలపాటు మొండిగా పోరాడిన సిఆర్‌పిఎఫ్ బలగాలకు సహాయంగా ఎక్కడి నుండీ అదనపు బలగాలు రాలేదు.

గ్రీన్‌హంట్‌పై దండకారణ్యంలోని ఉత్తర రీజియన్‌లో సాధించిన తొలి పెద్ద విజయం ఇది. కనుక రీజియన్ లోని ప్రజల్లోనూ, పిఎల్‌జిఎ బలగాల్లోనూ ఈ విజయం మంచి ప్రభావాన్ని వేసింది. ఇటీవల శత్రువు విచ్చలవిడిగా చేస్తున్న దాడుల మధ్య నిర్మాణాలు పునఃసంఘటితం కావడానికి ఈ విజయం తప్పక దోహదం చేస్తుంది. ఈ విజయం భవిష్యత్తులో మరెన్నో విజయాలకు బాటలు వేస్తుందని ఆశిద్దాం. ❍

## ప్రజల హంతకుడు కోయ కమాండో కమాండర్ ఇస్మాయిల్‌ఖాన్ ఖతం

బస్తర్‌లో ప్రజాయుద్ధాన్ని దెబ్బతీసి, విప్లవోద్యమాన్ని అణచాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కోయ కమాండోల కంపెనీ కమాండర్ ఇస్మాయిల్‌ఖాన్‌ను ప్రజా గెరిల్లాలు అత్యంత సాహసంగా శత్రు శిబిరంలోనే మట్టుబెట్టారు.

ఎర్రబోరు నివాసి అయిన ఇస్మాయిల్‌ఖాన్ సల్వాజుడుం గూండాగా 2006 నుండి ప్రజలపై దాడులు చేస్తూ ఎస్.పి.ఓగా రిక్రూట్ అయ్యాడు. అప్పటి నుండి సల్వాజుడుం మారణకాండలో భాగంగా వందలాది గ్రామాలపై దాడులు, ఊచకోతలు, మహిళలపై అత్యాచారాలు, హత్యలు, గృహ దహనాలు, ఆస్తుల లూటీలు చేయడంలో గూండాలకు నాయకత్వం వహించాడు. ముఖ్యంగా 2008 అక్టోబర్ 6న కొంట ఏరియా పోలంపల్లి గ్రామ పరిధిలో, 2009 అక్టోబర్ 1న కొంట పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిన దాడి, లూటీల్లో పాల్గొన్నాడు. అలాగే 2009 జనవరి 8న కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో సింగారం గ్రామం వద్ద ముగ్గురు మహిళలతో సహా 18 మంది ఆదివాసులపై అత్యంత కౄరంగా అత్యాచారం, ఊచకోత జరిపిన ఘటనలో ముఖ్య పాత్ర వహించాడు. విప్లవ కవి వరవరరావుకు ఈ కిరాయి హంతకుడు 'ఛత్తీస్‌గఢ్ చిరుత పులులు' పేరుతో బెదిరింపు లేఖ కూడా రాశాడు. 2010 మే 17న దర్భ డివిజన్ గాదిరాస్ పరిధిలో దాడులు, లూటీలు చేసి వెళ్తుండగా గెరిల్లాలు జరిపిన దాడిలో 11 మంది ఎస్.పి.ఓలు చావగా, ఇస్మాయిల్‌ఖాన్ తప్పుకున్నాడు. కాని, 2011 జనవరి 24న సుక్మా పట్టణంలో ఈ దుర్గార్గుణ్ణి పి.ఎల్.జి.ఎ గెరిల్లాలు మట్టి కరిపించి ప్రజాకంటకులకు ప్రజల చేతిలో చావు తప్పదని హెచ్చరించారు.

# గ్రీన్‌హంట్ హత్యాకాండలో అసువులు బాసిన కామ్రేడ్ చైతే !

పితృస్వామ్యాన్ని అణువణువునా జీర్ణించుకున్న రాజ్యహింసకు నిన్న కుమిలి బలైనట్టుగానే నేడు చైతే బలైపోయింది. విప్లవోద్యమాన్ని అణచడంలో భాగంగా పాలకవర్గాలు మహిళలను ప్రత్యేకంగా లక్ష్యం చేసుకోవడం అనేది మనం చరిత్ర పొడుగునా చూస్తున్నదే. పురుషుల మీద ప్రయోగించే అన్ని రకాల హింసా రూపాలతో పాటు మహిళల మీద అదనంగా లైంగిక అత్యాచారం అనే రూపాన్ని బలమైన ఆయుధంగా ప్రయోగిస్తుంది. ఈ 'ఆయుధం' మహిళలను ఎక్కువగా భయపెడుతుంది. కనుక దాన్ని ప్రయోగించి మహిళలను ఉద్యమాలకు దూరం చేయాలనేది పాలక వర్గాల ఎత్తుగడ.

దండకారణ్య విప్లవోద్యమం నేడు దేశవ్యాప్తంగా ఒక బలమైన ప్రభావయుత శక్తిగావుందంటే ఈ ఉద్యమంలో దాదాపు సగభాగంగా వున్న మహిళలు క్రియాశీలక భాగస్వామ్యం కూడా ఒక గణనీయమైన కారణం. కనుక ఈ ఉద్యమాన్ని దెబ్బతీయడానికి మహిళా ఉద్యమాన్ని మహిళ కార్యకర్తలనూ రాజ్యం మొదటి నుంచీ లక్ష్యం చేసుకుంటున్నది. అందులో భాగంగా సల్వాజుడుంలో మహిళల మీద హింస మరింత తీవ్ర స్థాయిలో కొనసాగింది. నేడు గ్రీన్‌హంట్‌లోనూ అదే విధంగా కొనసాగుతోంది.

ప్రజలమీదా, ప్రత్యేకంగా మహిళల మీదా హత్యా, అత్యాచారాలకు పాల్పడడమే కాకుండా, ఆ చర్యలను పరమ బీభత్స పూరితంగా చేయడం కూడా పాలకులు అనుసరిస్తున్న ఒక ఎత్తుగడ. ఆ విధంగా ఒక భయానక వాతావరణాన్ని సృష్టించి ప్రజలను విప్లవానికి దూరం చెయ్యాలనేది పాలకుల ఉద్దేశం.

ఉద్యమ అణచివేతలో భాగంగా పాలకులు రకరకాల సాయుధ గ్యాంగులను పోషించడం కూడా కొత్త విషయం ఏమి కాదు. ఆంధ్రప్రదేశ్‌లో నల్లదండు ముఠాలను మనం చూసే వున్నాం. సల్వాజుడుం కాలంలో జుడుం మూకలను చూసేవున్నాం. ఈ తరహాలోనే ప్రస్తుతం దండకారణ్యంలో పాలకులు కొన్ని హంతకముఠాలను తయారు చేస్తున్నారు. ఉన్నత స్థాయి పోలీసు అధికారులు ఈ ముఠాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నారు. పాలకవర్గాలు ప్రజలపై తలపెట్టిన బహుముఖ దాడిలో భాగమిది. సాయుధ ప్రభుత్వ బలగాలు ఉద్యమప్రాంతంలో అడుగుపెట్టి ఎదురుదెబ్బలు తింటున్న నేపథ్యంలో ఈ హంతక ముఠాలపై పాలకులు ఎక్కువగా ఆధారపడుతున్నారు. విప్లవోద్యమం కారణంగా తమ ప్రయోజనాలు దెబ్బతిని ప్రజావ్యతిరేకులుగా మారిన వారినీ, లంపెన్ శక్తులనూ పోలీసు అధికారులు చేరదీసి ఈ ముఠాలను ఏర్పాటు చేస్తున్నారు. సాధారణ దుస్తులలో వుండి ప్రజలలో కల్సిపోయే వీరు ఎవరికీ అనుమానం రాకుండా ఈ ప్రాంతంలో సంచరించే అవకాశం వుంటుంది. కనుక ఒంటరిగా దొరికే మహిళా కార్యకర్తలను అత్యాచారం చేసి హత్య చేసే లక్ష్యాన్ని ఈ ముఠాలకు పోలీసు అధికారులు ఇస్తున్నారు.

ఇటువంటి ఒకముఠా కేశ బైర నాయకత్వంలో పని చేస్తున్నది. దల్లు, దుర్గా, కొత్వాల్, బందులు ఈ ముఠా సభ్యులు. ఈ ముఠా నారాయణ్‌పూర్ ఎస్పీ రాహుల్ భగత్ దిశా నిర్దేశనంలో పని చేస్తోంది. ఈ అయిదుగురూ మాడ్ డివిజన్‌లోని వివిధ గ్రామాలకు చెందిన వారే. వీళ్లందరికీ తమ తమ గ్రామాల్లో హత్యలూ, అత్యాచారాలూ, దొంగతనాలకు పాల్పడిన చరిత్ర వుంది. ఈ కారణంగా వేర్వేరు సందర్భాల్లో ప్రజలు వీళ్లందరినీ శిక్షించపూనుకున్నారు. అయితే ప్రజల చేతులనుండి తప్పించుకున్న వీళ్లు పోలీసుల శరణు జొచ్చి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. అప్పటినుండే నారాయణ్‌పూర్, ఓర్చాలలో వుంటూ ప్రజలను అరెస్టులు చేయించడం, పోలీసులతో కొట్టించడం, ఇన్ఫార్మర్లుగా తయారుచేయడం వంటి ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఈ ముఠాకు పోలీసు అధికారులు మహిళా కార్యకర్తలను చంపే లక్ష్యాన్ని ఇచ్చారు.

ఇందులో భాగంగా 2010 ఫిబ్రవరి 10న మాడ్ డివిజన్‌లోని దుమ్‌నార్ గ్రామంలో వ్యవసాయ విభాగానికి చెందిన కుమిలి అనే యువకార్యకర్తను ఈ హంతక ముఠా అత్యాచారం చేసి క్రూరంగా హత్యచేసింది. ఆతర్వాత కొద్ది రోజులకు ఈ ముఠాలోని పిర్తు అనే సభ్యుడిని పి.ఎల్.జి.ఎ పట్టుకొని చంపేసింది.

తర్వాత ఈ ముఠాకు ఇచ్చిన లక్ష్యం దండకారణ్య ప్రెస్ విభాగానికి చెందిన కామ్రేడ్స్. దండకారణ్య విప్లవోద్యమం సాధిస్తున్న విజయాలను బయటి ప్రపంచానికి చాటడంలోనూ, విప్లవోద్యమాన్ని అణచడం కోసం పాలకవర్గాలు పాల్పడుతున్న దారుణాలను బహిర్గతం చేయడంలోనూ దండకారణ్య ప్రెస్ విభాగపు కృషి ప్రధానమైనది. అందుకే ప్రెస్ విభాగం కామ్రేడ్స్ ఈ ముఠాకు లక్ష్యమయ్యారు.

నారాయణపూర్ నుండి బయల్దేరిన పై అయిదుగురూ, ఇక్కడి గ్రామాల్లో వుంటూ రహస్యంగా ఇన్ఫార్మర్లుగా పనిచేస్తున్న మోడ్డా, సుక్కు, కొరిమే, కోసా అనే మరో నల్గురిని తమతో కలుపుకొని 'వేట' కు బయల్దేరారు. దాదాపు పది రోజుల పాటు ప్రెస్ నడుస్తున్న క్యాంపు చుట్టు పక్కల అత్యంత రహస్యంగా సంచరించిన అనంతరం ఈ ముఠా ప్రెస్ విభాగానికి చెందిన కామ్రేడ్ చైతేపై పంజా విసిరింది. ఆ సమయంలో కామ్రేడ్ చైతే ఒంటరిగా క్యాంపు

సమీపంలోని కాలువలో స్నానం చేయడానికి వెళ్లింది. అకస్మాత్తుగా పట్టుకుంటూనే గూండాలు ఆమె నోట్లో గుడ్డలు కుక్కారు. ఆ తర్వాత కొద్దిదూరం ఎత్తుకొని పోయి పాశవికంగా ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడి గొంతు కోసి క్రూరంగా హత్య చేశారు.

ప్రెస్ యూనిట్ సభ్యులు కామ్రేడ్ చైతే కోసం గాలించగా మరుసటి రోజు ఉదయం ఆమె మృతదేహం లభించింది. మృతదేహాన్ని తీసుకువెళ్లి ఆమె సహచర కామ్రేడ్స్, గ్రామస్తులు కన్నీటితో ఆమెకు అంతిమ వీడ్కోలు పలికారు. ఆమె హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామని శపథం చేశారు.

కామ్రేడ్ చైతేను హత్య చేసిన తర్వాత బయటినుండి వచ్చిన అయిదుగురూ పారిపోగా మిగతా నల్గురు తమ దుర్మార్గాన్ని ఎవరూ పసిగట్టలేదని భావించి తమ తమ ఇండ్లలోనే మరో దుర్మార్గం కోసం కాచుకొని వుండిపోయారు. కానీ ప్రజలు ఈ ద్రోహులను పసిగట్ట గల్గారు. వీళ్లను పట్టుకొని విచారిస్తే చేసిన నేరాన్ని ఒప్పుకోవడంతో పాటు కేశ బైర ఇచ్చిన తలా 10 వేల రూపాయలను కూడా కక్కారు. ప్రజా న్యాయస్థానం ఈ నల్గురికీ మరణశిక్షను విధించింది. కేశ బైర, కేశ బైర లాంటి వాళ్లను తయారు చేస్తోన్న విశ్వరంజన్ లాంగ్‌కుమేర్, రాహుల్ భగత్‌లకు కుడా ఈ శిక్ష తప్పదని ప్రకటించింది.

ముప్పయ్యేళ్ల కామ్రేడ్ చైతే ఉత్తర బస్తర్ జిల్లా ఎన్‌హూర్ గ్రామంలో పుట్టింది. తల్లిదండ్రులు ఆమెకు పెట్టుకున్న పేరు లలితా మాడావి. ఎన్‌హూర్ గ్రామంలో విప్లవ సంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయి. ఈ ప్రభావంతో మొదట కె.ఎ.ఎమ్.ఎస్ లో కొంత కాలం పాటు పని చేసిన కామ్రేడ్ చైతే 1999 లో పూర్తికాలం కార్యకర్తగా విప్లవోద్యమంలో పాలు పంచుకోవాలని నిర్ణయించుకుంది. స్థానిక పార్టీ ఆమెను రిక్రూట్ చేసుకొని కె.ఎ.ఎమ్.ఎస్ లో మహిళలను సంఘటితం చేసే మహిళా దళం సభ్యురాలిగా నియమించింది. ఆమెలోని కష్టపడే తత్వం, నిబద్ధతను పరిశీలించిన పార్టీ 2002 లో ఆమెను ప్రెస్ యూనిట్‌కు బదిలీ చేసింది. ప్రెస్ విభాగంలో ఆమె పలు రకాల టెక్నికల్ పనులనూ, ముద్రణకు సంబంధించిన పలురకాల పనులను శ్రద్ధగా నేర్చుకుంది. ప్రెస్ యూనిట్ నడుపాలంటే పలురకాల సామాన్లను మోయడం, తరలించడం, భద్రపరచడం అవసరం. ఈ పనులన్నింటిలో ఆమె ముఖ్యపాత్ర వహించింది. పత్రికలు ముద్రించే సమయంలో తరచూ రాత్రంతా మేలుకొని పని చేయాల్సి వుంటుంది. అలా కామ్రేడ్ చైతే పార్టీ, ప్రజలకోసం ఎన్నో రాత్రుళ్లు మేలుకొని పని చేసింది.

2007లో కామ్రేడ్ చైతే ప్రెస్ యూనిట్ పార్టీ కమిటీ సభ్యురాలైంది. యూనిట్ రక్షణ విషయంలో, దాన్ని సక్రమంగా నడపడంలో, ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో కమిటీ సమావేశాల్లో చురుకైన పాత్ర వహించి యూనిట్ అభివృద్ధిలో తాను భాగస్వామి అయింది.

దాదాపు ఎనిమిదేళ్ళు ప్రెస్ యూనిట్లో పనిచేసింది. ఆమె శ్రమ దండకారణ్య పార్టీ వెలువరించే అనేక పత్రికలు, ప్రచురణల్లో కల్సిపోయి వుంది. లక్షలాది తెల్ల కాగితాలు విప్లవ సాహిత్యంగా రూపుదిద్దుకొని పార్టీ, పి.ఎల్.జి.ఎ కార్యకర్తల, విప్లవ ప్రజల చేతుల్లోకి పుస్తకాలుగా, పత్రికలుగా, కరపత్రాలుగా, పోస్టర్లుగా చేరాయి.

2005లో ఆమె తమ యూనిట్‌లోనే పనిచేస్తున్న మరో కామ్రేడ్‌ను ఇష్టపడి పెళ్లి చేసుకుంది. 15 ఏళ్లుగా నడుస్తోన్న దండకారణ్య ప్రెస్ విభాగంలో కామ్రేడ్ చైతే మొదటి అమరురాలు.

చైతే, చైతేలాంటి మరెందరో కామ్రేడ్స్‌ను హత్యచేసి విప్లవ విజయాన్ని అడ్డుకోగలమని శత్రువు కంటున్న కలలను భగ్నం చేద్దాం. ప్రజల కోసమే జీవితాన్ని అంకితమిచ్చిన కా. చైతేకు మరణం లేదని చాటుదాం.

**కామ్రేడ్ చైతే అమర్ రహే !**

---

పార్టీ లోపల రకరకాల భిన్నాభిప్రాయాల మధ్య వ్యతిరేకతా, ఘర్షణా నిరంతరాయంగా జరుగుతుంటాయి. ఇవి పార్టీలో, వర్గాల మధ్య వైరుధ్యాల, సమాజంలో పాత కొత్తల మధ్య వైరుధ్యాల తాలూకు ప్రతిబింబమే. పార్టీ లోపల వైరుధ్యాలు లేకపోతే, వాటిని పరిష్కరించుకోవడానికి ఏ సిద్ధాంత పోరాటాలు లేకపోతే, పార్టీ జీవితమే కడతేరుతుంది.

-మావో

# మైక్రో ఫైనాన్స్ వలలో చిక్కి విలవిలలాడుతోన్న మహిళలు

మైక్రో ఫైనాన్స్ బాధితుల మరణాలు ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించాయి. జీవితం మీద ఆశతో బతుకు బండిని నడిపించడానికి మైక్రో ఫైనాన్స్ సంస్థల దగ్గర రుణం తీసుకున్న పేదలు ఆ రుణాలు తీర్చలేక, కంపెనీల వేధింపులు భరించలేక అర్థాంతరంగా తమ బతుకులను ముగించుకుంటున్నారు. సెప్టెంబర్–అక్టోబర్ నెలల్లో దాదాపు 40 రోజుల్లోనే 70 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెంతో మంది ఆత్మహత్యా ప్రయత్నాలు విఫలమై ఆసుపత్రిలో చేరారు.

మహిళల ప్రయోజనం, పేదరిక నిర్మూలనలే లక్ష్యంగా అవతరించినట్లు చెప్పుకునే మైక్రో ఫైనాన్స్ సంస్థలు పేద మహిళల బతుకుల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్నాయి.

ప్రపంచబ్యాంకు కనుసన్నల్లో దేశంలో అమలవుతున్న సంస్కరణలలో భాగంగా మైక్రో ఫైనాన్స్ సంస్థలు పుట్టుకొచ్చాయి. 90ల నుండి ఇవి పనిచేస్తున్నా 2003లో రిజర్వ్ బ్యాంకు వీటిని అనుమతినిచ్చిన తర్వాత బలంగా వేళ్లూనుకున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోనే ఈ సంస్థలు ఎక్కువగా వున్నాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా మైక్రోఫైనాన్స్‌ల ద్వారా 50వేల కోట్ల రుణాలు పంపిణీ అవుతుంటే, ఒక్క రాష్ట్రంలోనే 25వేల కోట్లు పంపిణీ అవుతున్నాయి.

రాష్ట్రంలో 90 దశకం ప్రారంభంలో సారా వ్యతిరేక పోరాటంలో వెల్లువెత్తిన మహిళల చైతన్య శక్తిని చూసి ఆందోళన చెందిన పాలకవర్గాలు ఆ చైతన్యాన్ని పక్కదార్లు పట్టించే చర్యల్లో, మైక్రోఫైనాన్స్ సంస్థల ఏర్పాటు కూడా భాగమే. చంద్రబాబు హయాంలో ప్రపంచబ్యాంకుకు ఆంధ్రప్రదేశ్ ప్రయోగశాలగా మారిన సమయంలో ఇవి క్రమంగా విస్తరించాయి. మహిళల స్వయం ఉపాధి కోసం అంటూ మొదట డ్వాక్రా బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు కొంత పొదుపు చేస్తే, మరికొంత ప్రభుత్వం అప్పునిస్తుందనీ, దానితో మహిళల జీవితాలే మారిపోతాయనే భ్రమలను మహిళల్లో, నాటి ప్రభుత్వం కల్పించింది. ఈ భ్రమలకు ఎంతో కొంత లోనైన మహిళలు చాలామందే డ్వాక్రా సంఘాల్లో చేరారు. అట్లా తమ బతుకుల్లో చిరుమార్పయినా వస్తుందేమోనని ఆశించారు. నిజానికి ఈ పొదుపు సంఘాలకు ప్రభుత్వాలు చేసిన ఆర్థిక సహాయం పెద్దగా లేకపోగా మహిళలు పైసా పైసా కూడబెట్టిన ఆ సొమ్ము దోపిడీ వర్గాలకు పెట్టుబడులుగా మారాయి.

ప్రభుత్వం నుంచి రుణసాయాన్ని ఆశించి భంగపడిన ఈ స్వయం సహాయక బృందాలను లక్ష్యం చేసుకొని ఆవురావురుమంటూ మైక్రోఫైనాన్స్ సంస్థలు ముందుకు వచ్చాయి. దాదాపు ఈ సంస్థలన్నీ రుణాలు ఇవ్వడానికి ఒకే విధానం అవలంభిస్తాయి. 10–20 మంది మహిళలను బృందాలుగా చేసి, ఒక్కొక్కరికి 10–20 వేల వరకు రుణాలు ఇస్తాయి. వారం వారం వాయిదాలు చెల్లిస్తూ 40–50 వారాల్లో మొత్తంగా రుణం చెల్లించాల్సి వుంటుంది. ఒకేసారి మొత్తం రుణం చెల్లించడం కష్టమని భావించిన మహిళలు వారానికోసారి చిన్న మొత్తాల్లో చెల్లించడం సులువని భావిస్తారు మొదట. అయితే అందులోకి దిగినాక గానీ అది ఒక పెద్ద ఊబి అనీ, ఎంతకీ దాన్నుంచి బయటపడ్డం సాధ్యం కాదని అర్థం కాదు.

అనేక అవసరాల కోసం పేదప్రజలు రుణాలు చేయడం సాధారణ విషయమే. కానీ కాళ్లరిగేలా తిరిగినా బ్యాంకులు పేద ప్రజలకు రుణాలు ఇవ్వవు. వడ్డీ వ్యాపారులు విపరీతమైన వడ్డీతో పీల్చిపిప్పి చేస్తారు. ఇటువంటి పరిస్థితుల్లో తమ ముంగిట్లోకి వచ్చి రుణాలు తీసుకోండి, వడ్డీ రెండు రూపాయలే, ఒకేసారి కట్టక్కర్లేదు వారం వారం కొంచెం కొంచెం చెల్లిస్తే సరిపోతుంది అని నమ్మబలికిన మైక్రో ఫైనాన్స్ సంస్థలను మహిళలు గత్యంతరం లేక నమ్మారు.

మొదట రుణం ఇచ్చినప్పుడే ప్రాసెసింగ్ ఫీజు, రుణ బీమా, సర్వీస్ ఛార్జీలపేరుతో 10 శాతం మినహాయించుకుంటారు. అంటే ఒక మహిళ పదివేలు రుణం తీసుకుంటే ఆమె చేతికి వచ్చేది తొమ్మిదివేలే. వెయ్యి రూపాయలు మినహాయించుకున్నప్పటికీ, వారం వారం మహిళలు కిస్తీలు చెల్లిస్తున్నప్పటికీ, మొదటి వారం నుండి చివరి వారం వరకూ మొత్తం పదివేల రూపాయలకు వడ్డీ లెక్క కడ్తారు. ఈ ప్రకారం చూస్తే వడ్డీ రేటు 30 శాతం నుండి 40 శాతం వరకూ వుంటుంది. కొన్ని సందర్భాల్లో ఈ వడ్డీ 72 శాతం కూడా వుంటుంది. అందువల్ల యిక అది ఎంతకూ తెగకుండా కొనసాగుతూనే వుంటుంది. పేద ప్రజలు వారం వారం కిస్తీలు కట్టలేని పరిస్థితులు సహజమే, అయితే ఇంటి ముంగిటికొచ్చి 'రుణాలు తీసుకోండి, తీసుకోండి' అంటూ వెంటబడిన ఈ సంస్థల ఏజెంట్లు, ఒక్కసారి మహిళలు తమ వలలో చిక్కిన తర్వాత తమ నిజ స్వరూపాన్ని చూపిస్తారు. ఒక్క వారం కిస్తీ కట్టలేకపోయినా మహిళల పట్ల చాలా కఠినంగా వ్యవహరిస్తారు, అవమానిస్తారు, పీడిస్తారు.

ఒక్కో బృందానికి ఒక్క సంస్థనే కాకుండా నాలుగైదు సంస్థలు కూడా అప్పులిస్తాయి. వారం వారం కిస్తీలు కట్టడం కోసం కూడా మళ్లీ కొత్తగా ఇంకో సంస్థ దగ్గర రుణాలు తీసుకుంటున్నారు. ఇక ఈ విష వలయం నుండి శాశ్వతంగా బయటపడ్డం చాలా మందికి

సాధ్యం కాదు. ఈ బాధల్ని భరించలేక వున్నది తెగనమ్ముకొని కిస్తీలు కడుతున్నారు. ఇండ్లూ, బంగారం, ఉన్న కాస్త భూమి, ఇంట్లో వున్న వస్తువులు, చివరికి పుస్తెలు కూడా అమ్ముకొని కట్టుబట్టలతో మిగులుతున్నారు. ఒక మహిళ, మైక్రో ఉచ్చులో పడి తాము ఒక్కక్కటి ఎలా పోగొట్టుకున్నారో చెప్తూ, తమ వీధిలో మహిళలెవరికీ పుస్తెలు లేవని చెప్పింది. మరో మహిళ తమ ఇంట్లో రెండు స్టీల్ పళ్లాలు తప్ప మరేమీ మిగల్లేదు, వాటిని కూడా అమ్ముదామనుకుంటే ఎవరూ కొనడం లేదని చెప్పింది. ఇలా సర్వం కోల్పోయినా అప్పు తీరని స్థితిలో వేధింపులను తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నవాళ్లు ఎంతో మంది. మరెంతో మంది ఆ ప్రయత్నం విఫలమై ఆసుపత్రుల పాలయి, ఆ ఖర్చు కూడా తోడయి మరింత భారమైన బతుకును ఎలా ఈడ్చాలో అర్థం కాక ఆవేదన చెందుతున్నారు.

ఈ సంస్థలు మహిళలకే రుణాలు ఇస్తాయి కాబట్టి సహజంగా మహిళలే ప్రధాన బాధితులు. ఫైనాన్సర్లు తిట్టే తిట్లు భరించలేకనే ఆత్మహత్యాయత్నం చేసినట్టు బతికి బయటపడ్డ ఎందరో మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పరిస్థితిలో కుటుంబ సంబంధాలు కూడా విచ్ఛిన్నం అవుతున్నాయి. మహిళలు రుణాలు చేసి తమకు ఈ తిప్పలు తెచ్చారని పురుషులు మహిళలను సతాయించడం కూడా వుంటోంది. ఫైనాన్సర్లు ఇంటి మీదికొచ్చి చేసే అల్లరి, అవమానాలను భరించలేక పురుషులు కూడా ఆత్మహత్య చేసుకుంటున్నారు. అలా భర్తలను కోల్పోయిన మహిళలకు బతుకు మరింత భారమవుతోంది. ఇంట్లో పెద్దలే కాదు ఈ అవమానాలకు మనస్తాపం చెంది ఇంటర్మీడియేట్ చదువుతున్న ఒకమ్మాయి కూడా ఆత్మహత్య చేసుకుందంటే పరిస్థితి ఎంత విషమంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

రుణగ్రహీతలు చనిపోవడం వల్ల ఈ సంస్థలకు వచ్చే నష్టం ఏమీ వుండదు. ఎందుకంటే ముందే బీమా చేస్తాయి కనుక. కాబట్టి కూడా అత్యంత అమానుషంగా ఫైనాన్సర్లు మహిళలను చావుకు సైతం ప్రేరేపిస్తున్నారు.

బృందంలోని ఒకరు ఒక వారం కట్టకపోతే ఆ కిస్తీని మిగతా వాళ్లంతా తలా కొంచెం వేసుకొని కట్టేలాగా షరతులు వుంటాయి. కనుక తమ బృందంలోని ఇతర మహిళల నుండి కూడా కిస్తీ కట్టలేని మహిళపై వత్తిడి వుంటుంది. అట్లా మహిళల మధ్య ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నాయి ఈ సంస్థలు. ఇంకా మానవ సంబంధాలను ఎంతగా ధ్వంసం చేస్తున్నాయంటే, విశాఖ జిల్లా మర్రిపాలెం గ్రామంలో ఒక మహిళ కిస్తీ కట్టని కారణంగా బృందంలోని మిగతా మహిళలు ఆ మహిళ కూతుర్ని తీసుకువెళ్లి తమ అధీనంలో మూడు రోజులు వుంచుకున్నారు. కిస్తీ డబ్బులు కట్టి కూతురిని తీసుకెళ్లాలని షరతు పెట్టారు.

చిన్న చేపను ఎరగా వేసి పెద్ద చేపను పట్టుకున్నట్టు, పేదలకు చిన్న మొత్తాలను ఆశ చూపి, వాళ్లను మొత్తంగా పీల్చి పిప్పి చేసి ఈ సంస్థలు కోట్లు గడిస్తున్నాయి. ఇటువంటి కొన్ని సంస్థల్లోని ఉన్నతోద్యోగులకు కోట్లలో నెలవారీ జీతాలు వుంటున్నాయంటే పేదల రక్తాన్ని ఇవెంత పీల్చుకుంటున్నాయో అర్థమవుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు నలభై ప్రముఖ సంస్థలు వున్నాయి. వెయ్యికి పైగా వీటి శాఖలు వున్నాయి. దేశంలో అత్యధికంగా స్వయం సహాయక బృందాలు వున్నది కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే. 9 లక్షల 35 వేల స్వయం సహాయక బృందాలు రాష్ట్రంలో వున్నాయి. దాదాపు 90 శాతం గ్రామీణ మహిళలు అంటే ఒక కోటి ఇరవై లక్షల మంది వీటిలో సభ్యులుగా వున్నారు. అంటే వీరంతా మైక్రో ఫైనాన్స్ సంస్థలకు లాభాలను సమకూర్చుతున్నవారే!

నిజానికి ఈ సంస్థల యజమానులు పేదలకు ఇస్తున్నది తమ జేబుల నుంచేమీ కాదు. ఇటువంటి సంస్థలను స్థాపించాలంటే 15 శాతం పెట్టుబడి పెడితే చాలు, మిగతా 85 శాతం పెట్టుబడిని బ్యాంకులే సమకూర్చుతాయి. అంటే ఈ సంస్థలు బ్యాంకుల దగ్గర తక్కువ వడ్డీకి (8.75 – 10 శాతం) తెచ్చిన పైకాన్ని పేదలకు ఇచ్చి 30 – 40 శాతం వడ్డీ పొందుతున్నారు. అంటే ఈ సంస్థలు రుణగ్రహీతలకూ బ్యాంకులకూ నడుమ దళారీలుగా పనిచేస్తున్నట్టు. ఇటువంటి దళారీ సంస్థలకు కోట్లాది రూపాయలను రుణంగా ఇస్తున్న బ్యాంకులు పేదప్రజలకు మాత్రం అప్పులివ్వడానికి మొహం చాటేస్తున్నాయి. మొత్తంగా దేశవ్యాప్తంగా 10 శాతం ప్రజలకు కూడా ప్రభుత్వ రుణాలు అందడం లేదు. దీని ఫలితంగానే ఇటువంటి సంస్థల విషకోరల్లో పేద ప్రజలు చిక్కుకుంటున్నారు. ప్రభుత్వం సంక్షేమ రంగం నుంచి పూర్తిగా తప్పుకొని 'సంక్షేమాన్ని' కూడా ప్రయివేటు సంస్థల చేతిలో పెట్టిన విపరీత పరిణామంగా కూడా దీన్ని అర్థం చేసుకోవాలి. ఈ సంస్థలు ప్రారంభం అయిన సమయంలోనే భవిష్యత్తులో ఇవి ఉపద్రవానికి దారితీస్తాయని మేధావులు హెచ్చరించారు కూడా.

ఆర్థిక సంక్షోభం నుండి బయట పడ్డానికి కార్పోరేట్ సంస్థలు తమ పెట్టుబడులను ఈ సంస్థల్లోకి తరలిస్తున్నాయి. ఈ కారణంగా కూడా ఈ సంస్థలు మరింత క్రూరత్వాన్ని సంతరించుకుంటూ సకల మానవ సంబంధాలను విధ్వంసం చేస్తున్నాయి.

ప్రభుత్వం సంక్షేమ పాత్ర నుంచి పూర్తిగా తప్పుకోవడం వల్ల పేద ప్రజల బతుకులు మరింత భారమయ్యాయి. ముఖ్యంగా వ్యవసాయ, చేనేత రంగాలు దెబ్బతిన్నాయి. విద్య వైద్యం

ఖర్చుపెరిగిపోతున్నది. మహిళలు ఈ సంస్థల నుండి తీసుకుంటున్న అప్పులను పెళ్లిళ్లు, చావులు, విద్య, వైద్యం, వ్యవసాయం, ఇళ్ల నిర్మాణం తదితరాలకు ఖర్చు పెడుతున్నట్టు ఒక సర్వేలో తేలింది. అత్యవసరాలను తీర్చుకోడానికి గత్యంతరం లేక మహిళలు ఇలా అప్పులు చేస్తుంటే 'మహిళలు అప్పులు చేసి షోకులకు వెచ్చిస్తున్నార'ని వట్టి వసంతకుమార్ వంటి మంత్రులు నిస్సిగ్గుగా వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా మహిళలు అప్పులు చేయడానికి ఒక కారణంగా వుంది. ఈ పథకం పేరుతో ప్రచారార్భాటం కోసం ప్రభుత్వం కొంత పైకాన్ని శాంక్షన్ చేస్తే మరింత పైకాన్ని ఈ సంస్థల నుండి తీసుకొని ఇళ్లను కట్టుకుంటున్నారు. ఇళ్లు కట్టుకున్నాకైనా ప్రభుత్వం పైసలు ఇస్తుందేమోననే వాళ్ల ఆశలు అడియాసలై అప్పుల భారం మరింత పెరిగిపోతున్నది.

పావలా వడ్డీ పథకం పేరుతో రుణాలిచ్చి మహిళల స్వావలంబనకు కృషి చేస్తున్నట్టు ప్రభుత్వాలు ఊదరగొడుతున్నాయి. ఈ పథకంలో భాగంగా 2008-09లో 7203.53 కోట్లు మహిళలకు రుణాలు ఇచ్చామని ప్రభుత్వాలు చెప్పుకుంటున్నాయి. కానీ వాస్తవానికి అవి మహిళలకు అందినది అతి తక్కువ శాతం కాగా వాటిని కూడా ఈ సంస్థలే కొట్టేస్తున్నాయి. కాగితాల పైన మాత్రమే మహిళలకు ఇస్తున్నారు. అనుభవిస్తున్నది ఈ సంస్థలే. ఈ సంస్థలతో కొన్ని మహిళా సంఘాలు కూడా మిలాఖతై కమిషన్లు తీసుకుంటూ మహిళలకు అన్యాయం తలపెడుతున్నాయి. బ్యాంకుల నుండి మహిళల పేరుతో ఈ సంస్థలు రుణాలు తీసుకుంటున్న మోసపూరిత సంఘటనలు కూడా ఎన్నో వెలుగు చూశాయి.

ఇటీవలి కాలంలో మైక్రో దారుణాలు పెచ్చరిల్లిపోయి ఎన్నో మరణాలకు కూడా దారితీయడంతో ప్రజల్లో వచ్చిన తీవ్ర వ్యతిరేకత కారణంగా ప్రభుత్వం ఈ సంస్థల నియంత్రణకు గాను ఒక ఆర్డినెన్స్‌ను తెచ్చింది. 'ఆంధ్రప్రదేశ్ మైక్రో ఫైనాన్స్ ఇనిస్టిట్యూషన్స్ (రెగ్యులేషన్ ఆఫ్ మనీ లెండింగ్) ఆర్డినెన్స్, 2010' పేరిట తెచ్చిన ఈ ఆర్డినెన్స్ కేవలం కంటితుడుపు చర్య మాత్రమే. మైక్రో రుణాల విషయంలో అతి కీలకమైన వడ్డీ రేటును నియంత్రించడానికి ఎటువంటి చర్యలూ ఈ ఆర్డినెన్స్‌లో లేవు. అది తన పరిధిలో లేదని రాష్ట్ర ప్రభుత్వం తేల్చింది. కానీ కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలే ఇటువంటి సంస్థలపై నియంత్రణను విధిస్తున్నాయి. మరి ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఎందుకు సాధ్యం కాదు? కాగా అసలు కంటే వడ్డీ అధికంగా వుండకూడదనే సూచన ఈ ఆర్డినెన్స్‌లో వుంది. అసలు కంటే వడ్డీ ఎక్కువ ఎప్పుడు అవుతుంది? వంద శాతంకు పైగా వడ్డీ ఉన్నప్పుడు మాత్రమే! అంటే దీని ప్రకారం వడ్డీ వందశాతం వరకూ వుండవచ్చన్న మాట! ఇంకా మరెన్నో లొసుగులతో తయారైన ఈ ఆర్డినెన్స్ పట్ల సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఏదో ప్రజా వ్యతిరేకతకు తలవంచి ఆ ఆర్డినెన్స్‌ను తెచ్చింది కానీ కార్పోరేట్ పెట్టుబడిని ఎదిరించే సాహసం దానికి ఎక్కడ నుండి వస్తుంది?

నిజానికి దేశవ్యాప్తంగా మైక్రో ఫైనాన్స్ సంస్థలను నియంత్రించేందుకు లోక్‌సభలో గతంలో బిల్లును ప్రతిపాదించినప్పటికీ అసలు చర్చకే రాకపోవడం అనేది పాలక, ప్రతిపక్ష పార్టీల కార్పోరేట్ నీతిని స్పష్టం చేస్తున్నాయి.

ఈ సమస్యను పరిష్కరించడం సులువైన విషయం ఏమీ కాదు. పాలకవర్గాలు అనుసరిస్తున్న మౌలిక విధానాలతో పెనవేసుకుని వున్నదిది. ఈ సంస్థల దారుణాల గురించి మాట్లాడుకోవడానికి ముందు ఇటువంటి దారుణ సంస్థల దగ్గర అప్పులు చేయక తప్పని ప్రజల దుస్థితి గురించి మాట్లాడుకోవాలి. అటువంటి దుస్థితిలోకి ప్రజలను నెడుతున్న ప్రభుత్వాల గురించి మాట్లాడుకోవాలి. మొదట ప్రభుత్వాలు ఇటువంటి సంస్థల దగ్గర అప్పు చేసే పరిస్థితులలోకి ప్రజలను నెడుతున్నాయి. ఆ తర్వాత ఈ సంస్థలకు కొమ్ముకాస్తున్నాయి.

అయితే మైక్రో దారుణాలకు వ్యతిరేకంగా ప్రజల్లో తిరుగుబాటు వస్తోంది. చాలా చోట్ల మహిళలు సామూహికంగా ఏజెంట్లను కొడుతున్నారు. ఇక అప్పు చెల్లించేది లేదని తెగేసి చెబుతున్నారు. ఈ తిరుగుబాటును మరింత ఉధృతం చేయడం మాత్రమే ప్రస్తుతం ఈ సమస్యకు పరిష్కారం. ◯

---

వైరుధ్యం తాలూకు ప్రత్యేకతనూ సాపేక్షతనూ అధ్యయనం చేసేటపుడు, మనం తప్పనిసరిగా, ప్రధాన వైరుధ్యం, అప్రధాన వైరుధ్యాల మధ్యగల తేడా గురించీ, వైరుధ్యం యొక్క ప్రధాన అప్రధాన అంశాల మధ్యగల తేడా గురించి శ్రద్ధ వహించాలి. వైరుధ్యం యొక్క విశ్వజనీనతను వైరుధ్యంలోని విరుద్ధాంశాల ఘర్షణను అధ్యయనం చేసేటపుడు మనం తప్పనిసరిగా విభిన్న పోరాట రూపాల మధ్య నుండే తేడా గురించి శ్రద్ధ వహించాలి. లేకపోతే మనం తప్పులు చేస్తాం.

-మావో

# ప్రజలను మరింత మత్తులోకి నెట్టే మద్య విధానం

ఆగస్ట్ 2న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జి.ఒ. నెంబర్ 723 ద్వారా ఎక్సైజ్ విధానంలో మార్పుల్ని చేసింది.

ఈ జి.ఒ. ద్వారా మూడు లక్షల జనాభా వున్న చోట ప్రతి ముప్పయి వేల మందికీ, ఏడు లక్షల జనభా వున్న చోట ప్రతి ఇరవై వేల మందికీ, ఏడు లక్షల పైగా జనాభా వున్న చోట ప్రతి పన్నెండు వేల మందికి ఒక బారు ఏర్పాటు చేయాలనే మార్గదర్శకాలను తీసుకువచ్చింది.

రాష్ట్రంలో ఇప్పటికే 1,454 బార్లు వున్నాయి. ఇప్పుడీ కొత్త జి.ఒ. ద్వారా కొత్తగా రాష్ట్ర రాజధానిలో 450, విశాఖలో 167, విజయవాడలో 154, వరంగల్‌లో 85, గుంటూరులో 80 బార్లు పెరుగనున్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రాష్ట్రంలో మద్యం దుకాణాల సంఖ్యను విపరీతంగా పెంచింది. ప్రస్తుతం ఏడు వేల మద్యం దుకాణాలు వున్నాయి. అంటే ప్రతి పదివేల మందికి ఒక మద్యం దుకాణం వుంది.

బార్లను ఏర్పాటు చేయడానికి ప్రాతిపదికగా నిర్ణయించిన జనాభా లెక్కల్లో ప్రభుత్వం మహిళలను, పిల్లలను కూడా చేర్చింది. సాధారణంగా మద్యం తాగేవారినే లెక్కలోకి తీసుకుంటే ప్రతీ 3,600 మందికి ఒక బారు వున్నట్టు లెక్క.

ఇప్పటికే మద్యం అమ్మకాల్లో, వినియోగంలో ఆంధ్రప్రదేశ్ అగ్ర స్థానంలో వుంది. ఇప్పుడీ తాజా నిర్ణయం ద్వారా ఈ రికార్డు ఎప్పటికీ చేజారకుండా పదిలంగా వుంటుంది.

ఎంత మందికి ఒక బారు వుండాలనే దానిపై సమగ్రమైన సర్వే నిర్వహించి నిర్ణయం తీసుకున్నామని కూడా ప్రభుత్వం నిస్సిగ్గుగా చెప్పుకుంది.

రాష్ట్రంలో ఎంత మంది విద్యార్థులకు ఎన్ని స్కూళ్లు, ఎన్ని కాలేజీలు ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఎంతమంది ప్రజలకు ఎన్ని ఆసుపత్రులుండాలి, ఎన్ని బస్సులుండాలి, ఎంత తాగునీటిని అందించాలి వగైరా లెక్కల పట్ల దానికి పట్టింపు లేదు. కానీ అవసరమైనన్ని మద్యం దుకాణాలు. బార్లు లేకుంటే ప్రజలెక్కడ ఇబ్బంది పడుతారోనని మాత్రం అది పరేశాన్ అవుతుంది.

ప్రభుత్వం నిర్ణయించిన ఈ లెక్కలు లైసెన్స్ దుకాణాలవి. లైసెన్స్ వున్న ప్రతీ దుకాణం అనధికారికంగా మరెన్నో బెల్టుషాపులను నడుపుతుంది. రాష్ట్రంలో దాదాపు లక్షన్నర బెల్టుషాపులున్నాయి.

ఈ లెక్కన రాష్ట్రంలో గొంతు తడుపుకుందామంటే నీళ్లు దొరకని గ్రామాలు, బస్తీలు ఎన్నెన్నో. కానీ మద్యం దొరకని చోటు మాత్రం ఏదిలేదు.

2010-11 బడ్జెట్‌లో ఎక్సైజ్ ద్వారా అంచనా వేసిన ఆదాయం 7వేల 612 కోట్లు. గత సంవత్సరం కంటే ఇది 1300 కోట్లు ఎక్కువ. అంటే ఈ సంవత్సరం ప్రజలతో మరింత ఎక్కువగా తాగించాలని ప్రభుత్వం నిశ్చయించుకుందన్నమాట.

మద్యం వలన సామాజికంగా,ఆర్థికంగా, సాంస్కృతికంగా ప్రజలకు ఎంత నష్టం కలుగుతుందో వివరంగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. మద్యం వలన కుటుంబాలు అశాంతికి గురవుతున్నాయి. ఆర్థికంగా చితికి పోతున్నాయి. మహిళలపై హింస, వత్తిడి పెరుగుతున్నది. సమాజంలో నేరాలు పెరుగుతున్నాయి. సమాజ ఉత్పాదక శక్తి దెబ్బతింటున్నది. ప్రజారోగ్యం దెబ్బతింటున్నది. విలువలు ధ్వంసంఅవుతున్నాయి. ఇంకా మరెన్నో అనర్థాలకు దారితీస్తున్నది. అందుకే 90 వ దశకంలో మద్యవ్యతిరేక ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసింది. దీని వలన బాధితులు ఎక్కువగా మహిళలే కనుక, మహిళలే ఈ ఉద్యమానికి నడుం కట్టారు. అంధ్రప్రదేశ్, ఆ మాట కొస్తే దేశ మహిళా ఉద్యమ చరిత్రలో మద్య నిషేధ పోరాటానికి ప్రముఖమైన స్థానం వుంది. అంత ఉధృతంగా సాగిందా పోరాటం. ఈ పోరాటం ద్వారా బలంగా వ్యక్తమయిన మహిళల ఆకాంక్షలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ మద్య నిషేధ వాగ్దానంతో ఆ తర్వాత జరిగిన ఎన్నికల బరిలోకి దిగింది. అధికారంలోకీ రాగల్గింది. అధికారంలోకి వచ్చాక 1995లో మద్య నిషేధాన్ని విధించింది. అయితే చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత 1997 లో ఈ నిషేధాన్ని ఎత్తివేశాడు.

ఇక అప్పటి నుండే ప్రతీ ఏటా ప్రభుత్వమే మద్యం అమ్మకాలకు లక్ష్యాలను విధించి తాగుడును ప్రోత్సహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వున్న మద్యం దుకాణాలు, బార్లను లైసెన్స్ కోసం రెండేళ్లకోసారి ప్రభుత్వమే వేలం వేస్తుంది. అలా వేలం వేసిన ప్రతీసారీ 15 శాతం లైసెన్స్ ఫీజును పెంచుతుంది. అంటే ప్రతి సంవత్సరం 15 శాతం తాగుడును పెంచాలని ప్రభుత్వమే లక్ష్యాన్ని విధిస్తున్నది. దాని వలన ప్రతీ సంవత్సరం ఎక్సైజ్ ఆదాయం పెరుగుతూ వస్తున్నది. 1970-71 లో ఎక్సైజ్ ఆదాయం దాదాపు 26 కోట్ల రూపాయలు వుంటే, 2010-11 లో 7,512 కోట్ల రూపాయల అంచనాకు చేరింది. అంటే 300 రెట్ల ఆదాయం పెరిగింది. ప్రజలకు మేలు చేసే ఏ అంశంలోనూ ఇంత పెరుగుదల లేదు సరికదా మూడు నాలుగు శాతం పెరుగుదల కూడా లేదు.

గత రెండేళ్ల (2008-10) కు గాను లైసెన్స్ ఫీజుల ద్వారా

ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం 3వేల 183 కోట్లు. కాగా ఈ రెండేళ్లకు గాను లైసెన్స్ ఫీజు ద్వారా 6వేల 917 కోట్ల ఆదాయం వచ్చింది. అంటే రెట్టింపుకు పైగా వచ్చినట్టు. ప్రభుత్వం 2010-11 బడ్జెట్‌లో అంచనా వేసిన ఎక్సైజ్ ఆదాయం 7వేల 512 కోట్లు కాగా జూన్ మొదటి వారంలోనే కేవలం లైసెన్స్ ఫీజుల ద్వారానే 6 వేల 917 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ ఆదాయం రెండు సంవత్సరాలకు అనుకున్నా బడ్జెట్ సంవత్సరం ప్రారంభమైన మూడు నెలలకే అంచనా ఆదాయంలో సగ భాగాన్ని కేంలం లైసెన్స్ ఫీజుల ద్వారానే పొందినట్టు. ఇక మిగతా  తొమ్మిది నెలల కాలంలో మద్యంపై పన్నులు వగైరాల ద్వారా అంచనాలకు మించి ఆదాయం సమకూరే అవకాశం వుంది.

ఎక్సైజ్ ఆదాయం ఈ స్థాయిలో పెరుగుతుంటే ఆ స్థాయిలో ప్రజల ఆదాయానికి కొరత పడుతున్నట్టే. ఆరోగ్యాలు దెబ్బతింటున్నట్టే. ఆ మేరకు సమాజం దుష్పరిణామాలకు లోనవుతున్నట్టే.

మరి ఇంతగా సమాజానికి నష్టం చేస్తున్న మద్యాన్ని ప్రభుత్వాలు ఎందుకు ప్రోత్సహిస్తున్నట్టు ? ప్రభుత్వం చెప్తున్న కారణమైతె ఆదాయం కోసమనేదే. ఎక్సైజ్ ద్వారా వచ్చే ఆదాయాన్ని సంక్షేమ పథకాలకు ఖర్చు పెడుతున్నట్టు ప్రభుత్వం నిసిగ్గుగా చెప్పుకుంటోంది. ఈ మాత్రం సంక్షేమ పథకాలను కొనసాగించడానికి మద్యానికి లైసెన్స్ ఇవ్వడం తప్ప మరోదారి లేనట్లు చెపుతోంది. అంటే ఒక చేత్తో ప్రజలను కొల్లగొడుతు మరో చేత్తో అదే ప్రజలకు పెడుతున్నానని చెప్తున్నది. ప్రజా సంక్షేమం పట్ల కించిత్తు బాధ్యత వున్న ఏ ప్రభుత్వమైనా ప్రజల ఆదాయాలను కొల్లగొట్టడం ద్వారా ఆరోగ్యాలను గుల్లచేయడం ద్వారా, కుటుంబాల్లో అశాంతి రేపడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలనుకుంటుందా? ప్రజా సంక్షేమం అని  మాట్లాడే అర్హత ఇటువంటి ప్రభుత్వాలకు వుంటుందా?

ప్రభుత్వం మాటలు కాసేపు నిజమేననుకున్నా . లక్ష కోట్లకు పైగా వుండే ప్రభుత్వ బడ్జెట్‌లో ఎక్సైజ్ ద్వారా సమకూర్చుకుంటున్న ఆదాయం నిర్ణయాత్మకమైనదేమి కాదు. ఆ మాత్రం ఆదాయాన్ని పేద, మధ్యతరగతి ప్రజల నెత్తి మీద చేయి పెట్టకుండా సమకూర్చుకునే మార్గాలు ప్రభుత్వానికి ఎన్నో వున్నాయి.

అంతే కాదు ఈ సంవత్సరం 25 వేల కోట్ల మద్యం అమ్మకాలు జరగనున్నాయి. అంటే ప్రజల సొమ్మును మద్యం వ్యాపారులు ఇంతగా కొల్లగొట్టడానికి రంగం సిద్ధమైంది. మరి సంక్షేమ పథకాలకు ప్రభుత్వం ఈ సంవత్సరం 15వేల కోట్లు కూడా ఖర్చుచేయడం లేదు. ప్రజల నుండి దోచుకున్న సొమ్మునైనా ప్రజలకు ఖర్చు పెట్టడం లేదు.

అసలు వాస్తవం ఇది కాదు. మద్యం వ్యాపారులకు సులువుగా కోట్లు గడించుకునే అవకాశాన్ని ఇవ్వడం కోసమే ప్రభుత్వం ప్రజల చేత తాగిస్తున్నది. ఒకప్పుడు మద్యం వ్యాపారులు రాజకీయ నాయకులకు అండ దండగా వుండేవారు. అందువల్ల రాజకీయ నాయకులు మద్యం వ్యాపారుల ప్రయోజనాలను కాపాడేవారు. కానీ నేడు మద్యం వ్యాపారులూ. రాజకీయ నాయకులూ విడివిడిగా లేరు. పూర్వం మద్యం వ్యాపారులుగా మాత్రమే వున్నవాళ్లు నేడు రాజకీయ నాయకులుగా కూడా అవతారమెత్తారు. పూర్వం రాజకీయ నాయకులుగా మాత్రమే ఉన్నవాళ్లు నేడు మద్యం వ్యాపారులుగా కూడా తయారయ్యారు. మద్యమూ, రాజకీయాలు కలగలసి పోయాయి కనుక, మద్యం మీద రాజకీయాలు. రాజకీయాల మీద మద్యమూ ఆధారపడి వున్నాయి కనుక ఈ ప్రభుత్వాలు మద్యాన్ని అదుపు చేయలేవు. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వాలనే మద్యం అదుపు చేయగలదు.

నడికుడి వంటి చిన్న కేంద్రంలో మద్యం దుకాణం ఐదు కోట్ల రూపాయలు పలికిందంటే మద్యం ఎంత లాభసాటి వ్యాపారమో అర్థం చేసుకోవచ్చు. అందుకే ప్రజా ప్రయెజనాలు ఏమైపోతేనేం మద్యం వ్యాపారాన్ని ప్రభుత్వాలు రక్షించి తీరుతాయి.

మద్యం వలన దోపిడీ వర్గాలకు చేకూరుతున్నది ఆర్థిక ప్రయోజనాలు మాత్రమే కాదు. రాజకీయ ప్రయోజనాలూ చాలా ముఖ్యమైనవే. కేవలం ఎన్నికల తంతునే ప్రజాస్వామ్యంగా చెప్పుకునే మన 'ప్రజాస్వామ్య' దేశంలో ఎన్నికల తంతు మద్యంతో ఎంతగా పెనవసుకుపోయిందో చూడవచ్చు. ఓట్లు పడని ఎన్నికలైనా వుంటాయేమో కానీ మద్యం ప్రవహించని ఎన్నికలు మాత్రం వుండవు. మద్యం, మద్యంతో అల్లుకుపోయిన నల్లడబ్బు, గూండాయిజం, ఫ్యాక్షనిజం, దొమ్మీలూ, దౌర్జన్యాలూ, ఎన్నికలనూ, గెలుపూ ఓటములను, తద్వారా ప్రభుత్వాలను ప్రభావితం చేస్తున్నాయి. ఓటు హక్కు వంటి సోకాల్డ్ ప్రజాస్వామ్య హక్కు కూడ  హరించబడుతుంది.

అంతేకాదు దొపిడీ వర్గాలకు మరో ముఖ్యమైన ప్రయోజనాన్ని కూడా మద్యం నెరవేరుస్తున్నది. మద్యం ప్రజా చైతన్యాన్ని మొద్దు బారుస్తుంది. ప్రజలు మత్తులో వున్నంత కాలం పాలకుల కుర్చీలు పదిలంగా వుంటాయి. మద్యం వల్ల వ్యభిచారం తదితరాలు పెరిగి విలువలు ధ్వంసమవడం, సంస్కృతి వికృతమవడం... ఇవన్నీ పాలకులు కోరుకునేవే, సమాజం ఎంత అరాచకంగా వుంటే పాలకులు అంత క్షేమంగా వుండగలరు. కనుక నేడు పాలకులు ఆదాయం కోసం పర్యాటక రంగంపై ఎక్కువగా ఆశలు పెట్టుకుంటున్నారు. పర్యాటక రంగాన్ని పరిశ్రమగా అభివృద్ధి చేయపూనుకున్నారు. పాలకులు కోరుకుంటున్నట్టుగా అది అభివృద్ధి కావాలంటే పర్యాటకులను మద్యంతో కూడా ఆకర్షించక తప్పదు.

అందుకే టూరిజం ప్రమోషన్‌బోర్డు ఉత్తర్వులు ప్రతి స్టార్ హోటల్లో మద్యం అందుబాటులో వుంచాలని చేస్తున్నాయి. వాటికి జనాభా ప్రాతిపదిక, రాత్రివేళల నిబంధనలను మినహాయించింది. అర్ధరాత్రి వరకూ బార్లకు అనుమతినిచ్చింది కూడా పర్యాటక పరిశ్రమను దృష్టిలో వుంచుకునే.

ఇలా మద్యంతో దోపిడీ వర్గాల ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక ప్రయోజనాలు పెనవేసుకొని ఉన్నంత కాలమూ మద్యాన్ని ప్రభుత్వాలు అదుపు చేయలేవు.

మద్యంతో దోపిడీ వర్గాల ప్రయోజనాలు ఇంతగా పెనవేసుకొని వున్నాయి కనుక ఈ విషయంలో అన్ని పార్టీల వైఖరి ఒకేలావుంది. ఎక్సైజ్ విధానంలో చేసిన కొత్త మార్పులను తెలుగుదేశం పార్టీ ఏకిపారేసింది. ఆందోళనా కార్యక్రమాలు చేపట్టింది. కానీ మహిళల ఆకాంక్షలకు తప్పనిసరై తలవంచి ఎన్.టి.ఆర్. నిషేధం విధిస్తే వెన్నుపోటు ద్వారా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, పగ్గాలు చేపట్టగానే మద్య నిషేధాన్ని ఎత్తివేశాడు. చంద్రబాబు హయాంలోనే బెల్టుషాపులు విజృంభించాయి. మద్యానికి ప్రోత్సాహకరమైన లక్ష్యాలు విధించబడ్డాయి. అర్థరాత్రి వరకూ బార్లను తెరిచివుంచాలనే ఉత్తర్వులు జారీ అయింది కూడా చంద్రబాబు హయంలోనే.

చంద్రబాబు అనుసరించిన ఎక్సైజ్ విధానాన్ని నాడు కాంగ్రెస్ పార్టీ దుయ్యబట్టింది. 'బెల్టు షాపులతో మద్యం ఏరులై పారుతుంది. పసిపిల్లలకు కూడా పీకలతో మద్యాన్ని పట్టిస్తున్నారు ' అని రోశయ్య మండి పడ్డాడు. అదే రోశయ్య నేడు బార్లను దుకాణాలను మరింతగా పెంచాడు.

వామపక్షాలు మద్య నిషేధాన్ని డిమాండ్ చేస్తూ ఆందోళనలు చేయడం మనం చూస్తుంటాం కానీ వామపక్షాలు అధికారంలో వున్న పశ్చిమ బెంగాల్లో మద్యనిషేధం ఊసేలేదు. అక్కడ నిరాటంకంగా మద్యం ప్రవహిస్తూనేవుంది.

ఈ సంవత్సరం 6వేల 596 మద్యం దుకాణాలకు టెండర్లు వేయగా వాటిలో కాంగ్రెస్‌కు 1,179, తెలుగుదేశానికి 605, ప్రజారాజ్యం పార్టీకి 227 దక్కాయి. మిగతావి ఈ అన్ని పార్టీల సహకారం వున్న మద్యం వ్యాపారులకు దక్కాయి దీన్ని బట్టి చూసినా మద్యం పట్ల ఈ పార్టీల వైఖరి అర్థం అవుతుంది.

మద్య నిషేధ ప్రస్తావన వచ్చినప్పుడల్లా పాలకులు చేప్పే వాదన ఏంటంటే ప్రజల్లో ఈ వ్యసనం బలంగా వుంది కనుక నిషేధం సాధ్యం కాదనీ, ప్రభుత్వం నిషేధం విధించినా మద్యం తయారీ, అమ్మకాలు ఆగవనీ, దొంగతనంగా కొనసాగుతాయనీ, నిషేధం విధించడం వల్ల అనవసరంగా ప్రభుత్వం ఆదాయం కోల్పోతుందనీ, ఇదే నిజమైతే ఒకేసారి నిషేధించకపోయినా క్రమంగా కుదిస్తూ తాగుడును నిరూత్సాహ పరుస్తూ పోవాలి. కానీ ప్రభుత్వాలు బార్లను పెంచుతూ పోతున్నాయి. ఏడాదికేడాది లక్ష్యాలను పెంచుతున్నాయి. నిబంధనలను సడలిస్తున్నాయి. దీన్ని బట్టి చూసినా పాలకుల వాదన అసంబద్ధమైనదని తమ మద్య విధానాన్ని సమర్థించుకోవడానికి ఆ వాదనను ముందుకు తెస్తున్నారనేది స్పష్టం.

మద్య నిషేధ పోరాటానికి సుదీర్ఘ చరిత్ర వుంది. నాడు బ్రిటీష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో మద్య నిషేధ పోరాటం కూడా మిళితమై వుండింది. కానీ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న తర్వాత భారత పాలకులకు మొదటి నుండీ మద్య నిషేధం పట్ల చిత్తశుద్ధి లేదు. ఏదో ప్రజలను సంతృప్తి పరచడానికి రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో మద్యనిషేధాన్ని చేర్చి చేతులు దులుపుకున్నారు. అంటే దోపిడీ పాలకవర్గాలు ఎప్పుడూ మద్య నిషేధం పట్ల చిత్తశుద్ధి కల్గివుండవనేది స్పష్టం.

కనుక మద్యం ద్వారా పాలకవర్గాలు పొందుతున్న ప్రయోజనాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి. మహిళలూ, విద్యార్థులూ, ప్రజాస్వామిక వాదులు మరోసారి మద్యనిషేధ పోరాటాన్ని ఉధృతం చేయాలి. నేడు ఈ దోపిడీ వర్గాల నుండి నిజమైన స్వాతంత్ర్యం కొరకు జరుగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవంలో మద్యనిషేధ పోరాటాన్ని కూడా మిళితం చేయాలి.

---

**సిద్ధాంతరంగంలో, అతి ప్రజాస్వామికం యొక్క పునాదులు నిర్మూలించాలి. మొట్టమొదటిది అతి ప్రజాస్వామికం పార్టీ సంస్థలను బలహీనపరుస్తుందని లేక పూర్తిగా ధ్వంసం చేస్తుందని, పోరాట కర్తవ్యాలను నిర్వహించటంలో పార్టీ తన శక్తిని కోల్పోయేలాగు చేస్తుందని, తద్వారా విప్లవమే విఫలమవుతుందని స్పష్టపరచాలి. రెండవది - క్రమశిక్షణను ధిక్కరించే పెటీ-బూర్జువా అహంకారమే, అతి ప్రజాస్వామికానికి పునాది అన్న విషయాన్ని స్పష్టపరచాలి. ఈ స్వభావం పార్టీలో ప్రవేశించినపుడు రాజకీయంగా, నిర్మాణరీత్యా పార్టీలో అతి ప్రజాస్వామిక ధోరణులు తలయెత్తుటకు దోహదం చేస్తుంది. కార్మికవర్గ పోరాట కర్తవ్యాలకు, ఈ అతి ప్రజాస్వామిక ధోరణులకు ఎలాంటి పొత్తు పొసగదు. -మావో**

# ఇరాక్ నుంచి అమెరికా నిష్క్రమణ పచ్చి అబద్ధం, ప్రజా ప్రతిఘటనతోనే దాన్ని తరిమివేయాలి!

సద్దాం వద్ద మారణాయుధాలు వున్నాయని కట్టు కథలు చెబుతూ ఇరాక్‌ను ఆక్రమించుకున్న అమెరికా ఇప్పుడు తన సైన్యాన్ని ఉపసంహరించుకున్నమంటూ మరో పెద్ద అబద్ధం చెబుతున్నది. బుష్ అబద్ధాల వారసత్వాన్ని ఒబామా కొనసాగిస్తున్నాడు. ఆగస్టు 2న అట్లాంటాలో మాట్లాడుతూ ఈ నెల చివరకు ఇరాక్‌లో యుద్ధ చర్య ముగుస్తుందన్నాడు. 2011 నాటికి ఇరాక్ నుంచి తమ బలగాలన్నింటిని ఉపసంహరించుకుంటామని వాగ్దానం కూడా చేశాడు. ఒబామా మాటల్లో అమెరికన్లను మభ్యపెట్టటం, ఇరాకీ కీలుబొమ్మ పాలకవర్గాలను సంతోషపెట్టటమే కన్పిస్తుంది.

ఆగస్టు 31వ తేదీలోగా ఇరాక్ నుంచి సైన్యాన్ని ఉపసంహరించామని ఒబామా అంటున్నప్పటికీ ఇంకా 50 వేల సైనికులు అక్కడే వున్నారు. ఇరాక్ సైన్యానికి శిక్షణ, సలహాలు ఇవ్వడానికే ఈ సైన్యం ఇరాక్‌లో వుందని ఒబామా అంటున్నాడు. కానీ వాస్తవానికి అమెరికాలో వున్నది యుద్ధ బలగాలే. ఒబామా ప్రసంగం తర్వాత బాగ్దాద్ చేరుకున్న అమెరికా రక్షణమంత్రి రాబర్ట్‌గేట్స్ అమెరికా సైనికులు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొంటారని స్పష్టంగా చెప్పాడు. వేలాది మంది ప్రైవేటు భద్రతా జవాన్లను ఇరాక్‌కు తరలిస్తున్నామని అసలు గుట్టు బయటపెట్టాడు. ఇప్పటికే అమెరికా కంపెనీలు సాగిస్తున్న నిర్మాణ తదితర ప్రాజెక్టుల వద్ద అనేక మంది కిరాయి సైనికులున్నారు. ఈ ప్రైవేటు సైన్యాలు ఎవరికీ జవాబుదారీగా వుండడం లేదు. ఇరాక్ నిండా ఈ కిరాయి సైనికులు లక్ష మందైనా వుంటారు. అమెరికా యుద్ధ హెలికాప్టర్లు, వైమానిక దళం ఇరాక్‌లోనే వున్నాయి. వీటిని 2018 వరకు కొనసాగిస్తామని అమెరికా అంటున్నది. దేశవ్యాప్తంగా అమెరికాకు 94 పెద్ద సైనిక స్థావరాలు కూడా వున్నాయి. ఇరాక్‌లోని అమెరికా సైనిక కమాండర్లు, రాయబారులు, ఉపాధ్యక్షుడు, అధికారుల మాటల్లో సైన్యాన్ని పూర్తిగా ఉపసంహరించబోవటం లేదనీ, చాలాకాలం వరకు కొనసాగిస్తారని స్పష్టంగానే అర్థమవుతున్నది. ఆ తర్వాత అమెరికా ప్రయోజనాలను బట్టి ఇంకా పొడిగించవచ్చు కూడా.

అమెరికాకు కావలసింది చమురు నిక్షేపాలు. వీటిని చౌకగా అమెరికా కంపెనీలకు అప్పగించబూనుకుంది. ఇరాక్ ఆక్రమణతో ప్రారంభించి అరబ్ దేశాల స్వరూపాలనే మార్చేయాలనుకుంటున్నది. ఇరాక్‌ను స్థావరంగా చేసుకొని ఇరాక్‌లో అరబ్ దేశాల్లో గూఢచర్య కార్యకలాపాలకు రంగం సిద్ధం చేసుకుంది. దురాక్రమణ క్రమంలో ఇరాక్‌లో సాగించిన విధ్వంసం అపరిమితమైంది. అమెరికా దాడుల్లో కనీసం లక్ష మంది ఇరాకీ సైనికులు, ప్రజలు మరణించారని బహిరంగంగానే అంతా అంగీకరిస్తున్నారు. కానీ వాస్తవంగా ఎన్నో లక్షల మంది మరణించారనేది స్పష్టం. ఒక్కొక్క నగరాన్ని కొన్ని నెలలపాటు చుట్టుముట్టి ఊచకోతలు సాగించారు. అమెరికా గ్వాంటనామో దీవిలో, ఇతర దేశాల్లోని రహస్య శిబిరాల్లో అనేక మందిని చిత్రహింసలపాలు చేసింది. ఇరాక్‌లోని సామాజిక, ఆర్థిక వ్యవస్థలు ఛిన్నాభిన్నమయ్యాయి. అణుధార్మిక ఆయుధాలతో దాడి చేయటం వల్ల లక్షలాది మంది ప్రజలు క్యాన్సర్ బారినపడ్డారు.

వాస్తవానికి అమెరికా చేసింది వీరోచితమైన యుద్ధం కాదు. అపరిమిత బలాధిక్యతతో ఒక చిన్న దేశంపైన జరిపిన దురాక్రమణ. మహా విధ్వంసం సృష్టించి, ప్రపంచంలోనే తొలి నాగరికతల్లో ఒకటైన ఇరాక్‌నూ, దాని సంపద్వంతమైన సంస్కృతినీ, సమాజాన్నీ నాశనం చేసింది. అందుకే ఇరాక్‌ను దురాక్రమించినప్పటి నుండీ అది తిరుగుబాటుదార్ల, దేశభక్తుల, స్వేచ్ఛా పిపాసులైన ప్రజల దాడిని ఎదుర్కొంటూ వుంది.

ఇరాక్‌లో సద్దాంహుస్సేన్ నిర్మించిన రాజ్యాన్నీ, సైన్యాన్నీ, న్యాయ వ్యవస్థనూ, చట్ట సభల్నీ, రాజ్య పరిపాలనా యంత్రాంగాన్ని అన్నింటినీ అమెరికా సామ్రాజ్యవాదం పూర్తిగా ధ్వంసం చేసి, తన తొత్తులైన శక్తులతో అది కొత్త రాజ్యాన్ని ఏర్పాటు చేసింది. అది సద్దాంనూ, అతని అనుయాయుల్ని నాశనం చేయగలిగింది గానీ, అక్కడి ప్రజలకూ, దాని కీలుబొమ్మలకూ మధ్య తలెత్తిన కొత్త వైరుధ్యాలను పరిష్కరించలేక పోతోంది. ప్రజా ప్రతిఘటనను అణచలేకపోతున్నారు. ఒబామా అక్కడ తగ్గించిన సైన్యం తక్కువ. కొనసాగిస్తున్న సైన్యం ఎక్కువ.

అమెరికా ఆక్రమణ జరిపిన ఏడు సంవత్సరాల తర్వాత కూడా అది ఆశించిన ఫలితాలను సాధించలేకపోయింది. రాజకీయ వ్యవస్థపై ఏమాత్రం పట్టు సాధించలేకపోతున్నది. ఇరాక్‌లో అధిక సంఖ్యాకులైన షియాలు ఇరాన్‌కు విధేయంగా వుంటున్నారు. తమ సైన్యాన్ని ఉపసంహరించటమంటే ఇరాక్‌ను ఇరాన్ చేతిలో

*(తరువాయి22వ పేజీలో......)*

## ప్రతిఘటనా – పోరాటాలూ – సభలు

# నిత్యనిర్బంధంలోనూ పోరాట బావుటా ఎగురవేస్తున్న బస్తర్ ప్రజలు

దోపిడి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమాన్ని నిర్మూలించడానికి ఆగస్టు 2009 నుండి ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో నిర్బంధ క్యాంపెయిన్‌ను కొనసాగిస్తున్నాయి. దండకారణ్యంలోని దక్షిణ రీజియన్‌లోని దక్షిణ బస్తర్, దర్భ డివిజన్‌లోని గ్రామాలపై జిల్లా, పారామిలటరీ, ఎస్.పి.ఓల, కమాండో బలగాల సంయుక్త దాడులు నిరంతరం కొనసాగుతున్నాయి.

గత ఆగస్టు నుండి డిసెంబర్ 2010 వరకు గ్రామాలపై దాడులు చేస్తూ దాదాపు వంద మంది ప్రజలను, సంఘనాయకత్వాన్ని అరెస్టు చేసి, క్యాంపులలో చిత్రహింసలు పెట్టారు. కొందరిపై తప్పుడు కేసులు పెట్టి దంతెవాడ, జగదల్‌పూర్ జైళ్ళలో పెట్టారు. మరి కొందరిని ఇన్‌ఫార్మర్స్‌గా మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అలాగే దాదాపు 26 మంది ప్రజలు, సంఘ సభ్యులు, మిలీషియా సభ్యులు బూటకపు ఎదురుకాల్పుల్లో అమరులయ్యారు.

### నిర్భంధాన్ని ఎదిరిస్తూ పోరాడుతున్న ప్రజలు

గ్రామాలపై కోయ కమాండోలు, కోబ్రా, గ్రేహౌండ్స్ బలగాలు, పారామిలటరీ పోలీసులు దాడులు చేస్తూ విప్లవోద్యమంపై సాగిస్తున్న ఆల్‌అవుట్ వార్ ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు వ్యతిరేకంగా ప్రజలు ముఖ్యంగా మహిళలు వీరోచితంగా పోరాడుతున్నారు. బూటకపు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన రైతుల శవాలను పోలీస్‌స్టేషన్ నుండి స్వాధీనం చేసుకొని తమ ప్రియతమ నేస్తాల శవాలకు తమ చేతుల మీదుగా దహన సంస్కారాలు చేయడానికి పోరాడుతున్నారు. అరెస్టు చేసిన వారిని స్టేషన్ నుండి విడిపించు కొస్తున్నారు.

దర్భ డివిజన్‌లో కచ్చన్‌పాల్, లఖాపాల్, పాలెం గ్రామాలకు చెందిన 37 మంది ప్రజలను పోలీసులు అరెస్టు చేసి తోంగ్‌పాల్, కూకనార్ పోలీసు స్టేషన్‌లలో నిర్బంధించి, చిత్రహింసలు పెడుతూ ఎన్‌కౌంటర్ పేర హత్యలు చేయడానికి కుట్ర పన్నారు. ఈ అరెస్టులను నిరసిస్తూ 900 మంది ప్రజలు ఆ పోలీసు స్టేషన్ల వద్ద ఘెరావ్ చేసి, అరెస్టు అయిన వారిని విడిపించుకున్నారు.

కేర్లపాల్ ఏరియాలో నవంబర్‌లో అరెస్టు చేసిన రైతులను విడిపించుకోవడానికి ప్రజలు సుక్మా వెళ్ళారు. పామేడ్ ఏరియాలోని జారపల్లి గ్రామంపై ఎ.పి గ్రేహౌండ్స్ దాడిచేసి గట్టుపల్లి జగపతి అనే రైతును అరెస్టు చేసి తీసుకెళ్ళారు. దీన్ని నిరసిస్తూ 200 మంది ప్రజలు చర్ల స్టేషన్‌కు వెళ్ళారు.

నవంబర్ 25న జగదల్‌పూర్‌లో దంతెవాడ ఎస్.పి కల్లూరిని ట్రాన్స్‌ఫర్ చేయాలని తప్పుడు కేసులు బనాయించి జైళ్ళలో బంధించిన రైతులను విడిచిపెట్టాలని కోరుతూ సి.పి.ఐ నాయకత్వంలో జగదల్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీకి దాదాపు 20వేల మంది ప్రజలు కదలివెళ్ళారు. మార్గమధ్యలో పోలీసులు అరెస్టులు చేసి, లాఠీచార్జ్ చేసినా ప్రభుత్వ నిర్బంధకాండను నిరసిస్తూ ప్రజలు ర్యాలీలో పాల్గొన్నారు.

నిత్య నిర్బంధంలో సైతం మూడు డివిజన్‌లలో అమరవీరుల వారోత్సవ సభలకు వేలాది మంది ప్రజలు కదలి అమరులను స్మరించుకొని సభలను విజయవంతం చేశారు. పార్టీ చేపట్టిన రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్‌లో దక్షిణ రీజియన్‌లో యువతీ యువకులు పి.ఎల్.జి.ఎలో పెద్దయెత్తున భర్తీ అయ్యారు.

డిసెంబర్ 2 నుండి జనవరి 2 వరకు పి.ఎల్.జి.ఎ దశాబ్ది ఉత్సవాలు నెలరోజులు దక్షిణ రీజియన్ వ్యాప్తంగా విప్లవ వాతావరణంలో ఉత్సాహంగా జరిగాయి. రీజియన్ లోపల మొత్తంగాను, సరిహద్దులోని పెద్ద గ్రామాల్లో, పట్టణాల్లో కూడా యువతీ యువకులు పి.ఎల్.జి.ఎలో పెద్ద యెత్తున భర్తీ కావాలని అందుబాటులో వున్న అన్ని రూపాల్లో విస్తృత ప్రచారం జరిగింది.

డిసెంబర్ 26 నుండి జనవరి 2 వరకు ప్రతిఘటన వారాన్ని ప్రజలు, మిలీషియా విస్తృతంగా కదిలి విజయవంతం చేశారు. దక్షిణ బస్తర్‌లో ప్రతిఘటనలో భాగంగా రైల్వేలైన్, రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు, కమ్యూనికేషన్, ఎన్.ఎం.డి.సి ట్రక్కులు, ప్రభుత్వ కార్యాలయాల విధ్వంసాలు, పోలీసు బలగాలపై దాడులు జరిగాయి.

డిసెంబర్ 26న కేర్లపాల్ దగ్గర చిక్‌పల్లి వద్ద గెరిల్లాలు మైన్‌పేల్చగా సి.ఆర్.పి.ఎఫ్ జవాను చచ్చాడు. మరొక జవానుకు తీవ్రంగా గాయలయ్యాయి.

గంగలూర్ ఏరియాలోని పుంబాడ్ గ్రామంపై పారామిలటరీ పోలీసులు దాడి చేసి పదిమంది రైతులను అరెస్టు చేసి, మహిళలపై సామూహిక అత్యాచారం జరిపారు. ఈ అరెస్టులకు, అత్యాచారాలకు నిరసనగా దాదాపు 200మంది ప్రజలు గంగలూర్ ఠాణా దగ్గరకి వెళ్ళి అరెస్టు చేసిన రైతులను విడిచిపెట్టాలని డిమాండ్ చేశారు.

డిసెంబర్ 7న దంతెవాడ పోలీసులు, కోయ కమాండో, పారామిలటరీ బలగాలు సంయుక్తంగా దాడిచేసి కమలూర్, కుడిపేర్, పండ్‌నార్, మాగనార్, గోందపాల్ గ్రామాలపై దాడులు చేసి కోళ్ళు, బియ్యం, డబ్బు లూటీ చేశారు. దాదాపు 30 మంది ప్రజలను అరెస్టు చేసి దంతెవాడ తీసుకెళ్ళారు. వారిని బేషరతుగా విడుదల చేయాలంటూ దాదాపు 300 మంది ప్రజలు దంతెవాడ పోలీసులు ఠాణాకు వెళ్ళి డిమాండ్ చేస్తూ బైఠాయించారు.

'దండకారణ్య శాంతి సంఘర్షమోర్చ' ఏర్పాటును నిరసిస్తూ అక్టోబర్ 22-23న రీజియన్ వ్యాప్తంగా ప్రజలు దండకారణ్య బంద్ పాటించారు. డిసెంబర్ 26, 2010న మనపార్టీ పోలిట్‌బ్యూరో సభ్యుడు కా॥ నారాయణ్‌సన్యాల్, పి.యు.సి.ఎల్ నేత వినాయక్‌సేన్, కలకత్తా వ్యాపారి పీయూష్ గుహలకు రాజద్రోహం నేరంపై రాయాపూర్‌లోని జిల్లాస్థాయి కోర్టు ఛత్తీస్‌గఢ్ జనసురక్ష ఖానూన్ జీవితఖైదు విధించింది. దీనికి నిరసనగా జనవరి 2 నుండి 8 వరకు నిరసన వారం పాటించాలనే పి.బి పిలుపు మేరకు మూడు డివిజన్‌లలో విస్తృత ప్రచారం జరిగింది.

ప్రజలు తమ దైనందిన సమస్యలు, రైతుల ఆర్థిక డిమాండ్లు, ధాన్యానికి మద్దతు ధర, ఇరిగేషన్ సౌకర్యం తదితర సమస్యలపై నవంబర్ 12న భోపాల్‌పట్నంలో ర్యాలీ నిర్వహించారు. 2009 మే 20, 21న జైళ్ళలోని ఖైదీల సమస్యలపై పార్టీ నాయకత్వంలో ప్రజలు నిరసన, బంద్ పాటించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఖైదీలకు కనీస సౌకర్యాలు వైద్య సదుపాయాలు లేక అనారోగ్యాలపాలై మరణిస్తున్నారు. పార్టీ ప్రభావంతో, విప్లవోద్యమంతో ఉత్తేజితులైన దంతెవాడ ఖైదీలు 2011 జనవరి 11న తిండి, నీరు వైద్యసౌకర్యం కల్పించవలసిందిగా ఆమరణ నిరహార దీక్ష చేస్తూ నిరసన పోరాటం నిర్వహించారు.

## పోలీసు, పారామిలటరీ బలగాలపై పి.ఎల్.జి.ఎ దాడులు

నిత్య నిర్బంధం, ఆపరేషన్ గ్రీన్‌హంట్ దాడులను ఎదిరిస్తూ ప్రజలు, పి.ఎల్.జి.ఎ యోధులు మొక్కవోని ధైర్యంతో పోరాడుతున్నారు. 2010 ఏప్రిల్ 6న ముకరం వద్ద, పారామిలటరీ బలగాలపై దాడి చేసి 76 మంది పోలీసులను మట్టుబెట్టి, ఆపరేషన్ గ్రీన్‌హంట్‌పై చావు దెబ్బతీశారు. ఇది దేశంలోని విప్లవ ప్రజలకు కార్మిక వర్గానికి ఎంతో ప్రేరణ ఇచ్చింది.

ఈ ప్రతిఘటనలో మన ప్రియతమ నాయకుడు పోలిట్‌బ్యూరో సభ్యుడు అమరుడు కా॥ చెరుకూరి రాజ్‌కుమార్ (ఆజాద్) బూటకపు ఎన్‌కౌంటర్‌కు నిరసనగా జూలై 13, 14 తేదీల్లో దక్షిణ రీజియన్ వ్యాప్తంగా బంద్ జరిగింది. బంద్ సందర్భంగా దక్షిణ బస్తర్‌లో కిష్టారం, చింతగుప్ప, పోలంపల్లి, గాదిరాస్ ఎర్రబోర్, వింజరం క్యాంపులపై మిలీషియా కాల్పులు జరిపింది. పశ్చిమ బస్తర్‌లో మద్దేడ్ ఏరియాలో భద్రకాళి వద్ద ఏడుగురు పోలీసులను పట్టుకుని సెప్టెంబర్ 19 న ఇద్దరు డి.ఎఫ్ లను, ఒక ఎస్.పి.ఓను కాల్చి చంపారు. మిగతా వారిని విడిచిపెట్టారు. శత్రు ఇన్ఫార్మర్ నెట్‌వర్కును కూడా ఓ మేరకు ధ్వంసం చేశారు. 8 మంది ఎస్.పి.ఓలను ముగ్గురు జుడుం గూండాలను ఖతం చేశారు.

అక్టోబర్ 17, 2010న కంపెనీ-2 నాయకత్వంలో 353 మంది మిలీషియా సభ్యులు కలిసి దళారి ప్రభుత్వానికి చెందిన బైలడిల్లా ఎన్.ఎమ్.డి.సిపై దాడిచేసి, సామగ్రి, సి.ఐ.ఎస్.ఎఫ్ జవాన్ల నుండి గ్రెనేడ్స్‌ను జప్తు చేసుకున్నారు.

నవంబర్ 27న గోర్నం గ్రామంపై దాడిచేసిన కోబ్రా కమాండోలపై మన పి.ఎల్.జి.ఎ చేసిన దాడుల్లో ఓ కమాండో కుక్కచావు చచ్చాడు. మరొకరికి గాయాలయ్యాయి.

దక్షిణ బస్తర్‌లో అక్టోబర్ 1న పామేడ్ వద్ద దాడి చేసి ఒక పోలీసును మట్టి కరిపించారు. ఊసూర్ వద్ద సెప్టెంబర్ 21న సెకండరీ ఫోర్స్, మిలీషియా కలిసి దాడిచేసి ఇద్దరు పోలీసులను ఖతం చేసి, ఇద్దరిని గాయపరిచి ఆరు ఇన్‌సాస్ మ్యాగ్జిన్స్ జప్తు చేసుకున్నారు. ఈ చర్యలో ఇద్దరు కామ్రేడ్స్ అమరులయ్యారు.

నవంబర్ 17న చింతల్‌నార్ వద్ద జుడుం గూండా ఎస్.పి.ఓ తోకల నాగేష్‌ను మిలీషియా చాకచక్యంగా సంతలో మట్టికరిపించింది.

నవంబర్ 23న పామేడ్ ఏరియాలో బాసగూడెం ఆవపల్లి నడుమ తిమ్మాపురం వద్ద సెకండరీ బలగాలు మైన్‌పేల్చి ఎమ్.పి. వాహనాన్ని పేల్చి ఇద్దరు సి.ఆర్.పి.ఎఫ్ జవాన్లను నిర్మూలించారు.

కేర్లపాల్ సంతలో అక్టోబర్ మొదటి వారంలో మిలీషియా దాడిచేసి ఇద్దరు సి.ఆర్.పిఎఫ్ జవాన్లను గాయపరిచారు. సెప్టెంబర్ 2న కటేకళ్యాణ్ వద్ద మిలీషియా దాడిచేసి సంతలో ఒక డి.ఎఫ్ పోలీస్‌ను ఖతం చేశారు. నవంబర్ 12న దర్భ సంతలో దాడిచేసిన మన పి.ఎల్.జి.ఎ ఒక హోంగార్డును నిర్మూలించింది. నవంబర్ 9న బూడం గ్రామంపై దాడిచేసిన కోయ కమాండోలపై పి.ఎల్.జి.ఎ కాల్పులు జరిపింది.

దక్షిణ రీజియన్ వ్యాప్తంగా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో విప్లవోద్యమంపై ఆల్‌అవుట్ వార్ ప్రకటించి శత్రువు తీవ్రమైన నిర్బంధ క్యాంపెయిన్

కొనసాగిస్తున్నాడు. ఈ నిర్బంధాన్ని ప్రతిఘటిస్తూ ప్రజలు విప్లవ ప్రభుత్వాలను రక్షించుకుంటూ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు స్వయం పోషక ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరుస్తున్నారు. తమ ప్రజాసంఘాలను సంఘటిత పరుస్తూ ప్రజా సంఘాల మహాసభలు కూడా విజయవంతంగా నిర్వహించుకున్నారు. ప్రజాయుద్ధాన్ని మరింత తీవ్రం చేస్తూ దండకారణ్యాన్ని విముక్తి ప్రాంతంగా మలిచే వైపు ధృఢసంకల్పంతో ముందడుగు వేస్తున్నారు.

## దక్షిణ రీజియన్‌లో అమరులైన వారి వివరాలు - (ఆగస్టు నుండి డిసెంబర్- 2010 వరకు)

1, కుట్రెం గ్రామం – కుంజం జోగా (వయస్సు 21)– ఆగస్టు 4–2010

2, రంగాయిగుండెం మడకం హడమా, పోజ్జా,

భీమా – ఆగస్టు 11–2010

3, ఊసూర్ – వెట్టి హిడమా, ఓయం బుద్రాల్, – సెప్టెంబర్ 21–2010

4. బుర్గిల్– శివ (30), మున్నా(17)– అక్టోబర్ 29–2010

5, గోర్నాం – సోడి బామన్(25),

మాడవి మాసా(21)– 13–10–2010

6, కొత్తపల్లిలో ఇద్దరు యువకులను కాల్చిచంపారు. –19–10–2010

7, కుందేర్ – మెట్టగూడెం గ్రామాల మధ్య – 9మంది మిలీషియా సభ్యులు అమరులు

| | | | | |
|---|---|---|---|---|
| (ఎ) | ఎమ్లు ఫాగూ(21) | 23 నవంబర్ 2010 – | | సిలింగేర్ |
| (బి) | కోర్స మధు(25) | 23 | ” 2010 | ” |
| (సి) | కోర్స సుక్కాలు(29) | ” | ” | ” ” |
| (డి) | కుంజం సురేష్ (29) | ” | ” | తిమ్మపురం |
| (ఇ) | అటామి బండి (26) | ” | ” | దుర్వోన్‌దర్భా |
| (ఎఫ్) | కడితి సుబ్బాల్ (21) | ” | ” | ” ” |
| (జి) | ఉయ్కు దూలా (22) | ” | ” | మెస్సుం |
| (హెచ్) | ఉయ్కు సన్ను (21) | ” | ” | మెస్సుం |
| (ఐ) | ఓయం హిడ్మా (18) | ” | ” | వెదిరె |

8. గాహనార్ గ్రామం–కోసాల్(20) (కంపెనీ–2 సభ్యుడు) అనారోగ్యంతో అమరుడు– 2–9–2010

9. నేతనార్ గ్రామం – శ్యాం శంకర్, మహరు 14–12–2010

10, గోరుగోండ గ్రామం– ఇద్దరు రైతులను చంపారు– 10–12–2010

11. గురుగుట్ట గ్రామంలో ఇద్దరు రైతులను కాల్చి చంపారు.

## ఎ.ఓ.బి

### రాంబాబు ఇల్లు పేల్చివేత

రాంబాబు మోటు ఏరియా మన్నెంకొండ పంచాయితీ పొల్లూరు గ్రామానికి చెందినవాడు. ఆదివాసేతరుడు అయిన రాంబాబు ఇక్కడికి వచ్చి దౌర్జన్యంగా, మోసపూరితంగా భూములు ఆక్రమించుకొని భూస్వామి అయ్యాడు. ఇతని కొడుకు అశోక్. ఇక్కడి విప్లవోద్యమం తమ ప్రయోజనాలకు అడ్డుకట్ట వేస్తుండడంతో విప్లవోద్యమాన్ని నాశనం చేయాలనే తలంపుతో అశోక్ పోలీసు ఇన్ఫార్మర్‌గా మారి ప్రత్యక్షంగా పోలీసులతో సంబంధాల్లో వుంటూ సెల్‌ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు దళాల సమాచారాన్ని పోలీసులకు చేరవేస్తున్నాడు. పలువురు సంఘ సభ్యులను, ప్రజలను అరెస్ట్ చేయించాడు. ప్రజల దగ్గర డబ్బులు లాక్కుంటున్నాడు. కాబట్టి ప్రధానంగా ఇతనికి బుద్ధి చెప్పాలనే ఉద్దేశంతో 2010 మే 6న పిఎల్‌జిఎ వంద మంది ప్రజలతో వీళ్ల యింటి మీద దాడి చేసింది. అయితే అశోక్ ఈ దాడి నుండి తప్పించుకోగల్గాడు. దానితో ఆ ఇంటిలో వున్న ధాన్యం స్వాధీనం చేసుకొని, ఇల్లును పేల్చివేశారు. మోటారు సైకిల్‌ను ధ్వంసం చేశారు. ఆ కుటుంబం మొత్తాన్ని గ్రామం నుండి బహిష్కరించారు. వెళ్లిపోవాలని హెచ్చరించారు.

### ఇన్ఫార్మర్ ఖతం

మోటు ఏరియా లోగురుకోటా గ్రామానికి ఒక ఇన్ఫార్మర్ వచ్చి సంఘనాయకుల ఆచూకీ కోసం ప్రయత్నిస్తుండగా అతన్ని మిలీషియా పట్టుకుంది. విచారిస్తే స్థానిక ఎస్.ఐ. పంపినట్టుగా చెప్పాడు. దానితో అతన్ని మిలీషియా చంపేసింది.

## ఉత్తర తెలంగాణ

### ఖమ్మం

పి.ఎల్.జి.ఎ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నెల రోజుల ప్రతిఘటనలో భాగంగా ఖమ్మం జిల్లా చర్ల మండలం ఆర్. కొత్తగూడెంలో కమ్యూనికేషన్ టవర్ కంట్రోల్ రూమ్‌ను పి.ఎల్.జి.ఎ ధ్వంసం చేసింది.

(... 48వ పేజీ తరువాయి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'జల్-జంగల్-జమీన్' (నీరు-అడవి-భూమి) కోసం, దేశ విముక్తి కోసం ఉద్యమిస్తున్న ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించకుండా, యువతకు ఉద్యోగాల ఆశ చూపి సైన్యంలో చేర్చుకోవాలనే దివాళాకోరు విధానాలను అనుసరిస్తున్నాయి. దీనిని ప్రజాస్వామికవాదులు, దేశభక్తయుత శక్తులు, ఆదివాసీ ప్రజా సంస్థలతో సహా దేశంలోని అన్ని సెక్షన్ల ప్రజలు వ్యతిరేకించాల్సిందిగా మా పార్టీ పిలుపు నిస్తోంది. ఆదివాసీలు ప్రబలంగా వున్న ప్రాంతాల్లో అపార వన, ఖనిజ సంపదలను కారుచౌకగా బహుళజాతి కంపెనీలకు, భారత దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి అప్పజెప్పేందుకు వందలాది ఎంఓయు (MoU)లను కుదుర్చుకున్న ప్రభుత్వాలు, సరిగ్గా అదే ఆదివాసీ ప్రాంతాల్లో బలంగా వున్న విప్లవోద్యమాన్ని నిర్మూలించటమే ఈ సైనిక రిక్రూట్‌మెంట్ల లక్ష్యం. తద్వారా స్థానికంగా రిక్రూటయిన యువకులను అడ్డం పెట్టుకొని ఈ ప్రాంతాల్లో యధేచ్ఛగా ప్రజలపై, విప్లవకారులపై దాడిచేసి, నక్సలైటు ఉద్యమాన్ని రూపుమాపటం, అడవుల నుంచి ఆదివాసీలను పారదోలటం, అక్కడ నిరాఘాటంగా తమ దోపిడిని సాగించుకోవటం వారి అంతిమ లక్ష్యం. ఆదివాసీలను, పీడిత ప్రజలను అణచివేసి నిర్మూలించడానికి ఆ సెక్షన్ల నుండే సైన్యాన్ని తయారు చేయడాన్ని వ్యతిరేకించాలి.

కాబట్టి, ఆదివాసీలను, పీడిత ప్రజలను అణచివేసి నిర్మూలించడానికి ఆ సెక్షన్ల నుండే సైన్యాన్ని తయారు చేయడాన్ని ప్రజలంతా వ్యతిరేకించాల్సిందిగా మా పార్టీ కోరుతోంది. ఈ సైనిక రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్లను బహిష్కరించాల్సిందిగా యువతరానికి మా పార్టీ పిలుపు నిస్తోంది. ఇప్పటికే సెలక్టు అయిన పక్షంలో తమ ప్రజల ప్రయోజనాలను, తమ వర్గ ప్రయోజనాలను శిరోధార్యంగా భావించి ఆ సెలక్షన్‌ను రద్దు చేసుకోవాల్సిందిగా కోరుతోంది. దేశభక్తిని, 'ఆంతరంగిక భద్రతకు పెనుముప్పు' అనే పేరుతో నక్సలైట్ల పట్ల తీవ్ర వ్యతిరేకతను యువతరంలోకి ఎక్కించి వారిని బలిపశువులుగా చేసి భారత దోపిడి పాలకవర్గాలు తమ ప్రయోజనాలను ఈడేర్చుకోవాలని చూస్తున్నాయి. సైన్యం వస్తే ఏమవుతుందో నేడు కాశ్మీరు, ఈశాన్య భారత రాష్ట్రాల ప్రజల నడిగితే చెబుతారు. సైన్యం వస్తే జరిగేది ఏమంటే - ప్రజలను చంపటం, చిత్రహింసలకు గురిచేయటం, శిబిరాల్లో బంధించటం, మహిళలపై అంతులేని అత్యాచారాలకు పాల్పడటం, వేలాది మందిని అరెస్టు చేసి జైళ్లలో బంధించటం తప్ప ప్రజలను రక్షించటం అనేది ఎక్కడా జరగలేదనేది చరిత్ర చెబుతున్న సత్యం. కాబట్టి, తమ తల్లిదండ్రుల, అన్నదమ్ముల, అక్క-చెల్లెళ్ల మాన, ప్రాణ, ఆస్తి నష్టానికి, అంతిమంగా ప్రజల వినాశనానికి దారితీసే సైన్యంలో చేరి, తమ వారికి తాము శత్రువులుగా మారవద్దని విజ్ఞప్తి చేస్తోంది.

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి, నిరుద్యోగ యువతరం, నిరుద్యోగ సంఘాలు, విద్యార్థులు, విద్యార్థి-యువజన సంఘాలు పెద్దయెత్తున సంయుక్త కార్యాచరణకు దిగాల్సిందిగా మా పార్టీ పిలుపు నిస్తోంది. 'పోలీసులు, హోంగార్డులు, సైనికుల ఉద్యోగాలు కాక' 'మరే ఉద్యోగమైనా ఇవ్వండి', 'అర్హులైన వారందరికీ పని కల్పించాలి', 'నరేగా (మహాత్మాగాంధి గ్రామీణ రోజ్‌గార్ యోజన) పథకంలోని అవినీతిని అరికట్టాలి', 'దానికి అధికంగా నిధులు కేటాయించి యువతకు ఉపాధి కల్పించాలి' అనే నినాదాలతో పోరాడాల్సిందిగా యువతను మా పార్టీ కోరుతోంది. నిరుద్యోగం, ఆకలి, అనారోగ్యం, అవిద్య, దారిద్ర్యం, అవినీతి, నిర్వాసిత సమస్యలకు వ్యతిరేకంగా పోరాడాలి. భూమి, అడవి, నీరుపై హక్కులు, నిర్వాసిత సమస్య వంటి అనేక మౌలిక సమస్యల పరిష్కారం ఈ దేశ విముక్తితో ముడిపడి వుందనే విషయాన్ని యువతరం గుర్తించి, ప్రజల కోసం తమ ప్రాణాలు సైతం ధారబోస్తున్న ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పిఎల్‌జిఏ)లో వేలాదిగా చేరాల్సిందిగా కోరుతోంది.

(ప్రతాప్)

కేంద్ర రీజనల్ బ్యూరో అధికార ప్రతినిధి

**తేది:** నవంబర్ 25, 2010

పత్రికా ప్రకటన

# 'నక్సల్ ప్రభావిత' ప్రాంతాల్లో సైనిక రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్లను తక్షణం నిలిపివేయాలి!

'నక్సల్ ప్రభావిత' ప్రాంతాల్లో సైనిక రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్లను మా పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తీవ్రంగా ఖండిస్తోంది. యువతను నక్సల్స్ ప్రభావం నుంచి బయటపడేయటానికి సైనిక రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్లు ఎంతగానో ఉపయోగపడతాయని, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో జరుగుతున్న సైనిక రిక్రూట్‌మెంట్‌ను రాష్ట్రంలోని నక్సల్ ప్రభావిత ప్రాంతాలన్నింటికీ విస్తరించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రోశయ్య పేర్కొనటాన్ని బట్టి నక్సల్ సమస్య పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏమిటో స్పష్టమవుతోంది.

ఇప్పటికే ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో సైనిక హెడ్‌క్వార్టర్స్, వాయుసేన హెడ్‌క్వార్టర్స్‌ను ఏర్పర్చారు. నక్సల్ ప్రభావిత రాష్ట్రాల్లో యూనిఫైడ్ కమాండ్లను ఏర్పరచి వీటికి సైనిక అధికారులే నేతృత్వం వహించాలని నిర్ణయించారు. ఈ ప్రాంతాలలో మోహరిస్తున్న పారామిలటరీ, స్పెషల్ బలగాలన్నింటికీ సైనిక అధికార్ల నేతృత్వంలోనే శిక్షణ నిచ్చి పంపుతున్నారు. మొత్తం నక్సల్ వ్యతిరేక ఆపరేషన్లన్నింటినీ సైనిక నిపుణులే సన్నిహితంగా గైడ్ చేస్తున్నారు. 'ముకరం' (తాడిమెట్ల) ఆంబుష్‌లో మా సాహసిక పిఎల్‌జిఏ దాడిలో 76మంది భద్రతా సిబ్బంది హతమైన నేపథ్యంలో సైన్యం మినహా మరే బలగాలూ నక్సల్ సమస్య పరిష్కారానికి సరిపోవనే అవగాహనతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యక్షంగా సైన్యాన్ని మోహరించాలనే సన్నాహాలు తీవ్రతరం చేసింది. అందులో భాగమే రక్షణశాఖ చేపట్టిన ఈ సైనిక రిక్రూట్‌మెంట్ కాంపెయిన్లు.

నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రస్తుతం సైన్యాన్ని మోహరించటానికి బలగాల కొరతను ఎదుర్కొంటున్న కేంద్ర రక్షణశాఖ రానున్న రెండు, మూడు ఏళ్లలో సైనిక రిక్రూట్‌మెంట్‌ను వీలైనంత మేరకు పెంచుకొని ఈ కొరతను పూరించుకోవాలని చూస్తోంది. నక్సలైటు ఉద్యమాన్ని సమూలంగా నిర్మూలించాలంటే స్థానిక, భౌగోళిక పరిస్థితి, ప్రజల భాష, సంస్కృతి తెలిసిన స్థానిక యువతరం అవసరం చాలా వుందని, వీరి నుంచి రిక్రూట్‌మెంట్ పెంచుకోకుండా నక్సలైటు ఉద్యమాన్ని ఎదుర్కోలేమని భావించిన రక్షణశాఖ కుట్రపూరితంగానే ఈ రిక్రూట్‌మెంట్ క్యాంపెయిన్లు చేపడుతోంది. ఎల్ఐసి (తక్కువ తీవ్రత కలిగిన యుద్ధం) వ్యూహం-ఎత్తుగడల్లో భాగంగా ప్రజల మధ్య చిచ్చుబెట్టి, వారి మధ్య విభజన తీసుకొచ్చి, వారి ఐక్యతను దెబ్బతీయటం కోసం, విప్లవోద్యమ ప్రాంతాల్లో పుట్టి పెరిగిన యువతరాన్ని 'ఉద్యోగాల ఆశ' చూపి సైనిక రిక్రూట్‌మెంట్లు కొనసాగించాలని చూస్తోంది. తద్వారా సైన్యంతో నక్సల్ సమస్యను పరిష్కరించాలని భారత పాలకవర్గాలు వాంఛిస్తున్నాయి.

2005లో ఛత్తీస్‌గఢ్‌లో ఇదే లక్ష్యంతో చేపట్టిన విప్లవ ప్రతీఘాతుక 'సల్వాజుడుం'లో భాగంగా వేలాది మంది ఎస్‌పిఓలను స్థానిక ఆదివాసీల నుంచి ఆ రాష్ట్ర ప్రభుత్వం రిక్రూట్ చేసుకొని ప్రజల మధ్య 'అంతర్యుద్ధాన్ని' రగిలించింది. కాని 'సల్వాజుడుం' ఏవిధంగా ఓటమి పాలైందీ నేడు దేశ ప్రజానీకానికి అందరికీ తెలుసు. సల్వాజుడుం పేరుతో సృష్టించిన తెల్ల బీభత్సాన్ని ఆదివాసీ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించటమే కాక, అది సృష్టించిన ఎస్‌పిఓ వ్యవస్థపై పెద్దయెత్తున దాడులు చేసి దెబ్బతీశారు. ప్రజల మధ్య చిచ్చుబెట్టే 'ఎస్‌పిఓ నౌకరి' మాకు వద్దని యువతరం ముక్తకంఠంతో నినదించింది.

కాని దీని నుంచి ఏమాత్రం గుణపాఠం తీసుకోని

(మిగతాది 47వ పేజీలో...)